ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం 19.09.2024 | సంపుటి : 11 సంచిక : 70 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




# హైదరాబాద్.. నీకు సలాం!

## 400 ఏండ్ల తరబడి.. గంగా జమునా తహజీబ్ ఒరవడి

- గణేష్ ఉత్సవాల్లో కొనసాగుతున్న పరంపర
- రాష్ట్రవ్యాప్తంగా వేడుకల్లో పాల్గొన్న ముస్లిం కుటుంబాలు
- సేవా కార్యక్రమాలతో వేలం పాటలో పోటీపడి లడ్డూలు కైవసం
- చారిత్రక నగరంపై విష ప్రచారానికి చెంపచెట్టు

2లో

**హిందూ సోదరుల కోసం మిలాద్ ఉన్ నబిని వాయిదా వేసుకున్న ముస్లిం సోదరులు**



వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా భట్‌పల్లిలో గణేష్ లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న ముస్లిం దంపతులు

తెలంగాణలో మతసామరస్యం వెల్లివిరిసింది. వినాయక చవితి ఉత్సవాలసాక్షిగా హిందూ ముస్లింలు ఒక్కటేనన్న దృశ్యం మరొకసారి ఆవిష్కృతమైంది. ఎలాంటి అపోహలూ, అనుమానాలకూ తావులేకుండా హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా గణపతి వేడుకలు ప్రశాంతంగా ముగియగా.. ఈ పండుగ ఆసాంతం ముస్లిముల ప్రేమా ఆప్యాయతలు ప్రతి ఒక్కరినీ కదిలించాయి. వినాయకుడి ఊరేగింపునకు ఏమాత్రం ఆటంకం కలగకుండా తమ ఆరాధ్య మహ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబి వేడుకలను సైతం వాయిదా వేసుకుని ముస్లింలు పెద్ద మనసు చాటుకోవడం 'గంగా యమున తెహజీబ్'ను ప్రతిబింబించింది. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తమవంత పాత్రపోషిస్తూనే.. వినాయకుడికి పూజలు చేసి, లడ్డూ వేలంలో పోటీ పడి మరీ కైవసం చేసుకోవడం 'హిందూ ముస్లిం భాయీ భాయీ' అనే సన్నివేశాన్ని సాక్షాత్కరింపజేసింది. – హైదరాబాద్(జనంసాక్షి)






# జమిలికి కేంద్ర కేబినెట్ ఆమోదం

## కోవింద్ కమిటీ నివేదికకు పచ్చజెండా

### రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు

### ఎట్టిపరిస్థితుల్లోనూ జమిలిని ఆమోదించం .. కాంగ్రెస్ స్పష్టీకరణ



న్యూఢిల్లీ(జనంసాక్షి): దేశంలో జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్ని కల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వచ్చే పార్ల మెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలోనే జమిలి ఎన్నికలు అమలుచేసి చూపు తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల స్పష్టంచేశారు. గతనెల స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రసంగిస్తూ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు.

మిగతా 2లో..

## ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నాం

**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేబినెట్ ఆమోదంపై మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తిమంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చే కీలక ముందడుగుగా పేర్కొన్నారు. ఉన్నత స్థాయి కమిటీకి నాయకత్వం వహిం చినందుకు, నివేదిక రూపకల్పనలో భాగంగా అన్ని వర్గాలతో విస్తృత చర్చలు జరిపినందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్

మిగతా 2లో..

## మేం వ్యతిరేకం

**జమిలిపై ఎంఐఎం నేత అసదుద్దీన్ ప్రకటన**

హైదరాబాద్(జనంసాక్షి): జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్ని కల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొం దించిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించిన నేపథ్యంలో ఎంఐఎం అధి, నేత అసదుద్దీన్ ఓవైసీ స్పందించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్టు ప్రక టించారు. ఈ విధానం ఇది ఫెడర లిజాన్ని నాశనం చేస్తుందని

మిగతా 2లో..

## చంద్రయాన్-4కు గ్రీన్‌సిగ్నల్

**ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం**

**వీనస్ ఆర్బిటర్ మిషన్, గగన్‌యాన్ విస్తరణకూ..**

న్యూఢిల్లీ(జనంసాక్షి): భూమిపైకి చంద్ర శిలలు, మట్టి తీసుకువచ్చేందుకు ఉద్దేశించిన చంద్రయాన్-4 మిషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అలాగే వీనస్ ఆర్బిటర్ మిషన్, గగన్‌యాన్ విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. వీనస్ ఆర్బిటర్ మిషన్, గగన్‌యాన్, చంద్రయాన్ -4 మిషన్ల విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

మిగతా 2లో..



# ఎగుమతులను ప్రోత్సహిస్తాం




**ఎంఎస్‌ఎంఈ పాలసీని వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి**

- చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం
- ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం
- మహిళలు, పెట్టుబడిదారులకు ప్రోత్సాహం
- ట్రిలియన్ డాలర్ల ఎకానమీ కోసం కృషి
- స్కిల్‌వర్సిటీ ద్వారా యువతకు శిక్షణ
- పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): కాంగ్రెస్ సర్కార్ పార్టీల కతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోం దని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎం ఎస్ ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదా పూర్ శిల్పకళా వేది కలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించాల్సిన అవ సరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దే శంతోనే ఎంఎస్‌ఎంఈ పాలసీ-2024 ను ఆవిష్కరించాం. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా చాలా మార్పు లు వచ్చాయి. చైనాతో, ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టాని వ్యాపార వేత్తలు

మిగతా 2లో..



## డిఎస్పీగా నిఖత్ జరీన్

**స్టార్ బాక్సర్ నియామక పత్రం అందచేసిన డిజిపి**

హైదరాబాద్(జనంసాక్షి): భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం లభించింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ చేతుల మీదుగా నిఖత్ జరీన్ డీఎస్పీగా నియామక పత్రం అందుకున్నారు. నిఖత్ జరీన్‌కు మూడేళ్ల పాటు

మిగతా 2లో..

### నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయాన్ని

## కూల్చేయండి

**అనుమతి లేకుండా నిర్మించడంపై హైకోర్టు ఆగ్రహం**

హైదరాబాద్(జనంసాక్షి): అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ ఆఫీస్‌ను కూల్చేయాలని తెలంగాణ హైకోర్టు అధికారులను ఆదేశించింది. నల్గొండలోని ఆఫీస్‌ను పదిహేను రోజుల్లో నేల మట్టం చేయాలని స్పష్టం చేసింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ ఆఫీస్‌ను రెగ్యులరైజ్ చేసేలా అధికారులను ఆదేశించాలన్న పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. అనుమతి తీసుకోకుండా ఆఫీస్ కట్టి... ఇప్పుడు రెగ్యులరైజ్ చేయాలని అడగడం ఏంటని ప్రశ్నించింది. అనుమతులు లేకుండా అక్రమంగా కట్టిన ఆఫీస్‌ను 15 రోజుల్లో కూల్చేయాలని స్పష్టం

మిగతా 2లో..



# రాహుల్ హత్యకు కుట్ర

- కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన అజయ్ మాకెన్
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు ప్రతి
- దేశవ్యాప్తంగా నిరసనల వెల్లువ



**దిల్లీ(జనంసాక్షి):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ హత్యకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈమేరకు పలువురు భాజపా నేతలపై బుధవారం దిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్ ఫిర్యాదు ప్రతిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు. రాహుల్ గాంధీని ఉగ్రవాది అని సంభోదిస్తూ పలువురు ఎన్డీఏ నేతలు వారి మిత్రప క్షాలు ఆయనపై దాడి చేస్తామని బెదిరింపులకు పాల్ప డుతున్నారు. రాహుల్ పేదలు, దళితులు, మహిళలు, విద్యార్థుల సమస్యలపై కేంద్రాన్ని నిరంతరం ప్రశ్నిస్తు న్నారు. వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఇది భాజపాకు, దాని మిత్రవర్గా లకు నచ్చడం లేదు. అందుకే వారు రాహుల్‌పై ఇటు వంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల్లో అశాంతి నెలకొనేలా చేయడానికి కుట్రలు పన్ను తున్నారు" అని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెప్టెంబరు 11న రాహుల్‌పై బహిరంగ బెదిరింపులకు పాల్పడిన భాపా నేత తర్విందర్ సింగ్ మార్వా, రైల్వేశాఖ సహా య మంత్రి రవ్‌నీత్ బిట్టు, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల పేర్లను ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాలుకను ఎవరైనా కోసేస్తే వారికి రూ.11 లక్షల రివార్డు అందిస్తానంటూ ఇటీవల మహా రాష్ట్రలోని బుల్దానా నియోజకవర్గ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భార త్‌లో రిజర్వేషన్ల వ్యవస్థను తొలగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విదేశీ పర్యటనలో ఉండగా రాహుల్ వ్యాఖ్యానించారని, దీన్నిబట్టి కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందని గైక్వాడ్ విమర్శించారు. గైక్వాడ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. మన సంతా ద్వేషం నిండిన సేవకులే అటువంటి వ్యాఖ్యలు చేస్తారని, వారే నిజమైన ఉగ్రవాదులని అభివర్ణించింది. దీంతో రాహుల్ గాంధీపై వివాదాస్పద

మిగతా 2లో..

### కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

## పునరుద్ధరిస్తాం

**కాంగ్రెస్‌కే పట్టం కట్టండి.. రాహుల్ వినతి**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఇండియా బ్లాక్‌కి ఓటు వేస్తే.. మీరు వేసే ఓటు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ

మిగతా 2లో..



జమ్ముకశ్మీర్‌లో తొలి విడత


**పోలింగ్ ప్రశాంతం**

5గంటల వరకు 58.19% ఓటింగ్

2లో

# మోడీతో భేటీ అవుతా..

- నా హయాంలో భారత్‌లో బంధం బలోపేతం
- రక్షణ, సహకారరంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం
- అధ్యక్ష పదవికి పోటీ చేయడం ప్రమాదకరం
- అమెరికా అధ్యక్ష అభ్యర్థి ,మాజీ అధ్యక్షుడు ట్రంప్



వాషింగ్టన్(జనంసాక్షి): తాను దేశాధ్యక్షుడిగా ఉన్న హయాంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని మాజీ అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. మరీ ము ఖ్యంగా రక్షణ, వ్యూహాత్మక సహకార రంగాల్లో చోటు చేసుకున్న పురోగతిని ట్రంప్ ఈ సందర్భంగా వివరించారు. ఆ క్రమంలో చైనా ప్రభావాన్ని తగ్గించేందుకు తాము చేసిన ప్రయత్నాలను సైతం వివరించారు. వివిధ సందర్భాల్లో వాణిజ్య వివాదాలు నెల కొన్నప్పటకీ.. క్వాడ్ తరహా కార్యక్రమాల ద్వారా లోతైన భద్రతా సహకారాన్ని పెంపొందించడంలో

మిగతా 7లో..

### 'పాలమూరు రంగారెడ్డి'ని

## కాపాడండి

**ఎత్తిపోతలలోని బహుబలి మోటార్ల మునకపై కేటీఆర్ ఆందోళన**

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునేందుకు విమానాలు ఎక్కే పనిలో నిమగ్నమై, తన విధులను విస్మరిస్తున్నారని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి

మిగతా 2లో..

### బీఆర్ఎస్ పార్టీ కుట్రలను

## తిప్పికొడతాం

**ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దు :మంత్రి రాజనర్సింహ**

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వ దవాఖానను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. గాంధీ ఆసుపత్రిపై బురద చల్లి.. అక్కడికి వైద్యం

మిగతా 2లో..

## తెలంగాణకు యువ ఐపీఎస్‌లు

**కేటాయిస్తూ కేంద్రం ఉత్తర్వులు**

న్యూఢిల్లీ(జనంసాక్షి): తెలంగాణతోపాటు ఆంధ్రా రాష్ట్రాలకు యువ ట్రైనీ ఐపీఎస్‌లను కేటాయిస్తూ కేంద్రం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్కు హరియాణాకు చెందిన దీక్ష, తమిళనాడుకు చెందిన సుష్మిత, ఏపీకి చెందిన బొడ్డు హేమంత్ మనీషా వంగల రెడ్డిలను కేటాయించింది. తెలంగాణకుజమ్మూకశ్మీర్‌కు చెందిన మనన్ భట్ , తెలంగాణకు చెందిన రుత్విక్ సాయి కొట్టే, సాయి కిరణ్, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన యాదవ్ వసుంధరను కేటాయించారు.

## మళ్లీ కోవిడ్ కలకలం

కొత్త వేరియంట్ గుర్తింపు

2లో

## మళ్లీ కోవిడ్ కలకలం

### కొత్త వేరియంట్ గుర్తింపు

న్యూఢిల్లీ(జనంసాక్షి):కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని ఎంతగా కలవర పెట్టిందో అందరికి తెలిసిందే. ఆ తరవాత ఇప్పుడు మంకీపాక్స్ కూడా కలవర పెడుతోంది. ఈ క్రమంలో కోవడి కొత్త వేరియంట్ మళ్లీ విజృంభిస్తోందన్న వార్త భయపెడుతోంది. కొవిడ్‌-19కు సంబంధించిన కొత్త వేరియంట్ ఎక్స్‌ఈసీ రూపంలో ఇప్పటికే యూరప్‌లో అంటు వ్యాధిలా విస్తరిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో ఈ ఎక్స్‌ఈసీ వేరియంట్‌ను తొలి సారి యూరప్‌లో గుర్తించారని తెలిపారు. అనంతరం ఈ వేరియంట్ యూకే, యూఎస్, డెన్మార్క్‌తోపాటు ఇతర దేశాలకు సైతం విస్తరించిందని పేర్కొన్నారు. ఇది రెండు ఒమిక్రాన్ సబ్ వేరియంట్స్ నుంచి ఎక్స్‌ఈసీ హైబ్రిడ్ రకంగా అవిర్భవించిందని వివరించారు. శీతాకాలంలో ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో దీనిని ఎదుర్కొనేందుకు వ్యాక్సిన్ లేదా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. తద్వారా ఆసుపత్రిలో చేరడం కానీ, అనారోగ్యం బారిన పడడం కాని ఉండదని చెప్పారు. ఇప్పటికే 27 దేశాల నుంచి 500 శాంపిల్స్ సేకరించగా.. ఆ నమూనాల్లో ఎక్స్‌ఈసీ వేరియంట్ గుర్తించినట్లు వెల్లడించారు. డెన్మార్క్, జర్మనీ, యూకే, నెదర్లాండ్స్‌లలో ఈ ఎక్స్‌ఈసీ బలంగా పెరుగుతుందని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. జ్వరం, గోంతు మంట, దగ్గు, వాసన తెలియక పోవడం, ఆకలి లేకపోవడం, ఒంటి నొప్పులు ద్వారా కొత్త రకం కోవిడ్ ఎక్స్‌ఈసీ లక్షణాలను గుర్తించ వచ్చన్నారు. పరిశ్రుభతను పాటించడంతోపాటు స్వచ్ఛమైన గాలిని పీల్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజస్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన (సీడీసీ) ఈ సందర్బంగా సూచించింది.

### కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

అన్నారు. బుధవారం జమ్మూకాశ్మీర్‌లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓటర్లను ఉద్దేశించి పోస్టు చేశారు. 'దేశ చరిత్రలో తొలిసారి జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదాను తొలగించి.. దాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. ఇది మీ అందరి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే. ఇది జమ్మూకాశ్మీర్‌ను అవమానించడమే' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. సందర్భంగా 'మీ ప్రతి ఓటు ఇండియా బ్లాక్‌కు వేస్తే.. అది మీ హక్కులను పునరుద్ధరిస్తుంది. ఉపాధి అవకాశాల్ని కల్పిస్తుంది. మహిళలను బలపరుస్తుంది. స్త్రీలను చీకటి యుగం నుండి బయటకు తెస్తుంది. జమ్మూకాశ్మీర్‌ని మళ్లీ సుసంపన్నం చేస్తుంది. అందుకే ఈరోజు ఇళ్లనుంచి బయటకు వచ్చి మీ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోండి. 'ఇండియా'కు ఓటు వేయండి' అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

### జమ్ముకశ్మీర్‌లో తొలి విడత పోలింగ్ ప్రశాతం

**శ్రీనగర్(జనంసాక్షి):**జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ కొనసాగుతోంది. మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, తొలి విడతలో 24 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది.ఈ తొలి విడత పోలింగలో త్రాల్, పాంపోర్, రాజ్‌పుర, పుల్వామా, శోపియాన్, జైనాపుర, కుల్గాం, డీహెచ్ పుర, దూరు, దేవ్‌సర్, అనంత్‌నాగ్ వెస్ట్, కోకెర్‌నాగ్, శ్రీగుఫ్వారా-బిజ్‌బెహరా, అనంత్‌నాగ్ కీలక నియోజకవర్గాలున్నాయి. బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ), పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) ప్రధానంగా ఈ ఎన్నికల బరిలోకి దిగాయి. ఎన్‌సీతో కాంగ్రెస్ జట్టు కట్టింది. ఆయా పార్టీల తరపున 219 అభ్యర్థులు బరిలోకి దిగుతున్నారు. 23 లక్షల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించనున్నారు.

# హైదరాబాద్.. నీకు సలాం!

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**

ప్రపంచంలోనే ఎన్నో చారిత్రక కట్టడాలు, భిన్న సంస్కృతుల నిలయంగా విలసిల్లుతున్న హైదరాబాద్‌పై జరిగే తప్పుడు ప్రచారాలు పటాపంచలయ్యాయి. సాంప్రదాయకంగా వచ్చే పండుగల వేళ వాటి నిర్వహణ సవాల్‌గా మారుతున్న తరుణంలో ఈయేడు ముస్లింలు చూపిన ఉదారత ఆదర్శంగా నిలుస్తోంది. ఈ నెల 16న జరగాల్సిన మిలాద్ ఉన్ నబి వేడుకలను కూడా గణేష్ నిమజ్జనోత్సవాల దృష్ట్యా వాయిదాకు అంగీకరించిన సదరు నిర్వహణ కమిటీ.. ప్రభుత్వానికి అన్ని అంశాల్లో సహకరించింది. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి సాదరంగా స్వీకరించిన ముస్లిం మతపెద్దలు తమ వేడుకలను ఈ నెల 19న (నేడు) నిర్వహించుకునేందుకు సుముఖత వ్యక్తంచేయడం ప్రభుత్వానికి కూడా స్ఫూర్తినిచ్చింది. ఈ నేపథ్యంలో ఒక్క హైదరాబాద్ నగరంలోనే సుమారు రెండు లక్షల సంఖ్యల్లో భారీ విగ్రహాల నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. మిలాద్ ఉన్ నబి వేడుకల ప్రదర్శన వాయిదా వేసుకోవడం వినాయకుడి ఉత్సవాల క్రతువు సంపూర్ణమయ్యేందుకు దోహదపడింది. తెలంగాణవ్యాప్తంగా ఈ సంఖ్య లక్షల్లోనే ఉండగా.. అన్నిచోట్లా నిమజ్జనోత్సవాలు అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పూర్తికావడం ప్రభుత్వ యంత్రాంగానికి ఊరటనిచ్చింది.

### వినాయకుడికి ముస్లింల పూజలు.. లడ్డూ వేలంపాటలు

హైదరాబాద్‌లో ప్రతి పండుగ వేళ పోలీసులు గల్లీగల్లీన మోహరించడం ప్రజల్లో ఉత్కంఠపూరిత వాతావరణాన్ని సృష్టిస్తుండగా.. ఈసారి వినాయకుడి వేడుకలు మాత్రం అందుకు భిన్నంగా కొనసాగాయి. తమ ఆరాధ్య దైవమైన ప్రవక్త జన్మదిన వేడుకలను మూడురోజులు వాయిదా వేసుకున్న ముస్లిములు.. గణేషుడి ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేయడం ప్రజల మధ్య ఐక్యతకు చిహ్నంగా నిలిచింది. నిమజ్జన వేళ ప్రసాదాలు, నీళ్లు పంపిణీ చేసిన ముస్లింలు.. లడ్డూ వేలంలో హిందువులతో పోటీపడి పాల్గొనడం అందరిలో నూతనోత్సాహం నిలిపింది. వికారాబాద్, ఖమ్మం, కొత్తగూడెం, ఆసిఫాబాద్, వరంగల్, వనపర్తి జిల్లాలతో పాటు తెలంగాణవ్యాప్తంగా ముస్లిం కుటుంబాలు లడ్డూలను కైవసం చేసుకున్నాయి.



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన గణేష్ ఉత్సవాల్లో ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డిలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్, మహబూబ్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గత ఐదేళ్లుగా అన్నదానం చేస్తున్న ఎండి ఆరిఫ్



జోగులాంబ గద్వాలజిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ అమరవాయి మహమ్మద్ సిరాజ్ అన్నదానం చేస్తూ..

ఇంటిల్లీపాదీ వచ్చి వేలాది రూపాయలు వెచ్చి లడ్డూలను దక్కించుకుని మతసామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల నేతలు 'గంగా యమున తెహజీబ్' అంటూ ప్రశంసించారు.

### నవరాత్రి ఉత్సవాల్లో మేము సైతం అంటూ..

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తూజిపేట గ్రామంలో రియాజ్ అనే వ్యక్తి గత నాలుగేళ్లుగా సొంత డబ్బులతో గణపతి ఉత్సవాలను నిర్వహించడం పట్ల అభినందనలు వెల్లువెతాయి. ఈసారి లంభోదరుడికి ఏకంగా 216 కిలోల లడ్డూను సమర్పించి, తన దైవభక్తిని చాటుకుంటున్నాడు. గ్రామ ప్రజలందరికీ లడ్డూను పంచుతామని తెలిపారు

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా అశ్వాపురం మండలం చవిటిగూడెంలో షేక్ అఫ్రష్ అనే ముస్లిం యువకుడు వేలంలో గణేశ్ లడ్డును దక్కించుకున్నాడు. వికారాబాద్ జిల్లా దోమ మండలం బొంపల్లిలో ఇంత్యాజ్ 32 వేలకు, మోమిన్‌పేట మండలం చక్రంపల్లిలో ఎండి ఖాదర్ 30 వేలకు లడ్డూ దక్కించుకున్నారు. గత మూడేళ్లుగా ఖమ్మంలోని గాంధీనగర్‌కు చెందిన షేక్ లతీఫ్ కుటుంబీకులు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం గమనార్హం. ఈసారి మూడు లడ్డులను ఒకేసారి కైవసం చేసుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం భట్పల్లిలో అఫ్జల్ ముస్కాన్ దంపతులు గణపతి లడ్డూను దక్కించుకోవడం పట్ల కీలక నేతల నుంచి అభినందనల జల్లు కురిసింది.

## రాహుల్ హత్యకు కుట్ర

వ్యాఖ్యలు చేసినందుకు అతడిపై కేసు నమోదైంది. కాంగ్రెస్ శ్రేణుల ఫిర్యాదుతో బుల్దానా నగర పోలీస్ స్టేషన్ లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.రాహుల్ గాంధీకి హత్య బెదిరింపులు వస్తున్నాయని కాంగ్రెస్ ఫిర్యాదు చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. "రాహుల్ గాంధీపై పలువురు భాజపా నాయకులు, వారి మిత్రపక్షాలు చేస్తున్న బెదిరింపు వ్యాఖ్యలను చూసి నేను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ప్రజల్లో రాహుల్‌కు పెరుగుతున్న మద్దతు కొంతమందికి నిద్ర లేకుండా చేస్తుంది. అందువల్లే వారు ఇటువంటి నీచమైన బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈనేపథ్యంలో రాహుల్ రక్షణ కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు

## డిఎస్పీగా నిఖత్ జరీన్

ప్రొబెషనరీ ట్రైనింగ్ ఉంటుంది. కాగా, గత నెల 1న జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమెను గ్రూప్ వన్ స్థాయి అధికారిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సెక్షన్ 4లోని తెలంగాణ రెగ్యులేషన్ ఆఫ్ అపాయింట్‌మెంట్స్‌కు సవరణ చేసి స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ కు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం హోంశాఖను ఆదేశించింది.

### బీఆర్ఎస్ కుట్రలను తిప్పికొడతాం

కోసం వచ్చే నిరుపేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరమని మండిపడ్డారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖానాలను పదేళ్లపాటు నాశనం చేసిన భారాస... ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహాలో కుట్రలు చేయడం సిగ్గుచేటు అన్నారు.భారాస ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భారాస కుట్రలను నమ్మి భయపడవద్దని... ధైర్యంగా ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గాంధీ ఆసుపత్రిని నాశనం చేసి పేద రోగులు రాకుండా చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు లబ్ది చేకూర్చాలని కేటీఆర్ కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హితవు పలికారు.

### నల్లగొండ బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి

చేసింది. దీంతోపాటు దానికి అయ్యే ఖర్చును నష్టపరిహారం రూపంలో లక్షరూపాయలను బీఆర్ఎస్ పార్టీ చెల్లించాలని తేల్చి చెప్పింది. నల్గొండలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని 15 రోజుల్లోగా కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. పార్టీ కార్యాలయాన్ని రెగ్యులర్ చేసే విధంగా మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. పార్టీ కార్యాలయం కట్టిన తర్వాత ఏ రకంగా అనుమతిస్తారని హైకోర్టు ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా సూటిగా ప్రశ్నించింది. కట్టకముందు అనుమతి తీసుకోవాలి కానీ కట్టిన తర్వాత ఎలా అనుమతి తీసుకుంటారని హైకోర్టు పిటిషనర్‌ను అడిగింది. 15 రోజుల్లో పార్టీ కార్యాలయాన్ని కూలగొట్టాలని హైకోర్టు ఆదేశించింది. నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ కూల్చివేతకు గత నెల తాత్కాలికంగా బ్రేక్‌పడింది. ఆగస్టు 11లోగా పార్టీ ఆఫీస్ కూల్చివేయాలని జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులకు డెడ్‌లైన్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే నెల రోజులు అవుతున్నా పార్టీ ఆఫీస్ కూల్చివేతపై అధికారుల నుంచి ఎలాంటి కదలిక లేదు. పార్టీ ఆఫీస్‌ను టచ్‌చేస్తే అంతుచూస్తామని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సైతం హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పార్టీ ఆఫీస్ వివాదం పెద్ద రాజకీయ దుమారం రేపింది.

# జమిలికి కేంద్ర కేబినెట్ ఆమోదం

దేశవ్యా ప్తంగా ఏటా ఏదోఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని, వీటి ప్రభావం దేశ పురోగతిపై పడుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనినుంచి బయటపడాలంటే జమిలి ఎన్నికలే పరిష్కారమని అన్నారు. ఈ దిశగా అన్ని రాష్ట్రాలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్డీఏ 3.0 సర్కారులోనే జమిలి ఎన్నికలు అమల్లోకి వస్తాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే కోవింద్ కమిటీని వేసి నివేదకి రూపొందించారు. దీనిని ఆధారంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికను కేబినెట్ బుధవారం మధ్యాహ్నం ఆమోదించింది. రానున్న శీతాకాల సమావేశాల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లు ప్రవేశపెట్టనుంది. కేంద్ర సర్కార్ వన్ నేషన్ - వన్ ఎలక్షన్ ప్రతిపాదన కోసం రామ్‌నాథ్ కోవింద్ సహా 8 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కమిటీ సభ్యులతో రామ్‌నాథ్ కోవింద్ చర్చించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని పార్టీల అభిప్రాయాలను, రాష్ట్రాల సవాళ్లను కమిటీ పరిశీలించింది. సుదీర్ఘ చర్చోపచర్చల అనంతరం రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదన 1980లో వచ్చింది. జస్టిస్ బీపీ జీవన్ రెడ్డి నేతృత్వంలోని లా కమిషన్ మే 1999లో తన 170వ నివేదికలో లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలని అభిప్రాయపడింది. అందుకు తగినట్లే కేంద్రంలోని బీజేపీ సర్కార్ అధ్యయనానికి కమిటీ వేసి.. అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. అంతా సానుకూలంగా తమ అభిప్రాయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇకపోతే జమిలితో తరచూ ఎన్నికల నివారణతో పాటు, దేశంపై అధిక ఖర్చుల భారం తప్పనుంది.

## మేం వ్యతిరేకం

ఆరోపించారు.రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణంలో భాగమైన ప్రజాస్వామ్యాన్ని ఇది రాజీ చేస్తుందని విమర్శించారు. ప్రధాని మోదీ, అమిత్ షాకు తప్ప.. ఎవరికీ బహుళ ఎన్నికలు సమస్య కాదని పేర్కొన్నారు. ఈ అంశంపై మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలపై కేంద్ర మంత్రి వర్గం ఆమోదం నేపథ్యంలో మనకు ఏకకాల ఎన్నికలు అవసరం కాదని తేల్చిచెప్పారు. తరచుగా ఆవర్తన ఎన్నికలు ప్రజాస్వామ్య జవాబుదారీతనాన్ని మెరుగుపరుస్తాయని ఓవైసీ పేర్కొన్నారు.

### ప్రజాస్వామ్య బలోపేతానికి ముందడుగు: ప్రధాని మోదీ

కోవింద్‌కు అభినందనలు తెలిపారు.'ఒక దేశం- ఒకే ఎన్నికలు' విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమని కమిటీ తన నివేదికలో పేర్కొంది. పదేపదే ఎన్నికల వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని.. దీంతో ఉత్పత్తిలో అంతరాయం కలుగుతోందని వెల్లడించింది. దీన్ని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని పేర్కొంది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫార్సు చేసింది.

### చంద్రయాన్-4కు గ్రీన్‌సిగ్నల్


చంద్రయాన్-4 ద్వారా చంద్రునిపై నుంచి మట్టిని, శిలలను భూమి పైకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. లో ఎర్త్ ఆర్బిట్‌లో 30 టన్నుల పేలోడ్‌లను ఉంచేందుకు నెక్స్ట్ జనరేషన్ లాంఛ్ వెహికల్‌ను ప్రయోగించడానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు ఆయన వెల్లడించారు.2024 నాటికి కేంద్ర కేబినెట్ చంద్రయాన్-4 మిషన్‌కు ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.2,104.06 కోట్లు కేటాయించారు. భారత వ్యోమగాములను చంద్రునిపై దించడం, వారిని తిరిగి సురక్షితంగా భూమిపైకి తీసుకువచ్చేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ మిషన్ చేపట్టనున్నారు. 30 టన్నుల బరువైన పేలోడ్లను దిగువ భూ కక్షలోకి తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన నెక్స్ట్ జనరేషన్ లాంఛ్ వెహికిల్-ఔఊబని అభివృద్ధి చేసేందుకు కూడా కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది."2040 నాటికి డాకింగ్/ అన్‌డాకింగ్, ల్యాండింగ్ సహా, వ్యోమగాములను సురక్షితంగా తిరిగి భూమిపైకి తీసుకురావడం. అలాగే చంద్రుని మట్టిని, అక్కడి శిలలను సేకరించి, వాటిని విశ్లేషణకు అవసరమైన ప్రధాన సంకేతికతలను వృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ చంద్రయాన్-4 మిషన్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇస్రో ఆధ్వర్యంలోఅంతరిక్ష నౌకల అభివృద్ధి, ప్రయోగాలు అన్నీ ఇస్రో ఆధ్వర్యంలో జరుగుతాయి. పరిశ్రమలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో కేవలం 36 నెలల్లోనే ఈ మిషన్‌ను పూర్తి చేయాలని ఇస్రో భావిస్తోంది. అయితే ఈ సంక్లిష్టమైన సాంకేతికతలను పూర్తిగా దేశీయం అభివృద్ధి చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది.

**వీనస్ ఆర్బిటర్ మిషన్**

వీనస్ ఆర్బిటర్‌ను మిషన్‌కు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మిషన్ ద్వారా శుక్ర గ్రహాన్ని అధ్యయనం చేయనున్నారు. శుక్రుడి కక్ష్య, దాని ఉపరితలం, భూగర్భం, వాతావరణ ప్రక్రియలు, శుక్రుని వాతావరణంపై సూర్యుని ప్రభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయడమే దీని లక్ష్యం. అందుకోసం ఒక డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ ఆధ్వర్యంలో ఒక స్పేస్‌క్రాఫ్ట్ ప్రయోగించనున్నారు. ఈ వీనస్ ఆర్బిటర్ మిషన్ కోసం కేబినెట్ రూ.1,236 కోట్లు కేటాయించింది. అందులో రూ.824 కోట్లతో స్పేస్‌క్రాఫ్ట్ అభివృద్ధి చేయనుంది ఇస్రో. భూమికి అత్యంత సమీపంలో ఉన్న గ్రహం శుక్రుడు (వీనస్). కానీ ఈ గ్రహాల వాతావరణాలు ఎందుకు భిన్నంగా ఉన్నాయో అర్థం చేసుకోవడానికి ఈ అధ్యయనం ఉపకరిస్తుంది.గగన్‌యాన్ మిషన్ విస్తరణకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ, "ప్రస్తుతం గగన్‌యాన్ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటికే మా వ్యోమగాములకు మొదటి షెడ్యూల్ కూడా ఇచ్చాం. తాజాగా ఈ మిషన్‌కు 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' ఏర్పాటు చేసే లక్ష్యాన్ని జోడించాం. మొదట్లో గగన్‌యాన్ ఒక్కటే లక్ష్యంగా ఉండేది. కానీ ఇప్పుడు మా దగ్గర ఐదు మిషన్‌లు ఉన్నాయి. కనుక మేము దీని పరిధిని మరింత విస్తృతం చేస్తాం" అని అన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి రూ.79,156 కోట్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. రైతుల ఆదాయాన్ని పెంచడం సహా, పప్పులు, నూనెగింజల సాగును పెంచేందుకు రూ.35,000 కోట్లతో రూపొందించిన పీఎం-ఆశా పథకానికి మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. ఈ ఏడాది రబీ సీజన్‌కు పాస్ఫేట్, పొటాషియం ఎరువులపై రూ.24,474 కోట్ల రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. పంటలకు పోషకాలను (సబ్సీడీకి) సరసమైన ధరల్లో రైతులకు అందించడమే లక్ష్యమనిఅన్నారు

# ఎగుమతులను ప్రొత్సహిస్తాం

భావిస్తున్నారు.తెలంగాణ వడ్డించిన విస్తరి లాంటిది. పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు చైనా తర్వాత తెలంగాణానే బెస్ట్ ప్లేస్ అన్నారు. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఎంఎస్ ఎంఈ పాలసీని తీసుకొచ్చామన్నారు. పరిశ్రమల కోసమే యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్కిల్ యూనివర్సిటీ లో పరిశ్రమలకు ఉపయోగపడే కోర్సులు పెడతామన్నారు. తద్వారా గ్రామాల్లో ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి . ప్రతియేటా లక్ష మంది ఇంజనీరు బయటకు వస్తున్నారు.. ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చి పరిశ్ర మలకు ఉపయోగపడేలా చేస్తామన్నారు. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర పక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవని రేవంత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నా లజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500




కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయ బోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు' అని సీఎం పేర్కొన్నారు. రైతన్నలు వ్యవసా యాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. 'రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవ సాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసా యం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూ చనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం అని రేవంత్ తెలిపారు. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం అని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి ఎంఎస్‌ఎంఈల పాలసీని విడుదల చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఎంఎస్‌ఎంఈల పాలసీ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే కాలంలో ఎంఎస్‌ఎంఈల్లో సాంకేతికతను వాడుకోవాలి. ఎంఎస్‌ఎంఈలను కాపాడుకోవాలని రాహుల్ గాంధీ కోరారు. ఎక్కువ స్థాయిలో ఉపాధి కల్పిస్తున్న రంగం ఎంఎస్‌ఎంఈలు. ఈ పరిశ్రమలకు చెందిన 120 మంది ప్రముఖుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నాం. హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే మా ప్రభుత్వ విధానం. మన రాష్ట్రం వన్ ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలని సీఎం సంకల్పించారు. పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ఎ÷-లాట్ ఫ్యాక్టరీస్ ఏర్పాటు చేస్తాం. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నాం. కేంద్రం నుంచి ఆర్థిక సాయం పొందేందుకు సాంప్రదాయ, ప్రత్యామ్నాయం మార్గాలు చూశాం. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఆర్థిక పురోభివృద్ధిలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు జరిగేలా అందుబాటులోకి తీసుకొచ్చాం అని తెలిపారు. రాహుల్ గాంధీ ఆలోచనలతోనే ఎంఎస్‌ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చాం. చాలా రాష్ట్రాల్లో ఎంఎస్‌ఎంఈలు మూతపడ్డాయి. ఇక్కడ ఇతర రాష్ట్రాలకు విభిన్నంగా రూపొందించారు. ఎంఎస్‌ఎంఈ పాలసీ రూపొందించిన శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎంఎస్‌ఎఈలు కీలకం. దేశ జీడీపీకి, రాష్ట్ర జీడీపీకి ఎంఎస్‌ఎంఈ ఎంతో తోడ్పడుతుంది. దాదాపు రూ. 80వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు బహుళ జాతి కంపెనీలు ముందుకు వచ్చాయి. భారీ పరిశ్రమలకు ఎంఎస్‌ఎంఈల నుంచి పలు ఉత్పత్తులు ఎగుమతి అవుతాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

## 'పాలమూరు రంగారెడ్డి'ని కాపాడండి

ఎత్తిపోతల పథకంలోని వట్టెం పంపుల మునకపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు.బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సీఎం రేవంత్‌రెడ్డి కంప్యూటర్ల మూలాధారాలు కనిపెట్టి మళ్లీ ఆవిష్కరిస్తున్నారని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. దిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునేందుకు విమానాలు ఎక్కే పనిలో నిమగ్నమై, సీఎం తన విధులు విస్మరిస్తున్నారని కేటీఆర్ ఆక్షేపించారు.: సెప్టెంబరు 3వ తేదీన పాలమూరు-రంగారెడ్డి నీటి ఎత్తిపోతల పథకంలోని వట్టెం పంపుహౌస్‌లో వరదలు రావడంతో తీవ్ర ఆందోళన నెలకొందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఘటనలో బాహుబలి మోటార్లు నీట మునిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యవసరమైనప్పటికీ, ఇప్పటి వరకు కేవలం ఒక మీటరు నీరు మాత్రమే తొలగించారని, మరో 18 మీటర్ల మేర తక్షణమే నీరు తొలగించాలని ఆయన సూచించారు. నీటిని తొలగించని పక్షంలో పంప్‌లు పాడయిపోయే ప్రమాదం ఉందన్నారు. 'మిస్టర్ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రానికి, రైతులకు ముఖ్యమైన ప్రతి దాన్ని నాశనం చేయడానికి మీరు ఎందుకు నరకయాతన పడుతున్నారో సమాధానం ఇవ్వండి?' అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.మరోవైపు అగ్రిహబ్‌లను కొనియాడుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడానికి, బ్లాక్ చైన్, రోబోటిక్స్, క్లౌడ్, డ్రోన్ల, వంటి అధునాతన సాంకేతికలతో రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపడానికి అగ్రిహబ్‌లు ఉపయోగపడుతున్నట్లు ఆయన తెలిపారు. వీటిని 2021 ఆగస్టులో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం స్థాపించిందని గుర్తు చేశారు.ఇది దేశంలోనే వ్యవసాయ రంగంలో మొదటి ఇంక్యుబేటర్‌గా గుర్తింపు పొందిందని కేటీఆర్ పేర్కొన్నారు. వరంగల్, జగిత్యాల, వికారాబాద్‌లో అగ్రిహబ్ ప్రాంతీయ కేంద్రాలు ఉన్నాయని, ఏ సదుద్దేశంతో నెలకొల్పామో దాన్ని అగ్రిహబ్ విజయవంతంగా నెరవేరుస్తోందన్నారు.

# పట్టాగా మారిన ప్రభుత్వ భూమి

- రెవెన్యూ అధికారుల లీలలు..!? • విచారణ పేరుతో కాలయాపన
- కొందరి అండతో యథేచ్ఛగా రియల్ వ్యాపారం
- నిషేధిత జాబితాలోని లావుణి భూమిలో నిర్మాణాలు
- ఎమ్మార్వో మారినా తీరు మారని యంత్రాంగం





**శంషాబాద్ (జనంసాక్షి) :** 40 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిగా కొనసాగుతుంది. రెవెన్యూ రికార్డులో ప్రభుత్వ లావుణి భూమిగా నమోదయింది. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అంటు శంకరాపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఎమ్మార్వో నాగమణికి ఎన్నోసార్లు రైతులు గ్రామస్తులు ఫిర్యాదులు చేసినా పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. బడానాయకుల అండదండలతో యదేచ్ఛగా వెంచర్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రికార్డులను రెవెన్యూ అధికారులు తారుమారు చేశారు. విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు.

శంషాబాద్ మండల పరిధిలోని శంకరాపుర్ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 24 లో 57 ఎకరాలు ప్రభుత్వ లావుణి భూమి ఉంది. ప్రభుత్వ భూమిని కాపాడవలసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. పివన్ రోడ్డుకి ఎదురుగా ఉన్న 20 ఎకరాలు భూమి ఓ బడా నాయకుని అండదండలతో దళితులు వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించే భూమిపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు బౌండ్రి వాళ్ళ నిర్మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం గత కొంతకాలం నుంచి ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం మళ్ళీ తీసుకుంటుందని ఒక పుకారును గ్రామంలో విస్తరింపజేశారు. దాంతో భూములు ఉన్నవారు భయాందోళన గురవడంతో అదే అదునుగా చూసుకున్న ఓ బడా నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో చెయ్యి కలిపి ఎంతో కొంత డబ్బును ముట్ట చెప్పి కబ్జా నుంచి రైతులను



వెళ్లగొట్టారు. ఆ తర్వాత లావుణి భూమిని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రిజిస్ట్రేషన్ చేయించారు. 20 ఎకరాల లావుణి భూమి చుట్టుముట్టు భారీ బౌండరీ వాళ్ళను ఏర్పాటు చేశారు. బౌండ్రి వాల్ లోపల వెంచర్ నిర్మాణాలు చేపట్టారు. సర్వే నంబర్ 28/1లో వెంచర్ లోపలికి వెళ్లడానికి ప్రభుత్వ భూమిలో నుండి సీసీ రోడ్డు వేశారు. గ్రామస్తులు రైతులు ఎన్నోసార్లు సర్వే నంబర్ 24 లావుణి భూమి ఎలా రిజిస్ట్రేషన్ అయ్యిందని పలుమార్లు ఫిర్యాదులు చేసినా.. సంబంధిత క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఉన్నాయంటూ రెవెన్యూ అధికారులు సమాధానం చెప్తున్నారాని శంకరాపురం ప్రజలు వాపోతున్నారు. 111 జీవోలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ భూమిని రోడ్డుగా వాడుకుంటూ రోడ్డుకు ఇరువైపులా కరెంటు స్తంభాలు ఏర్పాటుచేశారు. సర్వే నెంబర్ 24 ధరణి ఫోర్టల్‌లో నిషేధిత జాబితాలో ఉన్నా పాస్ బుక్కు ఇవ్వడంపై ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తున్నారు. 24 సర్వే నంబర్‌లో కేవలం ఒకరికి మాత్రమే క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఎలా వస్తాయని ప్రశ్నిస్తున్నారు.

**కాలయాపన చేస్తున్న రెవెన్యూ అధికారులు**

గత సంవత్సర కాలం నుంచి సర్వేనెంబర్ 24లో సుమారు 57 ఎకరాలు, సర్వేనెంబర్ 28లో ఐదు ఎకరాల 4 గుంటలు అందులో ఎనిమిది గుంటలు పీవన్ రోడ్డుకి, 20 గుంటలు స్కూల్‌కి, 10 గుంటలు టెంపులకి ఇచ్చామన్నట్లు రికార్డులో ఉంది. మిగతా భూమి ఎక్కడున్నట్టు ఏమైనట్టు వీటిపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# డెంగ్యూతో వణుకుతున్న పల్లెలు

- ఇదే అదునుగా భావించి ప్రయివేట్ ఆసుపత్రుల దోపిడీ • కమిషన్లు ఇచ్చే స్వంత ల్యాబ్‌ల్లోనే పరీక్షలు
- ప్లేటేట్స్ తగ్గాయని, చికిత్స పేరుతో వేలల్లో వసూళ్లు • జిల్లా కేంద్రంలో మితిమిరుతున్న వ్యవహారం





**కామారెడ్డిబ్యూరో, సెప్టెంబర్18 (జనంసాక్షి)**
దోమకాటుకు పల్లెలు మంచన పడుతున్నాయి. చాలా గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్‌లతో పాటు ఇతర వైరల్ జ్వరాలు తండావం చేస్తున్నాయి.చిన్న,పెద్ద తేడా లేకుండా రోగులు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికి డెంగ్యూతో పలువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు డెంగ్యూతో 8 మంది చనిపోయారు.జిల్లాలో విష జ్వరాల తీవ్రత పెరిగింది.కొన్ని గ్రామాల్లో అయితే ఏ ఇంటికి వెళ్లిన జ్వరంతో ఇబ్బంది పడుతున్నవారే ఉన్నారు.మొదట సాధారణ జ్వరాలుగా బావించి స్థానికంగా చికిత్సలు పొందుతున్నారు.జ్వరాలు ఎంతకు తగ్గకపోవడంతో ఆసుపత్రులకు వెళుతున్నారు.జిల్లా కేంద్రం ప్రవేట్ ఆసుపత్రులకు వచ్చిన రోగులకు పరీక్షలు చేసి ప్లేట్ లేట్స్ పడిపోయాయని చెప్పి ఇన్ పేషెంట్‌గా చేర్చుకొని చికిత్సల పేరిట ప్రవేట్ ఆసుపత్రుల దోపిడి కొనసాగుతున్నాయి.స్వంత ల్యాబ్‌ల్లో కమిషన్లు ఇచ్చే ల్యాబ్‌ల్లో పరీక్షలు చేస్తూ దోపిడికి తెరలేపారు.20 వేల కంటే ప్లేటెట్స్ తగ్గితే ప్రమాదం అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.దీంతో ప్రజలు భయాందోళన చెంది వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు. పాజిటివ్ రాగానే డెంగ్యూగా నిర్ధారించి చికిత్సలు అందించి వేల వేల డబ్బులు వసూళ్తు చేస్తున్నారు.డెంగ్యూ లక్షణాలు కలిపిస్తే టీ హబ్‌కు రోగి రక్తనమునాలు పంపి అక్కడ నిర్ధారణ అయ్యకే చికిత్సలు అందించాలని సూచిస్తున్న పలువురు పేడ చెవిన పెడుతున్నారు. ఈ తరహ దందా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున జరుగుతుంది. జిల్లాలోని పలు గ్రామాలలో ఉన్న ఆర్ఎంపీ,ఎంపీల వైద్యుల సహకారంతో ఇక్కడ చేర్చుకొని ఇష్టం వచ్చినట్లుగా దోపిడికి పాల్పడుతున్నారు.ఇదే అదునుగా బావించి ప్రవేట్ దవాఖానాల దోపిడి యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.

**జ్వరం ఉంటే డెంగ్యూగా నిర్ధారణ :** జ్వరంతో ఎవరైనా ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లితే డెంగ్యూగా నిర్ధారించి చికిత్సలు అందిస్తున్నారు. వైరల్ ఫీవర్‌తో వచ్చిన రోగులకు డెంగ్యూ చికిత్స అందిస్తున్నారు.ప్రజలకు డెంగ్యూ వ్యాధిపై సరైన అవగాహన లేకపోవడంతో పట్టణంలోని పలు ప్రవేట్ దవాఖానలు డయాగ్నస్టిక్ సెంటర్లతో కుమ్మకై చిన్నపాటి జ్వరానికి సైతం రక్త పరీక్షలు చేయిస్తూ కొద్ది మొత్తంలో రక్తంలో ప్లేట్ లేట్స్ తగ్గిన డెంగ్యూకు అందించే చికిత్సల పేరిట ప్రజలను దోపిడి చేస్తున్నారు.ఒక వేళ డెంగ్యూ అని నిర్ధారణ అయిన రెండు నుంచి మూడు రోజుల వరకు చికిత్సలు అందించిన ప్లేట్‌లేట్స్ పెరుగకపోవడం వల్ల పరిస్థితి విషమిస్తుందని బయపట్టించి కుటుంబీకులను, రోగిని హైదారాబాద్‌కు చికిత్సకు పంపిస్తున్నారు. అక్కడ కూడా కమిషన్ల వేట కొనసాగుతుంది.ఒకరికి 50 వేల నుంచి లక్షా రూపాయల వరకు ఖర్చు అవుతున్నాయి. పల్లెల్లో పారిశుద్ద్యం లేకపోవడంతో దోమలు స్వైర వివారం చేస్తున్నాయి.

**పల్లెల్లో పాగింగ్ యంత్రాలు మూలకు..:** పల్లెలో పాలకవర్గాలు లేక పరిశుభ్రత లోటు కనిపిస్తుంది. ముఖ్యంగా వర్షకాలంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాల్సి ఉంది. దోమల నివారణకు పల్లెల్లో నెలకు రెండుసార్లు పాగింగ్ చేయాలి కానీ జిల్లా వ్యాప్తంగా కొన్ని పంచాయతీల్లోనే చేస్తున్నారు. జిల్లాలోని దాదాపు సగం గ్రామాల్లో పాగింగ్ యంత్రాలు చేడిపోవడంతో మూలకు పాడేసారు. ఇటీవల స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాగింగ్ యంత్రాలకు మరమత్తులు చేయించాలని సూచించినప్పటికి చాలా చోట్ల పెడచెవిన పెట్టారు.గత ప్రభుత్వ హయంలో నిర్వహించిన పల్లె ప్రగతి కార్యాక్రమంలో జిల్లాలోని అన్ని పంచాయతీలు పాగింగ్ యంత్రాలను కొనుగోలు చేశాయి.పెద్ద పంచాయతీలు ఒకోక్క యంత్రానికి 35 వేల వరకు చిన్న పంచాయతీలు 15 నుంచి 20వేల వరకు కొనుగోలు చేశాయి.ఈ యంత్రాలతో గత వర్షకాలంలో నెలకు రెండుసార్లు పాగింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద పంచాయితీల్లో ఒక్కో వార్డులో ఒకరోజు చొప్పున పాగింగ్ నిర్వహించేవారు.చాలా చోట్ల ఈ యంత్రాలను వాడటం ఆపేశారు.దెబ్బతిన్న యంత్రాలను కొన్ని పంచాయతీలు మరమత్తులు చేయించంగా మరికొన్ని చోట్ల స్టోర్ గదుల్లో పడేశారు.దీంతో పల్లెల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇప్పటికైన ప్రభుత్వ యంత్రాంగం పల్లెలో చెడిపోయిన యంత్రాలను బాగు చేయించి దోమల నివారణకు సహకరించాలని కొరుతున్నారు.

**ప్లేట్‌లేట్స్ తగ్గాయంటూ దోపిడి**

రక్తంలో ప్లేట్ లేట్స్ పడిపోవడమే ప్రధానంగా చూపించి కొందరు ప్రవేట్ ఆసుపత్రుల నిర్వహకులు దోచుకుంటున్నారు.సాధారాణంగా ప్లేట్ లేట్స్ ఒక డెంగ్యూ జ్వరంలోనే కాకుండా వైరల్‌పీవర్, చికెన్‌గూన్యా, రక్తసంబంధీత సమస్యలతో తగ్గుతుంటాయి. అయితే ప్లేట్ లేట్స్ ఎప్పుడు తగ్గిన అతి ప్రమాదకరం కావు.ప్రతి వ్యక్తి శరీరంలో సాధారణంగా లక్ష నుంచి రెండున్నర లక్షల వరకు ప్లేట్ లెట్స్ ఉంటాయి. ఆయా సమస్యలు వచ్చినప్పుడు వీటి సంఖ్య కోద్దిమేరకు తగ్గినప్పటికి ప్రాణా హని కలిగే అంతస్థాయిలో ఉండదు.కానీ వైద్యులు దీనినే ఆసరాగా చేసుకొని దోపిడి చేస్తున్నారు.వారిలో 10 నుంచి 20 వేల వరకు ప్లేట్ లేట్స్ తగ్గినప్పుడు మాత్రమే ప్రమాదమని ప్రభుత్వ వైద్యులు,వైద్యశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ప్రవేట్ ఆసుపత్రుల్లో జ్వరంతో వచ్చిన వెంటనే పరీక్షలు అంటూ అవసరం ఉన్న లేకపోయిన చికిత్సలు చేస్తున్నారు.చికిత్సల పేరుతో కామారెడ్డి పట్టణంలో పలు ప్రవేట్ ఆసుపత్రులు దోచుకుంటున్నాయి.

# దోపిడీ రహిత సమసమాజ నిర్మాణ లక్ష్యమే కొల్లా వెంకయ్య ఆశయం

**నర్సాయపాలెంసంస్మరణ సభలో వక్తల ఉద్ఘాటన**



**బాపట్ల (జనంసాక్షి) :** ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ కొల్లా వెంకయ్య 26 వ వర్ధంతి సభ బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలోని కొల్లా వెంకయ్య విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు గోవాడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సభలో గోరంట్ల సత్యనారాయణ సభ ప్రాముఖ్యతను వివరించారు.సభ ప్రారంభంలో కొల్లా వెంకయ్య విగ్రహానికి కారుమంచి లక్ష్మి తదితరులు పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఇటీవల అమరుడైన నల్లమడ రైతు కార్యకర్త నాదెళ్ల వెంకటేశ్వర్లుకి, నాయకుడు ప్రత్తిపాటి అంకమ్మ చౌదరికి నివాళులర్పిస్తూ 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సభలో నల్లమడ రైతు సంఘం నాయకుడు డాక్టర్ కొల్లా రాజ మోహన్ రావు మాట్లాడుతూ.. కొల్లా వెంకయ్య నిరంతరం అధ్యయనశీలని అందుకొరకు మనమందరం అధ్యయనం చేసి విజ్ఞానవంతులము అవ్వటం ద్వారా సామాజిక మార్పుకు కృషి చేయాలన్నారు. డా.కారుమంచి విజయకుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టుగా మారి కడదాకా రైతాంగ,ప్రజా సమస్యలకొరకు పోరాడడారన్నారు. మరొక ప్రముఖ నల్లమడ రైతు సంఘం నాయకుడు శ్రీ యార్లగడ్డ అంకమ్మ చౌదరి మాట్లాడుతూ కొల్లా వెంకయ్య గారి కృషి మూలమున ఈ ప్రాంతమంతా వరదల బారిన పడకుండా మనమంతా రక్షణ పొందుతున్నామని , అందు కొరకు ఆయన చూపిన బాట పోరాట బాటని ఆ పోరాట బాటన మనం అనుసరించాలని అంకమ్మ చౌదరి గారు అన్నారు. నిరాడంబరమైన జీవితం గడిపిన కొల్లా వెంకయ్య శ్రీమనందరికీ ఆదర్శనీయుడని వివరించారు. ప్రముఖ న్యాయవాది లావు అంకమ్మ చౌదరి మాట్లాడుతూ– అటు ప్రజా సమస్యల పరిష్కరించడంలోనూ , వ్యక్తిగత జీవితంలోనూ ఆదర్శనీయమైన పాత్ర పోషించిన వెంకయ్య గారు మనందరికీ మార్గదర్శకుడు అన్నారు.

ఈ సభలో సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ పోలిట్ బ్యూరో సభ్యుడు మన్నవ హరి ప్రసాద్ మాట్లాడుతూ ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఈనాడు అనేకమంది కార్యకర్తలు రైతులు, పేదలు కార్మికుల మధ్యన పనిచేస్తున్నారని అన్నారు. సభలో ప్రొఫెసర్ కారుమంచి విజయకుమార్, దొడ్డపనేని సుబ్బారావు, కారుమంచి లక్ష్మి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ర్యాంక్ ఫస్ట్ సాధించిన వారసుడు



**ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి :**
సింగరేణిలో ఇటీవల జరిగిన పూర్తి స్థాయి పారదర్శక కంప్యూటరైజ్డ్ ఉద్యోగ నియామక పరీక్షల్లో సింగరేనీయుడి వారసుడు ట్రైని ఇంజినీర్ గా మొదటి ర్యాంక్ సాధించాడు. మన మందమర్రి మొదటి జోన్ లో నివసించే గని కార్మికుడి మనవడు సెగ్గెమ్ శ్రావణ్ కుమార్ 30 వేల మంది పాల్గొన్న 300 పై చిలుకు ఖాళీల నియామక పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించడం సంతోషంగా ఉంది. ఇది నల్ల నేలకు గర్వకారణం గా పేర్కొనవచ్చు! మందమర్రి సీనియర్ జర్నలిస్ట్, దివంగత రాధాకృష్ణ కుమారుడు అయిన శ్రావణ్ ఒకటి నుంచి నాలుగవ తరగతి మందమర్రి కార్మల్ స్కూల్ లో, 5 నుంచి పది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో, ఇంటర్ శ్రీ చైతన్య లో చదివాడు. నారాయణ కోచింగ్ సెంటర్ లో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని, ఖరగ్ పూర్ ఐఐటి లో ఇండస్ట్రీస్ అండ్ సిస్టమ్స్ ఇంజినీరింగ్ చేసాడు. శ్రావణ్ కుమార్ కు సింగరేణి లో ఉద్యోగం రావడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. సింగరేణి సీఎండీ, ఐఆర్ఎస్ ఎన్. బలరాం కూడ అభినందనలు తెలిపారు. పారదర్శకంగా నియామక పరీక్షలు జరిగాయి కాబట్టి, శ్రావణ్ లాంటి దళిత బిడ్డలు ఉద్యోగాలు సాధించే అవకాశం లభిస్తున్నది, అనక తప్పదు!ఒక కోల్ బెల్ట్ జర్నలిస్ట్ గా శ్రావణ్ తండ్రి రాధకృష్ణ కు సింగరేణి లో తన కుమారుడు ఉద్యోగం చేయాలి, అనే ఆశయం నెరవేరినట్లు అయ్యింది!ఆల్ ది బెస్ట్ డియర్ శ్రావణ్!

# ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు పట్టించుకోరు?


- విదేశీ భావజాలాన్ని పెంచిపోషిస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు
- శిశు మందిర్‌లు లేకుంటే సమాజమే నిర్వీర్యమయ్యే ప్రమాదం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**జమ్మికుంట (జనంసాక్షి) :** ఉగ్రవాదానికి బీజం వేస్తున్న మదర్సాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులిస్తుండటం శోచనీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చీపురుపుల్లతో సైతం ఏకే 47లు తయారు చేసేంతటి శిక్షణనిస్తూ ఉగ్రవాదాన్ని పోషిస్తూ దేశ భద్రతకు ముప్పుగా పరిణమించిన మదర్సాలకు ప్రభుత్వాలు నిధులివ్వడం ఎంత వరకు సమంజసం? అదే సమయంలో భారతీయ సనాతన సాంప్రదాయాలను, సంస్కృతిని పెంపొందిస్తూ విద్యను అభ్యసిస్తున్న సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలకు ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు?"అని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయ నూతన హాస్టల్ బ్లాకును కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ సరస్వతి శిశుమందిర్ గొప్పతనంతోపాటు శిశు మందిర్ కు, కార్పొరేట్ స్కూళ్లకు మధ్య ఉన్న తేడాను వివరించారు. దీంతోపాటు కార్పొరేట్ యుగంలో, విదేశీ విచ్చలవిడి సంస్కృతి కొనసాగుతున్న ఈరోజుల్లో కూడా అన్నింటినీ అధిగమిస్తూ శిశు మందిర్ నిలబడి ఎదుగుతున్నందుకు అభినందించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, కార్పొరేట్ శక్తులు ఈ దేశ చరిత్రను వక్రీకరిస్తూ విదేశీ భావజాలం, సంస్కృతిని పెంపొందిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 20 వేలకుపైగా స్కావెంజర్ పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టించుకోవడం లేదని బండి సంజయ్ మండిపడ్డారు. మధ్యాహ్న భోజన బాధ్యత కూడా ప్రధానోపాధ్యాయులపైనే పెట్టారు. ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ శాఖకు విద్యా మంత్రి కూడా లేకపోవడం శోచనీయం అని అన్నారు.

# అవినీతి, అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు

- అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి
- అన్ ఫిట్ చేయిస్తామని అక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే 10 వేల నజరానా
- నాణ్యత పాటించని అధికారులు, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలు
- విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ స్పష్టీకరణ



**(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి) :** సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు. ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో లేదా vig@scclmines.com మెయిల్కు ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు వారికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ను నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియ ను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయి, వీటి నాణ్యతపైన కూడా విజిలెన్స్ నిఘాను పెట్టాలని సీఎండీ ఆదేశించారు. కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

**పకడ్బందీగా ఎక్స్ టర్నల్ పరీక్షలు.. ఫలితాల విడుదల**


సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇందులో 272 ఎక్స్ టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.

**సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు**

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరామ్ చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# నేత్ర సంరక్షణకు అరబిందో ఫార్మా మద్దతు

**పటాన్‌చెరు మండలంలో ఎల్విపిఇఐ ఔట్ పేషంట్ సౌకర్యం**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) పెట్టబోయే ద్వితీయశ్రేణి స్థాయి నేత్ర సంరక్షణా కేంద్రంలోని ఔట్ పేషంట్ సౌకర్యానికి అరబిందో ఫార్మా లిమిటెడ్ దాతృత్వ విభాగమయిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ మద్దతును ప్రకటించింది. అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ ఎం మదన్ మోహన్ రెడ్డి ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్ మరియు ఎల్విపిఇఐ స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావుకు అరబిందో ఫౌండేషన్ సిఎస్ఆర్ అధిపతి శ్రీ సదానంద రెడ్డి మరియు ఎల్విపిఇఐ నెట్వర్క్ అసోసియేట్ డైరెక్టర్ న్యూ ప్రాజెక్ట్స్ రాజశేఖర్ సమక్షంలో చెక్కును అందజేసారు. 'అంధత్వం మరియు దృష్టిహీనిని నివారించడంలో విస్తృత మరియు అధికతర ప్రభావంకోసం అరబిందో ఫార్మా ఫౌండేషన్, ఎల్విపిఇఐ తమ భాగస్వామ్యాన్ని విస్తరించడంపట్ల నేను సంతోషిస్తున్నాను," అన్నారు శ్రీ కె నిత్యానంద రెడ్డి, ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్, అరబిందో ఫార్మా లిమిటెడ్ మరియు డైరెక్టర్, అరబిందో ఫార్మా ఫౌండేషన్. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో ఒక ఎకరం ప్రాంగణంలో పెట్టబోయే నూతన 20,000 చదరపు అడుగుల ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రంలో ఔట్ పేషంట్ సౌకర్యం ఒక భాగంగా ఉంటుంది. ఇది 300ం బలమైన ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భాగంగా ఉంటుంది. ఆధునిక పరికరాలు మరియు సుశిక్షితులైన ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా సిబ్బంది కలిగిన ఈ కేంద్రం శ్రేష్టతను ధర్మబద్ధతతో సమన్వయపరుస్తూ ఈ ప్రాంతంలో నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఈ ప్రాంతానికి ఎల్విపిఇఐ – నాణ్యత గల సరసమైన సంరక్షణను తీసుకువస్తుంది. ఎల్విపిఇఐ స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు తన ప్రశంసను వ్యక్తం చేస్తూ, "నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడంలో శ్రేష్టతను ధర్మబద్ధతతో సమన్వయపరచడానికి మేము చేస్తున్న కృషిలో ఎల్విపిఇఐతో భాగస్వాములవడానికి వారు చూపిన ఉదారత మరియు ఆసక్తికి శ్రీ నిత్యానంద రెడ్డికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను," అన్నారు

# గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను కలిసిన కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కజకిస్తాన్ గౌరవ కాన్సుల్‌గా ఉన్న డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ను హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం అలీ ఖాన్ ఇటీవల కజకిస్తాన్ రాజధాని అస్తానా అధికారిక పర్యటన అనంతరం జరిగింది. అస్తానాలో జరిగిన చర్చలను గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా అస్తానా అంతర్జాతీయ విమానాశ్రయ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ యూసఫ్ అల్‌జావ్దెర్, కజకిస్తాన్ రిపబ్లిక్ రవాణా విభాగ ఉప మంత్రి హిజ్ ఎక్సలెన్సీ తల్గత్ లాస్తాయెవ్‌లతో చర్చలు జరిపారు. హైదరాబాద్ – అస్తానా మధ్య విమాన సర్వీసులు ప్రారంభించే అవకాశాలపై ఈ చర్చలు జరిగాయి. కజకిస్తాన్ అధికారులు ఈ విమాన సర్వీసులు ప్రారంభించడానికి ఆసక్తిగా ఉన్నారు. ఈ ఏడాది చివరలో హైదరాబాద్‌కు రానున్నట్లు తెలిపారు. జీఎంఆర్ విమానాశ్రయ అధికారులు, భారతీయ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో భేటీ చేసేందుకు ఈ పర్యటన ఉద్దేశించబడింది.

## జన్యు మార్పిడి దోమలతో దోమల వ్యాప్తికి అడ్డుకట్ట..!

దోమ కాటుతో ప్రపంచ మానవాళికి మలేరియా, డెంగ్యూ, మెదడు వాపు, ఫైలేరియా, లింఫటిక్ ఫైలేరియాసిస్, కాలా జ్వరం,పసుపు/నలుపు మచ్చల జ్వరం, జపనీస్ ఎన్సెఫాలిటిస్, చికెన్ గున్యా, జీకా వైరస్, వెస్ట్ నైల్ వైరస్ లాంటి పలు రకాలైన ప్రాణాంతక వ్యాధులు సంక్రమిస్తాయని మనకు తెలుసు. ఇలాంటి దోమ కాటుతో సంక్రమించే అతి ప్రమాదకర వ్యాధులను 'దోమ కాటుతో సంక్రమించే వ్యాధులు (మస్కిటో – బార్న్ లేదా వెక్టర్ – బార్న్ డిసీజెస్)' అని పిలుస్తాం. దోమ కాటును కట్టడి చేయడానికి నీటి నిలువ ప్రదేశాలు లేకుండా చూసుకోవడం, దోమ తెరలు వాడడం, దోమలు కాటు వేయకుండా లెమన్‌గ్రాస్/క్యాట్‌నిప్/పిప్పర్‌మెంట్/ఐఆర్3535 లాంటి మస్కిటో రిపలెంట్ నూనెలు వాడడం, దోమలు ఇంటిలోకి రాకుండా జాలీ తలుపులు ఏర్పాటు చేసుకోవడం, శరీరాన్ని కప్పిపు చ్చేలా వస్త్రాలు ధరించడం, ఉదయం/ సాయంత్రం ఇంట్లో జాగ్రత్తగా ఉండడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ దోమ కాటుతో ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు వ్యాధుల బారినపడి ఆర్థికంగా చితికిపోవడం, ప్రాణాలు సహితం కోల్పోవడం జరుగుతోంది.



**వాహక జీవులచే సంక్రమిత వ్యాధులు (వెక్టర్–బార్న్ డిసీజెస్), విబిడీ :** దోమలు, ఈగలు, పేలు లాంటి వాహక జీవుల కాటుతో మానవాళికి లేదా జంతువులకు సంక్రమించే వ్యాధులను 'వెక్టర్ – బార్న్ డిసీజెస్, విబిడీ' అని పిలుస్తారు. సంక్రమణ వ్యాధుల వ్యాప్తిలో 17 శాతం రోగాలు విబిడీ మూలంగా సంక్రమిస్తున్నాయని, ప్రతి ఏటా ప్రపంచ వ్యాప్తంగా 7 లక్షల అభాగ్యులు విబిడీ కారణంగా మరణించడం జరుగుతోందని తెలుస్తున్నది. విబిడీ వర్గపు వ్యాధుల్లో అతి ప్రధానమైనదిగా దోమ కాటు సమస్య గుర్తించబడింది. వాహక దోమలు/ఈగలు/పేలు కాటు నుండి ప్రపంచ మానవాళిని రక్షించడానికి ప్రభుత్వాలు ప్రాధాన్యతా క్రమంలో అనేక చర్యలు తీసుకుంటున్నాయి. వ్యాధుల్ని వ్యాప్తి చేసే దోమలను నిర్మూలించడానికి అమెరికాలోని 'ఆక్సిటెక్ సంస్థ' చేపట్టిన 'జన్యుమార్పిడి దోమల'తో రోగ కారణ దోమలను కట్టడి చేయడం జరుగుతుందని రుజువు చేయబడింది. ప్రాణాంతక వ్యాధులకు కారణమైన దోమలను అంతం చేయడానికి జన్యుమార్పిడి దోమలను ఆయుధంగా వాడడం జరుగుతున్నది. దోమ కాటును కట్టడి చేయడానికి మరో నూతన శాస్త్రసాంకేతిక మార్గంగా "జన్యుమార్పిడి దోమలను (జెనెటిల్లీ మాడిఫైడ్ లేదా ఇంజనీర్డ్ మస్కిటోస్)" వాడడమనే ఆధునిక పద్ధతిలో పలు పరిశోధనలు జరగడం, ప్రయోజనకర ఫలితాలను ఇవ్వడం హర్షదాయకంగా, ఆశాజనకంగా ఉన్నది. దోమ కాటును తగ్గించే ప్రయత్నాలు, చికిత్స పద్ధతుల కన్న దోమల సంఖ్యనే గణనీయంగా తగ్గించడంలో సఫలమైనట్లు "జెనెటికల్లీ మాడిఫైడ్ (జీఎం) మస్కిటో ప్రక్రియ" ఉపయోగపడుతున్నట్లు వివరించబడింది. జన్యు పరంగా మార్పు చెందిన దోమలను విడుదల చేయడమనే పద్ధతి ఆమోదయోగ్యం అయితే క్రిమిసంహారక మందుల వాడకం పూర్తిగా తగ్గుతుంది.

**ఈడిస్ ఈజిప్టీ దోమ కాటు వ్యాధుల కట్టడి :** జీకా వారస్, డెంగ్యూ, చికెన్ గున్యా, పసుపు జ్వరం లాంటి వ్యాధులు 'ఈడిస్ ఈజిప్టీ' రకం దోమల కాటుతో వైరస్ వ్యాప్తి ద్వారా సంక్రమిస్తాయి. ఇటీవల ఫ్లోరిడా సమీపాన దాదాపు 1.5 లక్షల జన్యు మార్పిడి చెందిన "ఈడిస్ ఈజిప్టీ" దోమలను వాతావరణంలోకి విడుదల చేయబడి, వాతావరణంలోని సాధారణ దోమలతో కలవడంతో పెట్టిన గుడ్ల ద్వారా జన్మించే ఆడ దోమలు సంతానోత్పత్తి స్థాయికి రాక ముందే చనిపోవడం (సెల్ఫ్ లిమిటింగ్) జరుగుతుందని, ఈ వర్గపు రోగకారక దోమల ఉత్పత్తి 90 శాతం వరకు తగ్గడంతో వ్యాధుల వ్యాప్తి చాలా వరకు తగ్గడం గమనించారు. జన్యు మార్పులు పొందిన దోమలు పెట్టిన గుడ్ల నుండి జన్మించిన దోమలు వాతావరణంలో చేరి ఎరుపు కాంతిని విడుదల చేస్తూ (ఫ్లోరసెంట్ మార్కర్ జీన్స్) తమ ఉనికిని కూడా ప్రకటిస్తాయి. 2019 నుంచి నేటి వరకు ఇండియా, బ్రెజిల్, కీమన్ ఐలాండ్స్, పనామా లాంటి దేశాల్లో 1 బిలియన్‌కు పైగా జన్యు మార్పిడి చెందిన దోమలను విడుదల చేసి దోమల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తున్నారు.

**మలేరియా కట్టడిలో జన్యు మార్పిడి దోమలు:**

ప్రతి ఎటా ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల ప్రజలకు సోకుతూ కనీసం మిలియన్ మరణాలు కూడా నమోదు అవుతున్నాయి. మలేరియా వ్యాధి కారక 'ఆడ ఎనాఫిలిస్' దోమల కాటుతో మలేరియా వ్యాధి మానవాళికి సంక్రమిస్తుంది. లండన్ ఇంపీరియల్ కాలేజ్‌కి చెందిన 'జీరో టీం' ప్రయోగశాలల్లో నిర్వహించిన పరిశోధనల్లో జన్యు మార్పిడి చెందిన ఎనాఫిలిస్ దోమలను విడుదల చేస్తూ మలేరియా వ్యాధి వ్యాప్తిని కట్టడి చేయడానికి ప్రయత్నాలు చేసి కొంత వరకు సాఫల్యతను సాధించినట్లు తెలుస్తున్నది. జెనెటికల్లీ ఇంజనీర్డ్ దోమల పేగుల్లో ప్రత్యేక రసాయనాలు విడుదల చేయబడి, అందులోనే మలేరియా కారక పరాన్నజీవి ఎదుగుదలను కట్టడి చేయడం జరుగుతోంది. మలేరియా వ్యాప్తిని అరికట్టడానికి 'బిల్ గేట్స్ ఫౌండేషన్' నిధులతో అమెరికాలో 15 వేల జన్యుమార్రిడి దోమలను విడుదల చేశారు.దోమలు, ఈగలు, పేలు లాంటి వాహక జీవుల వ్యాప్తితో పలు ప్రమాద కర వ్యాధులు సంక్రమిస్తున్నాయి. వీటిలో దోమ కాటు వల్ల విపరీతమైన కేసులు నమోదు అవుతున్నాయి. దోమ కాటుకు గురి కాకుండా పలు జాగ్రత్తలు తీసుకునే ప్రయత్నాలతో పాటు జన్యుమార్పిడి దోమలు కూడా సత్ఫలితాలను ఇవ్వాలని కోరుకుందాం, ఆరోగ్యకర ప్రపంచ స్థాపనకు ప్రతిన బూనుదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## రాహుల్‌ను బెదిరించే ప్రయత్నాలు

**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**





రాహుల్ గాంధీని ఇండైరెక్ట్‌గా, ఓపెన్‌గా బెదిరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయనను చంపేస్తారట! హత్య చేసేంత తప్పు ఆయన ఏమి చేశారు? ఎందుకు ఇలా మతోన్మాద శక్తులు రెచ్చిపోతున్నట్లో? దేశం లో విపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ మీద బీజేపీకి అంత కక్ష ఎందుకు?అది భయమా? లేక బెదిరింపులా అర్థం కావడం లేదు! బీజేపీ నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఒకరిద్దరు మంత్రులు ఇలా ఏదిబడితే అది మాట్లాడేస్తున్నారు. మొన్నటి, మొన్న రాహుల్ అమెరికాలో ఉన్నపుడు, ఒకనేత రాహుల్ కు వాళ్ళ నానమ్మ మన దేశం మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి పట్టిన గతి పడుతుంది అంటాడు! ఒకరు బహిరంగంగా చంపేస్తాము అంటాడు. సంజయ్ గైక్వాడ్ అనే అతను రాహుల్ గాంధీ నాలుక కోసుకుని వచ్చేవాడికి 11 లక్షలు ఇస్తానంటాడు! అసోమ్ సీఎం హేమంత్ బిస్వాస్, హైదరాబాద్ లో బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ బహిరంగంగా విద్వేషాలు రెచ్చగొట్టే, ఒక సామాజిక వర్గం పై విషం చిమ్ముతు మాట్లాడుతారు. అంతకు ముందు మాజీమంత్రి అనురాగ్ ఠాకూర్ మైనారిటీలను ఉద్దేశించి నేరుగా గోలి మారోసాలోంకు అంటాడు. విద్వేషపు టూల్ కిట్ పట్టుకుని ట్రోల్ చేస్తూ ఉంటారు.

**రాహుల్ మీద హింసాత్మక స్టేట్మెంట్‌లు**

బీజేపీ మతోన్మాద విధానాలను, పీఎం నరేంద్రమోడీ అబద్దాలను ఎత్తి చూపుతూ, ఈదేశం కోసం భారత్ జోడో, భారత్ జోడో న్యాయ్ యాత్రను చేప్పట్టిన రాహుల్ గాంధీని పట్టుకుని, చంపేస్తామని, నాలుక కోస్తామని, ఈ హింసాత్మాక స్టేట్మెంట్లు ఇవ్వడం ఏమిటి? వీటి మీద ఒక్క మాట మాట్లాడకుండా, ఒక విక్టిం కార్డు చేతిలో పట్టుకుని, తాను చాలా పెద్ద విపక్షాల పీడితుని కాగా పీఎం నరేంద్ర మోడీ స్టేట్మెంట్లు ఇవ్వడం జరుగుతుంది. తన వంద రోజుల పాలన మీద ప్రశ్నలు సందిస్తే, జవాబు చెప్పడానికి ఏమి మిగులని కారణంగా, రాహుల్ గాంధీ వెంట పడినట్లు, స్పష్టంగా కనిపిస్తున్నది. ఒకరకంగా చెప్పాలంటే 'విద్యుత్‌లా ఊహించే రాహుల్ ఊహాతరంగాలకు బీజేపీ నేతల బక్కెద్దులను ఆపే పగ్గాలు' ఏమి పని చేయలేని పరిస్థితి ఉన్నది. పీఎం గుజరాత్ లో మాట్లాడుతూ తన మీద విపక్షాలు ప్రతి రోజు జోకులు వేస్తూ, అవమానాలకు గురి చేస్తున్నారు అంటారు. వంద రోజుల నుంచి ఇదే పనిచేస్తున్నారు అంటారు.వంద రోజుల తన పాలన ప్రోగ్రెస్ గురించి చెప్పరు! దేశం ఐక్యత కు ఇది విఘాతం కలిగించే చర్యలు అంటారు. సర్దార్ పటేల్ పుట్టిన రాష్ట్రంలో తాను పుట్టినానని తనకు భయం లేదని కూడ ఆయనే అంటారు. (నయం తనపుట్టుక బయాలాజికల్ కాదని ఇటీవల చెప్పినట్లు చెప్పలేదు) ఒకసారి బీజేపీ ప్రస్తుత ఎంపీ కంగనా రనౌత్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ డ్రగ్స్ వాడుతారు అన్నారు. అమె ఏం మాట్లాడుతారో, ఆమెకే తెలియదు.

**దేశానికీ స్వతంత్రం మోడీ తెచ్చారట.. :** దేశానికీ మోడీ స్వాతంత్రం తెచ్చారు అంటారు మన కంగనా! తాను మనాలి వెళుతున్నానని, అక్కడ మద్యం పార్టీ చేసుకొనున్నట్లు, ఒక సారి తాను డ్రగ్స్ తీసుకున్నానని అమె పేర్కొనడం చూసాము!ఇటీవల అమె కొన్ని ఛానల్స్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ లు పెద్ద జోక్ గా చూసుకుని జనం నవ్వుకున్నారు. రాహుల్ గాంధీ ని ఒక ఛానల్ లో భాయ్ జాన్ కో చోడేంగే నహీ అంటారు. టైమ్స్ నౌ లాంటి ఛానల్స్ లో హిందూ, ముస్లిమ్స్ మీద డిబేట్ పెడుతారు. పవన్ ఖేడా లాంటి కాంగ్రెస్ నేతలను ఏదో మాట్లాడాడని ఎయిర్ పోర్ట్ కు ఆయనను అరెస్ట్ చేయడానికి వెళ్లిన వారు, అదాని మీద, సెబీ చీఫ్ మీద లెక్కలేనన్ని ఆరోపణలు వస్తున్నా, వచ్చినా ఒక్క మాట మాట్లాడరు! సైలెంట్ గా ఉండిపోతారు. రాహుల్ గాంధీ మీద దారుణమైన చంపి వేస్తామని, మాట్లాడినా కూడ ఒక్క మాట మాట్లాడరు, ఎందుకు? ప్రజాస్వామ్యం లో ఇదంతా మాములే అంటున్నారు, ప్రజాస్వామ్యం కు కూడ హద్దులు ఉన్నాయి. రాజ్యాంగం ను గౌరవించడమే తెలియని, క్రిమినల్స్ ప్రజాప్రతినిధులు అవుతున్న దేశంలో ఒక ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదు, అని అనగలమా!ఆయనకు గౌరవం ఇచ్చినా, ఇవ్వకున్నా, ఆయన మాత్రం తన ప్రజలకు ఉపయోగకరమైన విధానాలను మానడం లేదు!ప్రభుత్వం తప్పులను ఎండగట్టడం ఆపడం లేదు.

**రాహుల్‌ను బద్నామ్ చేసే ఎజెండా**

గాంధీని అపవాదుల పాలు చేయడమే ఎజెండా పెట్టుకున్నారు.రాహుల్ గాంధీని అడ్డుకోవాలి! నిలువరించాలి! ముందు అదే ఎజండా పెట్టుకున్నారు. కాని నిజం చెప్పే వాడిని, అందులో భయం అనేది లేని నిజాయితీ పరుడిని ఎవ్వరు కూడ ఏమి చేయలేరు అనేది గుర్తుంచుకుంటే మంచిది! ఎన్నికల్లో గెలువడానికి మనుషుల మధ్యన కులం, మతం సృష్టించే వారికి గుణపాఠాలు చెప్పే సమయం ఆసన్నం అయ్యింది! ప్రస్తుతం దేశంలో అదే సమయం కొనసాగుతున్నది! అబద్దాలకు తావు లేని, మోసం, దగా లేని రాజకీయాలు కావాలి! నీతి, నిజాయితీ గల నేతలు రావాలి! అవుట్ డేటెడ్, ఏజ్డ్ నేతలకు స్వస్తి చెప్పాలి! అందుకు బుద్ధి జీవులు సిద్ధం కావాలి.

## నటనాభిషేకం

మందు వాసనే తెలీని పచ్చితాగుబోతు
దైవభక్తిలో లీనమైన నాస్తికుడు
అమ్మాయిల వెంటబడే శ్రీరామచంద్రుడు
అమరప్రేమలో మునిగిన తెల్లపంచకట్టు
ఇదంతా నటన!
ప్రేక్షకుల్ని మంత్రముగ్దుల్ని చేసే హావభావ
ప్రకటితంతో నిజమే అని భ్రమించేలా
తెరపై మాట్లాడే శరీర భాష!
బ్రతుకు తెరువే శిష్యుణ్ణి గురువుగా మార్చింది
గొప్పవాళ్ళతో సావాసయోగం చెరిగిపోని
పరిమళాలద్ది తన అభినయ శిల్పాన్ని తానే
దిద్దుకుని నటనకే సామ్రాట్టయ్యేలా చేసింది!
తనదైన మేనరిజంతో తెలుగు తెరపై
చిరకీర్తితో నటనకు చిరునామాగా నిల్చి
ప్రియురాలి కళ్లల్లోకి చూసి పరవశించేడు
అన్నగా, భర్తగా పాత్రల పరకాయ ప్రవేశంతో
సాంఘికాభినయ చక్రవర్తి అయ్యేడు
అజరామర చిత్రాల్లో అసమాన నటనతో
ప్రేక్షకుల్ని ఊర్గూతలూగించి నందమూరి
నటదురంధరునికి సమఉజ్జీగా నిలిచేడు
నటులపై గౌరవం పెరిగేలా జీవించి నటనలో
జీవించి తెలుగు తెరపై సువర్ణాధ్యాయం
లిఖించిన నటశిఖరం అక్కినేని నాగేశ్వరరావు!
**( అక్కినేని జయంతి)**

**భీమవరపు పురుషోత్తమ్**

## ఏచూరి ఇచ్చిన లాల్ నీల్ మైత్రి నినాదమే నాకు స్ఫూర్తి

సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్ ఏచూరి 2024 సెప్టెంబర్ 12 న అమరుడయ్యాడు. ఆయన లేని లోటు భారత వామపక్ష ఉద్యమానికి ముఖ్యంగా బహుజన సమాజానికి తీవ్రమైన నష్టం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రముఖ మేధావులు మాట్లాడిన తీరు ఏచూరి నిబద్ధతను తెలియజేస్తాయి. కొంతకాలం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఉండడంవల్ల నాకు కామ్రేడ్ సీతారాం ఏచూరితో పరిచయం ఉంది. రాష్ట్ర కమిటీలలో, వివిధ సభలు, సమావేశాలలోఅందరిని ఆకట్టుకుని ఆలోచించేటట్లు నూతన ఉత్తేజాన్ని రేకెత్తించే విధంగా ఆయన మాట్లాడేవారు. భారతదేశంలో వామపక్ష పార్టీలు శ్రామిక రాజ్యం కోసం గత వంద సంవత్సరాలకు పైగా పార్లమెంటు, పార్ల మెంటేతర ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కానీ ఫలితం కనిపించడం లేదు. పైగా రోజు రోజుకు మరింత బలహీనపడి పోతున్నారు. పేద ప్రజల కోసం అనేక పోరాటాలు, త్యాగాలు చేసిన వామపక్ష పార్టీలకు పీడిత తాడిత ప్రజలు దూరమయ్యారు. విప్లవోద్యమంలో ఉండవలసిన బహుజనులు దోపిడి పాలక వర్గాలకు దగ్గర య్యారు. పాలకవర్గాలు ముఖ్యంగా మనువాదులు ప్రజల మధ్య కులమత అంతరాలను పెంచి పోషించటం, వాటి మధ్య నిరంతర ఘర్షణలు సృష్టించటం, ఆ పేర్లతో తమ ఓటు బ్యాంకును గ్యారెంటీ చెసుకున్నారు. అంతేకాదు మూఢ ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్ల పేరుతోప్రజలను మరింత అధ్వాన్న స్థితికి దిగజారుస్తున్నారు.

భారతదేశంలో వేల సంవత్సరాలుగా కులమత వివక్షతలు, విద్వేషాలకు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా బుద్ధుడు నుండి పూలే, అంబేద్కర్ వరకు అనేకమంది బహుజన ఉద్యమకారులు, మేధావులు, తమదైన పద్ధతులలో పోరాటాలు చేశారు.కానీ సంస్కరణ వాద, అభ్యుదయ, లౌకిక, ప్రజాతంత్ర శక్తుల ఎడల సరైన వైఖరిని తీసుకోలేక పోయారని వివిధ కమ్యూనిస్టు పార్టీలు తమ తమ రాజకీయ తీర్మానాలలో పేర్కొన్నారు. ఒకవైపు సామ్రాజ్యవాద బహుళ జాతి కార్పొరేట్ శక్తుల విధానాలు మరొకవైపు మనువాద ప్రమాదం రోజురోజుకు ముంచుకొస్తుంది. వామపక్ష వ్యతిరేకులు దోపిడి వర్గాలు ఐక్య మవుతున్నాయి. కానీ వామపక్ష పార్టీల మధ్య ఐక్యత, విలీనం మాట అటుంచి చీలికల నుండి కాపాడుకోలేకపోతున్నారు. ఎక్కువ మంది మిత్రులను కూడగట్టుకునే కంటే (ఇంక్లూజివ్ పాలిటిక్స్), ప్రతి చిన్న కారణంపై అనేకమంది మిత్రులను దూరం చేసుకుంటున్నారు. (ఎక్స్ క్లూజివ్ పాలిటిక్స్) చిన్న చిన్న కారణాలతో తమ కొమ్మలను తామే నరుక్కొని మొద్దు బారిపోతున్నారు.

కుల వివక్షతలు, దోపిడి పీడనలు లేని రాజ్యం కోసం విప్లవం రావాలనుకునే వాడిని. అందుకోసం 1974లో సిపిఐ ఎంఎల్ పార్టీ సభ్యుడిగా చేరాను. ఆ విధానంలో ముందుకు పోలేమని భావించాం. అప్పటికే సిపిఐఎం పార్టీ భారతదేశంలో అతిపెద్ద పార్టీగా ఉంది.మూడు రాష్ట్రాలలో అధికారంలో ఉంది. దేశవ్యాప్తంగా ప్రభావం కలిగించే పోరాటాలకు కేంద్రంగా ఉంది.సామాజిక అంశాలలో సానుకూల వైఖరి కలిగి ఉండాలని 1994 లోనే నిర్ణయించింది. కుల వివక్షతలపై కెవిపిఎస్ ఏర్పాటు చేసింది. 2000లో తమ పార్టీ కార్యక్రమాన్ని తాజాపరుచుకున్నారు. కామ్రేడ్ బీవీ రాఘవులు కుల వివక్షతలపై పెద్ద ఎత్తున సైకిల్ యాత్ర చేశాడు.ఈ కారణాల రీత్యా 2004లో మేము సిపిఎం పార్టీలో చేరాము. కానీ ఈ 20 సంవత్సరాల కాలంలో అనుకున్నంతగా పార్టీ ముందుకు పోలేక పోతుంది. ఒక కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా, కార్మికుడిగా, కార్మిక నాయకునిగా నేను భావించేది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోనే శ్రామిక రాజ్యం ఏర్పడుతుంది. అందుకు కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావాలి, బహుజన పార్టీలు, వ్యక్తులు, శక్తులతో మైత్రి కావాలి. ఒక్క మాటలో చెప్పాలంటే "మార్క్స్ అంబేద్కర్ మన మార్గ దర్శులు"గా ఉండాలని ఆశిస్తున్నవాన్ని. ఈ విషయాలలో కామ్రేడ్ సీతారాం ఏచూరిని ఆదర్శంగా స్ఫూర్తి గా భావిస్తున్నాను.

సామాజిక అంశాలపై 1994లోనే ఆయన కులం వర్గంపై సందేశాత్మక గ్రంథం రాశారు. 15–19 ఏప్రిల్ 2015లో విశాఖపట్నంలో సిపిఎం అఖిలభారత మహాసభ జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ బీచ్ లో ఏప్రిల్ 19న పెద్ద బహిరంగ సభ జరిగింది. ఈ సభలో కామ్రేడ్ సీతారామ్ ఏచూరి ఉపన్యాసం నన్ను ఎంతో ఉత్తేజపరిచింది. స్ఫూర్తినిచ్చింది. నాలోని ఆలోచనలు మరింత పదునెక్కాయి. కామ్రేడ్ ఏచూరి మాట్లాడుతూ "ఎర్రజెండా నీలి జెండా తనకు రెండు కళ్ళు రెండు కాళ్లు" అని చెప్పారు. "రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్తు లాల్ నీల్ మధ్యన ఉంటుంది. ఎర్రజెండా నీలం జెండా ఎప్పుడు కలుస్తాయో అప్పుడు దేశంలో మార్పు వచ్చే అవకాశం పెరుగుతుందని జై భీమ్ లాల్ సలాం" అని నినాదం ఇచ్చారు.తెలంగాణ సిపిఎం పార్టీ చేపట్టిన మహాజన పాదయాత్ర ముగింపు సందర్భంగా సరూర్ నగర్ స్టేడియం హైదరాబాద్ లో మార్చి 19, 2017 న బహిరంగ సభ జరిగింది. ఈ సభలో కూడా కామ్రేడ్ ఏచూరి మాట్లాడుతూ సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి కోసం జరిగిన మహాజన పాదయాత్ర అపూర్వమైనదనీ, బిఎల్ఎఫ్ ఏర్పాటు తెలంగాణలో మంచి ప్రభావాన్ని కలిగిస్తాయనీ, ఏనాటికైనా వామపక్ష, బహుజన శక్తుల మైత్రి అనివార్యమనీ చెప్పారు. మనువాద వ్యతిరేక పోరాటంలో ప్రతిపక్ష పార్టీలందరినీ కలిపి విశాల ఐక్యత ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 1996లో "యునైటెడ్ ఫ్రంట్" ఏర్పాటు, 2004లో "యూపీఏ" ఏర్పాటు, 2024లో "ఇండియా" కూటమి ఏర్పాటులో ప్రతిపక్ష పార్టీలను ఒక తాటిపై తేవడంలో ఆయన కృషి మరువలేనిది.



కమ్యూనిస్టుల ఐక్యత విషయంలో కూడా ఏచూరి తీవ్ర ప్రయత్నాలు చేశారు. భారతదేశ వామపక్షాలు ఐక్యంగా పోతున్నాయి. కానీ నేపాల్‌లోని వివిధ కమ్యూనిస్టు గ్రూపులను చర్చలు జరిపి వారందరినీ ఒక తాటిపైకి తెచ్చారు. కమ్యూనిస్టు పార్టీ అక్కడ అధికారంలోకి రావడానికి కారకులయ్యారు. భారత దేశంలో అతిపెద్ద వామపక్ష పార్టీ సిపిఐఎం అఖిలభారత కార్యదర్శిగా ఉన్న కామ్రేడ్ సీతారాం ఏచూరి లాల్ నీల్ మైత్రి, సామాజిక న్యాయం, నీల్ జెండా లాల్ జెండా అని మాట్లాడటం ఎంతో ముందుచూపుతో సాహసంతో కూడినది. మనువాద వ్యతిరేక పోరాటం, కమ్యూనిస్టుల ఐక్యత కొనసాగించాల్సిన అవసరం ఉంది.ఆయన గొప్ప విప్లవ మేధావి. కారణాలు ఏమైనా బిఎల్ఎఫ్ రద్దు కావడం బాధాకరం. ఇలాంటి ప్రయోగాలు ఎన్నో ఎన్నో చేయాల్సి ఉంటుంది. ఏచూరి గారి ప్రసంగాలు నాలోని లాల్ నీల్ మైత్రి ఆలోచనలకు మరింత పదును పెట్టాయి. నా ఆవేదనకు,ఆలోచనలకు ఒక మార్గానికి ఆయన స్ఫూర్తిదాతగా ఉంటారు.

**మిత్రులారా..**

శ్రామిక బహుజన రాజ్యం రావాలంటే మనువాద భావజాలాన్ని ఓడించాలి. ఏనాటికైనా వామ పక్షాలు ఐక్యం కావాలి. బహుజన శక్తులు ఐక్యం కావాలి. వామపక్ష బహుజన శక్తుల మధ్య గట్టి మైత్రి ఏర్పడాలి. పాలకవర్గాలతో కాకుండా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల తో ఫ్రంట్ ఏర్పాటు, దీర్ఘకాల ఐక్య పోరాటాల ద్వారా రాజ్యాధికారంలోకి రాగలుగుతాం.

లాల్ నీల్ మైత్రి నేటి చారిత్రక అవసరం!
మార్క్స్ అంబేద్కర్లు మన మార్గదర్శులు!!
మనువాదాన్నిప్రత్యన్మాయ సంస్కృతితో ఓడిద్దాం!

**– బొజ్జ బిక్షమయ్య**

## రాజకీయ ప్రజాస్వామ్యం అంటే ఏమిటి!

ప్రజాస్వామ్యం అనేది ప్రభుత్వ రూపంగా నిర్వచించబడింది, దీనిలో సర్వోన్నత అధికారాన్ని ప్రజలపై ఉంచారు ,వారు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రాతినిధ్య వ్యవస్థ ద్వారా ఉపయోగించబడతారు, సాధారణంగా కాలానుగుణ ఉచిత ఎన్నికలు ఉంటాయి. సారాంశంలో, ప్రజాస్వామ్యం అనేది ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులచే నిర్వహించబడే ప్రభుత్వ రూపం. రాజకీయ పరిస్థితుల నెరవేర్పు రాజకీయ ప్రజాస్వామ్యానికి దారి తీస్తుంది. రాజకీయ ప్రజాస్వామ్యం యొక్క పరిస్థితులను సాధించడానికి, ప్రజలలో అత్యున్నత అధికారాన్ని కల్పించే రాజ్యాంగాన్ని ,చట్టాలను ఆమోదించడం చాలా అవసరం. ప్రజాస్వామ్యం అంటే ప్రజలచే పాలన. దీన్ని చేయడానికి వివిధ మార్గాలు ఉన్నాయి.



కొత్త చట్టాలు, ఇప్పటికే ఉన్న వాటికి మార్పుల గురించి నిర్ణయించడానికి ప్రజలు దీనిని సాధారణంగా ప్రత్యక్ష ప్రజాస్వామ్యం అంటారు. ఇది చిన్న దేశాలలో లేదా బహుశా పట్టణాలలో తప్ప ఎప్పుడూ ఉపయోగించబడదు. ఆధునిక జనాభా సాధారణంగా దీన్ని చేయడానికి చాలా పెద్దది. ప్రజలు తమ నాయకులను ఎన్నుకుంటారు. ఈ నాయకులు చట్టాలపై నిర్ణయాలు తీసుకుంటారు. దీన్నే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అంటారు. ఎన్నికలు నిర్దిష్ట సమయం తర్వాత లేదా ఒక నాయకుడు మరణించినప్పుడు నిర్వహించబడతాయి. కొన్నిసార్లు వ్యక్తులు కొత్త చట్టాలను లేదా ఇప్పటికే ఉన్న చట్టాలకు మార్పులను సూచించవచ్చు. సాధారణంగా, ఇది ప్రజాభిప్రాయ సేకరణ, ఓటు ఉపయోగించి చేయబడుతుంది. కొన్నిసార్లు, యాదృచ్ఛికంగా ఎక్కువ లేదా తక్కువ నిర్ణయాలు తీసుకోవడానికి వ్యక్తులు ఎంపిక చేయబడతారు. ఉదాహరణకు, విచారణ కోసం జ్యూరీని ఎంచుకున్నప్పుడు. ఐరోపాలో, జ్యూరీతో విచారణలు సాధారణంగా తీవ్రమైన నేరాలకు ఉపయోగించబడతాయి.ఒక వ్యక్తికి మాత్రమే ఎక్కువ అధికారం ఉన్న ప్రభుత్వ రకాన్ని నియంతృత్వం అంటారు. ప్రజాస్వామ్యం నియంతృత్వానికి వ్యతిరేకం. నియంతృత్వాలు తరచుగా భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా పనిచేస్తాయి కాబట్టి ప్రజలు నియంత గురించి చెడుగా మాట్లాడలేరు లేదా మరొకరిని భర్తీ చేయలేరు. ఎకనామిస్ట్ పత్రిక ప్రచురించిన డెమోక్రసీ ఇండెక్స్ సమాచారం ముఖ్యమైన మూలం. సాంప్రదాయ ఏథెన్స్‌లో గ్రీకులు చాలా కాలం క్రితం ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేశారు. అక్కడ, పౌరులు (బానిసలు, స్త్రీలు, విదేశీయులు , పిల్లలు కాదు) అందరూ ఒక ప్రాంతంలో సమావేశమయ్యారు. ఎలాంటి చట్టాలు కావాలో అసెంబ్లీలో మాట్లాడి వాటిపై ఓట్లు వేస్తారు. కౌన్సిల్ చట్టాలను సూచిస్తుంది. అసెంబ్లీలో పౌరులందరినీ అనుమతించారు. కౌన్సిల్ డ్రాలు (లాటరీ) ద్వారా ఎంపిక చేయబడింది. కౌన్సిల్‌లో పాల్గొనేవారు ప్రతి సంవత్సరం మారతారు . కౌన్సిల్‌లోని వ్యక్తుల సంఖ్య గరిష్టంగా 500 మంది ఉన్నారు. కొన్ని కార్యాలయాలకు, ఏథీనియన్ పౌరులు తమ అభిమాన అభ్యర్థి పేరును రాయి లేదా చెక్క ముక్కపై రాయడం ద్వారా నాయకుడిని ఎన్నుకుంటారు. ఎక్కువ ఓట్లు సాధించిన వ్యక్తి నాయకుడయ్యాడు.

**(తరువాయి భాగం రేపటి సంచికలో..)**

## తెలంగాణ ఉద్యమ గళం సాయిచందు జీవితం



తెలంగాణ ఉద్యమంలో తన ప్రతిభావంతమైన గొంతుతో ప్రజల హృదయాలను దోచిన ఓ మహనీయుడు సాయి చందు. తెలంగాణ నేల కోసం పాడిన యోధుడు, తన పాటతో ఉద్యమానికి జ్వాలను రగిలించిన మహనీయుడు. తన పాట ద్వారా ఎన్నో హృదయాలను కదిలించారు. సాయి చందు పాడిన పాటలు తెలంగాణ ప్రజల ఆత్మగా మారి ఉద్యమాన్ని మరింత బలపరిచాయి. గిరిజన గూడెం నుండి, నగర వీధుల వరకు ప్రతి మనసును తాకింది. తెలంగాణ పోరాట జ్వాలలను రేకెత్తింది. తెలంగాణ ప్రజలకు ప్రేరణ నిచ్చింది. తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసింది. విప్లవ గీతాలతో ఉద్యమాన్ని నడిపించి, కళాకారుడిగా, ఉద్యమకారుడిగా, జీవితాంతం పోరాడి, తెలంగాణ చరిత్రలో తన పేరును స్థిరస్థాయిగా పాటలతో తనకు తానే చిక్కుకున్న అభ్యుదయ అక్షర శిల్పి. సాయి చందు తన చిన్ననాటి నుండే సంగీతం పట్ల మక్కువ చూపారు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఆయన, తెలంగాణ సంస్కృతి, జానపద కళలను తనలో ఇముడ్చుకుని. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తరువాత, తన పాటల ద్వారా ఉద్యమానికి తన వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు.సాయి చందు పాటలు ఉద్యమకారులకు ఒక ప్రేరణగా మారాయి. ఆయన పాటలు తెలంగాణ ప్రజల ఆవేదనను, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ఉండేవి. ఆయన పాటలు ఉద్యమ కార్యకర్తలను ఉత్సాహపరిచి, వారిలో నూతన ఉత్సాహాన్ని నింపేవి. సాయి చందు పాటలు తెలంగాణ ఉద్యమం యొక్క గళంగా మారాయి. సాయి చందు 1984 సంవత్సరం సెప్టెంబర్ 20వ తేదీన తెలంగాణ రాష్ట్రానికి చెందిన వనపర్తి జిల్లాలోని అమరచింతలో వెంకటరాములు మణెమ్మ దంపతులకు జన్మించారు. హైదరా బాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ తెలుగు పట్టభద్రులై తెలంగాణ ఉద్యమం వైపు అడుగులు వేశారు. అణగారిన వర్గాల ప్రజలపై జరుగుతున్న అన్యాయాలను అంటగడుతూ, ఐదు దశాబ్దాల కాలంగా తెలంగాణ ప్రజల ఆవేదనను ఆక్రోషనను పాటల రూపంలో ప్రతిధ్వనింపచేశారు. "రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా రక్త బంధం విలువ నీకు తెలియదురా"అంటూ తెలంగాణ ఉద్యమంలో కొడుకులను కోల్పోయిన తల్లుల బాధలను వివరించే పాట అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ హృదయాన్ని సైతం కరిగించింది అంటే ఏ స్థాయిలో పాటపై ఉద్యమంపై ప్రాణం పెట్టాడు అర్థం అవుతుంది. రైతుల కష్టాల గురించి, మమతల కోవెల మణిదీపం అమ్మ గురించి, నీ మనసు ఎంత మంచిదో నాన్న అంటూ సాయి పాడిన ప్రతి పాట తెలంగాణ ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచి ఉంటుంది.కేసీఆర్ కోసం సాయి చంద్ ప్రాణం పెట్టి పాడిన పాట. ఈ పాట తెలంగాణ ఉద్యమంలో ఎంతో ప్రాచుర్యం పొందింది.నర్సాపూర్ సభలో దుమ్ము లేపిన సాయిచంద్ పాట. ఈ పాట కూడా తెలంగాణ ఉద్యమంలో ఎంతో ప్రాచుర్యం పొందింది.సాయి చందు తన పాటల ద్వారా రాజకీయంగా చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితికి మద్దతునిచ్చారు. 2014, 2018 తెలంగాణలో జరిగిన ఎన్నికలలో సాయి చందు తన పాటల ద్వారా ప్రజలలో చైతన్యం రగిలించి టి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలోకి రావటానికి తనదైన కృషి చేశారు. తను ప్రత్యక్ష రాజకీయ పదవులు ఏవి అందిపుచ్చుకోనప్పటికీ తన పాట తన ప్రయాణం మాత్రం ఎప్పుడు ప్రజలతోనే సాగిపోయింది. తన సాహిత్య, సామాజిక రాజకీయ సేవను గుర్తించిన టి.ఆర్.ఎస్. పార్టీ 2021 డిసెంబర్ 15న సాయి చందుకి గిడ్డంగుల కార్పొరేషన్ సంస్థ చైర్మన్ పదవి బాధ్యతలను అప్పజెప్పింది. అప్పటినుంచి తన చివరి శ్వాస విడిచేంతవరకు అంటే 2023 జూన్ 29 వరకు కూడా నీతి నిజాయితీలతో తన ధర్మాన్ని నిర్వర్తించారు. తను రాజకీయ పదవుల కంటే కూడా ఉద్యమపాటకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. సాయి చందు పాటతో పాటు తను ప్రాణానికి ప్రాణంగా ప్రేమించి వివాహం చేసుకున్న "వేదరజిని"తో సాయిచంద్ జీవిత ప్రయాణం ఒక మైలురాయి. వారిద్దరి బంధం అనిర్వచనియం. సాయి చందు లేని లోటు వారి కుటుంబానికే కాదు తెలంగాణ సమాజానికి కూడా తీరని లోటు సాయిచంద్ ఆశించిన తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని కోరుకుంటూ, తెలంగాణ మట్టి పదాలలో నుంచి పుట్టిన అతి సామాన్యమైన బిడ్డ తెలంగాణ యాస గోసని తన గొంతులో దాచుకుని అవే ఆయుధాలుగా చేసుకొని తెలంగాణ పోరు బాటలో పాటలతో ప్రయాణం కొనసాగించిన, సాయిచందు తెలంగాణ ఉద్యమంలో ఒక ముఖ్యమైన వ్యక్తి. తన పాటల ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఒక ప్రత్యేకమైన స్వరం ఇచ్చారు. ఆయన జీవితం ప్రతి తెలంగాణ వాసికి స్ఫూర్తిదాయకం.

**పూసపాటి వేదాద్రి**
**కవి సాహితీ విశ్లేషకులు**
**9912197694**

# అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- షాద్ నగర్, కొత్తూరులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.శశాంక
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ
- అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ శశాంక ప్రశంస



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**
షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని మరో రెండు నెలల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, షాద్ నగర్ మున్సిపాలిటీలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహ సముదాయాలను స్వయంగా పరిశీలించి స్థానిక ఆర్డిఓ వెంకట మాధవరావు తదితర శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఆయా ఇళ్లలో విద్యు విద్యుత్తు, మంచినీరు, ఇతర మౌలిక సదుపాయాల రూపకల్పనకు సంబంధించి వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ను కోరారు. అర్హులైన లబ్ధిదారులను పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేసి వారికి అందజేస్తామని భరోసా ఇచ్చారు. అధికారులు ఈ అంశంలో కసరత్తు మొదలు పెట్టాలని అసంపూర్తిగా ఉన్న కొన్ని ఇండ్లలో పనులు చేపట్టాలని సూచించారు. మరో రెండు నెలలు ఈ ప్రక్రియ పూర్తవుతుందని సూచన ప్రాయంగా వెల్లడించారు.షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అభినందనీయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అభినందించారు. షాద్నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ విషయంలో చాలా సందర్భాల్లో తనకు విజ్ఞాపనలు చేయడం జరిగిందని ఈ అంశంలో అర్హులకు ఇండ్లను కేటాయించే విధంగా ఎన్నో సందర్భాల్లో తనతో చర్చించారని తాను కూడా సంబంధిత అధికారులతో చర్చ చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసి అక్కడ ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించే విధంగా అధికారులు వెంటనే చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డిఓ వెంకట మాధవరావుతో పాటు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, ఆర్డిఓ వెంకట మాధవరావు, తాసిల్దార్ పార్థసారథి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పి. వెంకటరామిరెడ్డి, కొంకల్ల చెన్నయ్య, పి.రఘు, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరు బస్వం,సుదర్శన్ గౌడ్,మహమ్మద్ ఇబ్రహీం, సయ్యద్ ఖదీర్, సీతారాం, సుదర్శన్ గౌడ్, కొమ్ము కృష్ణ, ముబారక్ అలీ ఖాన్,జగదీశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

## సెకార్బిట్‌తో సెల్‌విన్ అవగాహన ఒప్పందం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :**
బ్లాక్ చైన్ ఆధారిత టోకెనైజేషన్ ప్లాట్ ఫాంను అభివృద్ధి చేయడానికి సెల్‌విన్ ట్రేడర్స్ లిమిటెడ్, యూఏఈ లోని సెకార్బిట్ ఎఫ్ జెడ్ సీఓ 2 మిలియన్ డాలర్ల ప్రాజెక్టు కోసం అవగాహన ఒప్పందం కుదుర్చు కున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. మంగళ వారం వారు మాట్లాడుతూ ఈ ప్లాట్ ఫాం ఈక్విటీలు, బాండ్లు, వాస్తవ ప్రపంచ ఆస్తుల టోకెనైజేష న్‌కు అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రస్తుత ఆర్థిక, బ్లాక్‌చెయిన్ వ్యవస్థలతో నిరంతరాయ ఇంటిగ్రేషన్, భద్రత, ఎదుగుదలపై ప్రధానంగా దృష్టి సారి స్తుందన్నారు. సెల్‌విన్ ట్రేడర్స్ లిమిటెడ్ వచ్చే 24 నెలల్లో సమగ్ర బ్లాక్ చెయిన్ ఆధారిత టోకెనైజేషన్ ప్లాట్ ఫాం అభివృద్ధిని చేపట్టనుందని, ఈ ఆర్డర్ ను సెకార్బిట్ ఎఫ్ జెడ్ సీఓ అందుకుందన్నారు. షేర్ హోల్డర్లు, రెగ్యులేటరీ ఆమోదం ఆధారంగా బోనస్ షేర్లను జారీ చేయడం, స్టాక్ విభజనను ఆమోదించడానికి కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఈనెల 25న సమావేశం కానుందన్నారు.



## జర్నలిస్టుల కాలనీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా..!

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**
నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్టుల కాలనీని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం కాలనీకి చెందిన జర్నలిస్టులు పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివేకానంద ను కలిసి కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి జర్నలిస్టు కాలనీలో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజులలో కాలనీలో కమ్యూనిటీ హాల్‌తో పాటు చిల్డ్రన్స్ పార్క్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆస్కానీ మారుతి సాగర్, లాలయ్య, దేవేందర్, కృష్ణారావు, మారుతి కుమార్, గోవిందరావు, గణేష్, రమేష్, శ్రీనివాసరావు, జగదీష్ గుప్తా, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## టాలీ ప్రైమ్ 5.0ని విడుదల చేసిన టాలీ

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :**



భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎంఎస్ఎంఈ రంగం సాధికారత కోసం చేస్తున్న నిరంతర కృషితో టాలీ కనెక్ట్ చేయబడిన సేవల సూట్‌ను మరింత మెరుగుపరుస్తూ, టాలీ సొల్యూషన్స్ ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా సరికొత్త టాలీ ప్రైమ్ 5.0ని విడుదల చేసినట్లు వెల్లడించింది. వ్యాపార నిర్వహణ సాఫ్ట్‌వేర్‌ను అందించే ప్రముఖ సాంకేతిక సంస్థ, టాలీ ఇప్పుడు ఏపిఐ-ఆధారిత పన్ను ఫైలింగ్‌తో కనెక్ట్ చేయబడిన సేవల్లో కొత్త నమూనాను తీసుకువస్తుంది. భారత దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా మిడ్-మాస్ సెగ్మెంట్ కోసం వ్యాపార కార్యకలాపాలను మెరుగు పరచాలనే కంపెనీ లక్ష్యంకు అనుగుణంగా ఈ ఆవిష్కరణ ఉందన్నారు. ప్రముఖ ఐటి, ఫార్మాస్యూటికల్ కేంద్రమైన హైదరాబాద్, దాని ఎంఎస్ఎంఈ రంగంలో వేగంగా విస్తరణను చూస్తోంది. నగరం ఆర్థిక వృద్ధికి గణనీయంగా తోడ్పడుతోంది. వ్యాపారాల కోసం డిజిటల్ ఇంటిగ్రేషన్‌ని నడపడానికి టాలీ సొల్యూషన్స్ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ అంతటా ఎంఎస్ఎంఈలతో చురుకుగా భాగస్వామ్యం కలిగి ఉందన్నారు.



## హెచ్‌సియు డిపో ముందు కూలిన అక్రమం

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి పరిధి హెచ్‌సియు ఆర్టీసి డిపో ఎదురుగా సిగ్నల్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని తప్పుడు ధృవపత్రాలను సృష్టించి రోడ్డు పక్కన స్థలాన్ని ఆక్రమించి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న ఓ అక్రమ నిర్మాణాన్ని బుధవారం శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు, శేరిలింగంపల్లి జోనల్ జిహెచ్ఎంసి అధికారులు కలసి ఉమ్మడి కార్యాచరణతో తొలగించడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు గచ్చిబౌలి మెయిన్ రోడ్డు, మరోవైపు మసీదు బండకు వెళ్లే ప్రధాన రహదారి కావడం, సరిగ్గా మలుపు వద్దనే పెద్ద మొత్తంలో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న సదరు వ్యక్తి దానిపై తప్పుడు ధృవపత్రాలను సృష్టించి అక్కడ ఒక చిన్న నిర్మాణాన్ని ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తుండడంతోపాటు ఇదే విషయాన్ని ఎవరైనా ప్రశ్నించినా నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ తల బిరుసుగా వ్యవహరిస్తుండడంతో వాహనదారులు, స్థానికులు సైతం ట్రాఫిక్ ఇబ్బందులను మౌనంగా భరిస్తూ వచ్చారు. గచ్చిబౌలి ప్రధాన రహదారిని ఆనుకొని ఉండడం, రోడ్డు విస్తరణలో ఎలాంటి నిర్మాణాలు ఉన్నా కూల్చడానికి ప్రభుత్వం అనుమతినిచ్చిన నేపథ్యంలో శేరిలింగంపల్లి రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు దాని నేలమట్టం చేసి రోడ్డును విస్తరించడంతో ఆ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులంతా హర్షం వ్యక్తం చేస్తూ ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం, సాయంత్రం వేళలో తీవ్ర ట్రాఫిక్ రద్దీతో సమయం వృధా కావడంతో పాటు అనవసరమైన మానసిక ఒత్తిళ్లు, ఇతరత్రా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగేదని, రోడ్డు విస్తరణ పుణ్యమా అని ట్రాఫిక్ రద్దీకి చెక్ పడినట్లేనని అందరూ భావిస్తున్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సాగర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిది, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**
తెలంగాణ సాయుధ పోరాట వీరులు కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభ ను సిపిఎం మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్ కమిటీ కార్యదర్శి జి. శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు లో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 11 సెప్టెంబర్ 1946 నుండి 21 అక్టోబర్ 1951 వరకు ఐదు సంవత్సరాల నెలరోజుల పాటు సాగింది. సుశిక్షితులైన నిజాం సేనలకు, భారత సేనలకు, జమిందారీ ప్రయివేట్ సైన్యంతో పాటు రజాకార్ల సైన్యాలకు వ్యతిరేకంగా వ్యవసాయం చేసే రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు సాగించిన చారిత్రక పోరాటం. ఈ పోరాటానికి ప్రపంచ ఖ్యాతి లభించింది. పోరాట సందర్భంగా ఉనికిలోలేని పార్టీలు, నాయకులు నేడు ఈ పోరాటాన్ని వక్రీకరిస్తూ తమ పాత్రను అందులో జోడించుకుంటున్నారు. విముక్తి, విద్రోహం, విమోచన అంటూ వక్రీకరణలు చేస్తున్నారు. ముస్లింల నుండి హిందువులు విముక్తి పొందారని కొందరు, పోరాటాన్ని విరమించడం ద్వారా విద్రోహం జరిగిందని కొందరు, బంధనాల నుండి విమోచనం పొందామని కొందరు టన్నుల కొద్దీ వక్రీకరణలు చేస్తూ, ఆత్మానందం పొందుతున్నారు. వాస్తవ పోరాట వారసులను చిన్నచూపు చూస్తున్నారు. పోరాటం ఫలితంగా నైజాం ప్రజల కోరిక



మేరకు భారతదేశంలో విలీనమైంది. జాతీయ కాంగ్రెస్ కూడా నైజాం ప్రభుత్వం కొనసాగడానికే అనుకూలంగా ఉన్నట్లు చరిత్ర చెపుతున్నది. సుశిక్షితులైన సైన్యాలతో జరిగిన పోరాటంలో ప్రజలు చేసిన పోరాటం మహత్తరమైంది. నాటి పోరాట నాయకులు తమ భూములను పేదలకు పంచి నాయకత్వం వహించారు. ఈ పోరాటాన్ని వక్రీకరించడం ద్వారా బీజేపీ తన కుటిలబుద్ధిని ప్రదర్శించుకుంటుంది. భారతదేశ చరిత్రనే మార్చాలని చేసే ప్రయత్నాల్లో ఇది ఒక భాగమే. ప్రజలు దీనికి తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, నాయకులు గణేష్, సత్యనారాయణ, సిహెచ్ వి ప్రసాద్, వెంకటాచారి, వెంకట్, శివ నారాయణ, నాగరాజు, యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, నరసింహ, జి.వి రావు, ఎమ్మెస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత కల్పించండి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**కాప్రా, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)**
జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి బుధవారం బూర్గుల రామకృష్ణారావు భవన్ లోని ప్రెస్ అకాడమీ ఛాంబర్‌లో ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత వంటి సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తాను ముందుండి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

### ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు సెప్టెంబర్ 18(జనంసాక్షి)**
ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎన్ .హెచ్ 167 జాతీయ రహదారి నిర్మాణ పనుల పై ప్రస్థావించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అంశం చిలుక వాగు ప్రక్షాళన, కాగ్న నది నుండి తాండూర్ మున్సిపల్ కు త్రాగునీరు అందించే నూతన పైప్ లైన్, చెక్ డ్యాంల నిర్మాణానికి పూర్తి స్థాయిలో ప్రణాళికలు సిద్దం చేయాలని, ఈ అంశం పై ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా ఉండటంతో త్వరగా పనులు ప్రారంభించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ అంశం పై ప్రస్తావిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహా రెడ్డి,పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి లకు అదేశించారు. విద్యాపరంగా తాండూర్ లో నిర్మాణ పనులు జరుగుతున్న నర్సింగ్ కళాశాల పనులపై ఆరా తీసి సాధ్యమైనంత త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలో గల ఇతర అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో నేషనల్ హైవే డీఈ నరేందర్, ఏఈలు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ ప్రభాకర్ రెడ్డి, డీఈ సాజీద్, ఖాజా తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**

**తాండూరు సెప్టెంబర్ 18(జనంసాక్షి)**
ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్.రవిశంకర్ తో కలిసి ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న రోగుల వార్డులు తదితర విభాగాలను పరిశలించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఉన్న సమస్యలు, ఖాళీలు, స్థంభించిన సేవల గురించి సమీక్షించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు. రోగులకు అందించే వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా జిల్లా ఆసుపత్రి పీపీ యూనిట్ విభాగంలో కొనసాగుతున్న తాండూరు నర్సింగ్ కాలేజీని కూడ సబ్ కలెక్టర్ సందర్శించి. కళాశాల నిర్వహకులతో కలిసి విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతులు, సమస్యల, వసతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తాండూరు తహసీల్దార్ తారాసింగ్, ఆసుపత్రి ఆర్ఎంఓ డా. ఆనంద్ గోపాల్ రెడ్డి. సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి మాణిక్ రావు, వైద్య అధికారులు, సిబ్బంది ఉన్నారు.



## ఇది భగవంతుని ఉత్సవం అనుకునేరు

### నెల రోజులు అయినా నీటి ఎద్దడి తీర్చని అధికారులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ఇదేదో భగవంతుని ఉత్సవానికి అభిషేకం చేసేందుకు భక్తులు జల్ది బిందెలు తీసుకెళుతున్నారని అనుకుంటే పప్పులో కాలేసినట్టే...ఇది నారాయణపేట మండలం ఊట కుంట తండా గిరిజన ప్రజల తాగునీటి కోసం పడుతున్న కష్టాలు. నారాయణపేట మండలం ఉట కుంట తాండ గిరిజన ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. రోజు వచ్చే మిషన్ భగీరథ నీళ్ళు గత నెల రోజుల నుంచి సక్రమంగా రాకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల బోర్ల దగ్గర కు తండోప తండాలుగా బైకులు తీసుకెళ్లి అక్కడ నీరు తెచ్చుకునే పరిస్థితి ఉంది. అయినా ప్రజాప్రతినిధులు కానీ, ప్రభుత్వ అధికారులు స్పందించక పోవడం విశేషం. తాగునీటి సౌకర్యం కల్పించి గిరిజనుల కష్టాలు తీర్చాలని మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్ తాండా గిరిజనులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది

**ఈటల రాజేందర్**

**మల్కాజిగిరి,సెప్టెంబర్19(జనంసాక్షి)**
పదవి ఎన్ని రోజులు ఉంది అనేది కాదు ప్రజలకు ఏం చేశాం ఎంత దగ్గరగా ఉన్నాం అనేది ముఖ్యమని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. బుధవారం సఫిల్ గూడ రైల్వే స్టేషన్ లోని నూతన భవనాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న. ప్రతిపక్షంలో ఉన్న నిధులు రావు అనే బాధ అప్పట్లో లేకుండేది. ఇక్కడి ప్రభుత్వం లెక్క కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఉంటే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను 750 కోట్లు పెట్టి ఎందుకు ఆధునీకరిస్తుందని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సున్నాలు వేశారు తప్ప ఇన్ని డబ్బులు పెట్టి ఎప్పుడు అభివృద్ధి చేయలేదు, ఒకప్పుడు రైల్వే స్టేషన్లలో పందికొక్కులు, కంపువాసన ఉండేది. ఇప్పుడు విమానాశ్రయాల లెక్క తళతళలాడుతున్నాయని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు అన్నీ పరిశీలించాను.గుండ్లపోచంపల్లిలో బ్రిడ్జ్ పనులు చివరిలో ఆగిపోయి ఉన్నాయి ఎందుకని అడిగితే.70 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు దీంతో పనులు ఆగిపోయాయని చెప్పారు.ఎవరి డబ్బు అయినా ప్రజలదే కేంద్ర డబ్బులతోనే చేయండి అని చెప్పి చేపిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు, సమన్వయం లేదని కేంద్రమంత్రి దృష్టికి తీసుకొని వెళితే వందశాతం నిధులు కేంద్రమే ఇస్తుందని హామీ ఇచ్చారు. తుర్కపల్లి, మల్కాజిగిరిలోని వాజ్ పేయి నగర్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని చెప్పాము. ఎంఎంటీఎస్ రైలు పెంపు, స్టేషన్ ఆదునీకరణ పనులు అన్నీ చేపించే భాద్యత మాదని అన్నారు. నియోజకవర్గం పరిచయం కావాలని ఐదు నెలలుగా పక్షి లెక్క తిరుగుతున్న. అయినా సరిపోవట్లే. తిరగడమే నా పని. మా తపన పదవి ఎన్నిరోజులు ఉంది అనేది కాదు. ప్రజలకు ఏం చేశాం, ఎంత దగ్గర ఉన్నాం అనేది ముఖ్యం. ఫ్లెక్సీలమీద, శిలాఫలకాల మీద పేరు కోసం ఆరాటపడే వాళ్లం కాదు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు, ఎంపీలకు తగిన గౌరవం ఇవ్వాలి. మల్కాజిగిరి చరిత్రలో మళ్ళీ ఇంత మెజారిటీ రాకపోవచ్చు. నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.



# వైద్యుల గైర్హాజరుపై మంత్రి ఆగ్రహం

- కొల్లాపూర్ ప్రభుత్వాస్పత్రిలో మంత్రి జూపల్లి ఆకస్మిక తనిఖీ
- సమయ పాలన పాటించాలని ఆదేశం
- ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 25 లక్షలు కేటాయిస్తాం



**కొల్లాపూర్ సెప్టెంబర్18 (జనంసాక్షి):**
కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా దవాఖానలో సూపరిస్టెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి జూపల్లి, వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి (డిఎంహెచ్ఓ) డాక్టర్ స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### వైద్యసేవలపై మంత్రి ఆరా

ఈ సందర్భంగా పలువురు పేషెంట్లతో మంత్రి జూపల్లి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరియైన సమయానికి రావటం లేదని, తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ.. రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు.

### పలు విభాగాలను పరిశీలించిన మంత్రి

అనంతరం దవాఖానలోని పలు విభాగాలను పరిశీలించారు. దవాఖానకు వస్తున్న పేషెంట్లు వివిధ విభాగాలను తెలిగ్గా గుర్తించేలా సైన్‌బోర్డులు పెట్టాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలో ఆసుపత్రి అభివృద్ధిపై కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# విద్యార్థుల సామర్థ్యం పెంచాలి

### కలెక్టర్‌జి సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
విద్యార్థుల విద్య సామర్థ్యాలు సాధించే విధంగా కృషి చేయాలనీ నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లాలో విద్యార్థుల యొక్క సామర్థ్యం పెంచే విధంగా కృషి చేయాలని బుధవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సెక్టోరల్ అధికారులు ,మండలం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల నోడల అధికారి యొక్క విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు మండలంలో తమ విధులు చాలా ముఖ్యమైనగా పేర్కొన్నారు పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లతో మమేకమై మండలంలోని ప్రతి వారము కచ్చితంగా రెండు పాఠశాలలను సందర్శించి తరగతి వారీగా పూర్తిస్థాయిలో విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పెంచే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఎస్ఏ 1 పరీక్షలకు సిద్ధం చేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. కాంప్లెక్స్ సమావేశాలను గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు ఏ పాఠశాలలో నైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. మండల నోడల్ అధికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాఠశాలను సందర్శించిన తర్వాత కచ్చితంగా తెలంగాణ ఎడ్యుకేషన్ యాప్‌లో వివరాలను అప్లోడ్ చేయాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు శ్రీనివాస్ రాజేంద్రకుమార్ ఇన్చార్జ్ ఏ ఎం ఓ రామచంద్ర చారి జిల్లా మండల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో అప్పుల కుప్పగా తెలంగాణ

### శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





**కొల్చారం (జనం సాక్షి)**
పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊపులో కూరుకుపోయిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసని తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం రంగంపేటలోని మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి చతుర్మాస దీక్ష విరమణ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమా లకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు జగదీశ్వర్ రెడ్డి లు పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పీకర్కు ఏడుపాయల వన దుర్గ మాత సంస్కృత విద్వాంసుడు మలినాథ సూరి ,మెదక్ ఖిల్లా చిత్రాలతో కూడిన జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆశ్రమంలోని గురుపాదుకల వద్ద స్పీకర్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ్రమంలో మాధవానంద స్వామి దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. మాధవంద స్వామి స్పీకర్‌కు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ మీడియాతో మాట్లాడారు తెలంగాణ ప్రాంతంలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం యజ్ఞ యాగాలు నిర్వహిస్తూ శిథిల ఆలయాలను పునరుద్ధరిస్తూ నిర్విరామంగా మాధవానంద సరస్వతి స్వామి ధర్మ పరిరక్షణ కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. స్వామిని దర్శించుకోవడం రెండవసారి అని గతంలో ఒకసారి తొగుట ఆశ్రమంలో స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. శివరాత్రి పర్వదినం మరుసటి రోజు సెలవుగా ప్రకటించాలని స్వామి కోరినట్లు ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి శివరాత్రి మరుసటి రోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించేలా చూడనట్లు తెలిపారు. బి ఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసని రాష్ట్రం అప్పుల ఊబి నుండి బయటపడి కాంగ్రెస్ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలయ్యేలా ముఖ్యమంత్రి కి ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు నాగరాజ్ పంతులు బండి సుజాత రమేష్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ప్రభు లింగం కొల్చారం తహసిల్దార్ గౌస్ మియా, ఆర్ ఐ ప్రభాకర్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**బాలానగర్ సెప్టెంబర్ 18 (జనం సాక్షి)**
ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి డాక్టర్లను ఆదేశించారు . బుధవారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని వార్డులను, ఓపి ని పరిశీలించారు. ఆస్పత్రిలో డాక్టర్లు ,సిబ్బంది హాజరును ఆమె పరిశీలించారు. ఓపి ఎలా ఉందని? ఆస్పత్రి ద్వారా సేవలు ఎలా అందిస్తున్నారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మితను ప్రశ్నించారు. ఈనెల ఎన్ని ప్రసవాలు జరిగాయని? గత నెల ఎన్ని కాన్పులు జరిగాయని అడగగా! ఈ నెలలో 4),గత నెల (11) ప్రసవాలు జరిగినట్లు డాక్టర్ తెలిపారు. ఫీవర్ కేసుల గురించి అడగగా, ఈ నెలలో ఒక డెంగ్యూ కేసు మాత్రం నమోదయిందని, ఎలాంటి చికెన్ గునీయ కేసులు రాలేదని ,జ్వరం కేసులు సైతం లేవని బదులిచ్చారు. ఈ నెలలో ప్రసవం అయ్యే కేసుల పరీక్షలపై ఆరా తీయగా,(39)ఈ డి డి కేసులు ఉన్నాయని డాక్టర్ బదులిచ్చారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాల్సిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం లో ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు బోధిస్తుండగా, పాఠశాలకు ఎక్కడినుండి వస్తున్నారని? భోజనం ఎలా ఉందని? అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు టీచర్ల ద్వారా కెరీర్ గైడెన్స్ తీసుకోవాలని, బాగా చదువుకోవాలని చెప్పారు. వచ్చే పదవ తరగతి ఫలితాలలో మంచి జిపిఎ సాధించాలని ఆమె అన్నారు. తెలుగు మీడియం 10వ తరగతి విద్యార్థులగదిలోకి వెళ్లి ఉపాధ్యాయుడు ఉపవాచకం లో రామాయణం పాఠం చెప్పుండగా, రామాయణం కు సంబంధించిన ప్రశ్నలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అక్షయ పాత్ర ద్వారా భోజనం సరఫరా చేస్తుండగా, విద్యార్థులకు మంచి కూరగాయలు అందించేలా చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్ సయ్యాబా సుల్తానాను ఆదేశించారు. ఎప్పటికప్పుడు పేరెంట్స్ కమిటీ మీటింగ్‌ను నిర్వహించాలని, ప్రతినెల క్రమం తప్పకుండా మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బందితో ధరణి, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని, త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వీఆర్వోలకు ఇది వరకే గ్రామాలు కేటాయించడం జరిగిందని, కేటాయించిన గ్రామాల వారిగా వీఆర్వోలు గ్రామాలకు వెళ్లి వివిధ అంశాలపై నివేదిక సమర్పించేలా చూడాలని తహసిల్దారును ఆదేశించారు.

# ఆదర్శంగా జిల్లా అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 18( జనం సాక్షి ):**
నాణ్యమైన పోషకాహారం... ఉత్తమ విద్యా బోధన క్రమశిక్షణకు ప్రతిరూపాలు మెదక్ జిల్లా అంగన్వాడి సెంటర్స్, ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఎంకేపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్ పరిశీలించిన అనంతరం గ్రామ పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో ఉత్తమ విద్యా బోధన అందుతుందని అంగనవాడి పిల్లల సామర్థ్యాలు స్వయంగా పరిశీలించడం జరిగిందని ఉత్తమ విద్యాబోధన అందించిన అంగన్వాడి టీచర్ ను, ఆయాను సన్మానించి అభినందించడం జరిగిందని చెప్పారు. అంగన్‌వాడీలో చదువుకునే పిల్లలకు అత్యుత్తమ బోధనతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ. ప్రభుత్వ పాఠశాలలు విద్యా ప్రమాణాలు మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో పరిటిస్తూ గ్రామాల సచ్చతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పరిసరాల పరిశు భ్రత ప్రతి ఒక్కరు బాధ్యత ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాలి

- 28న ఓటర్ల తుది జాబితా
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్18 (జనంసాక్షి):**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 13 న ప్రచురించబడిన ముసాయిదా ఓటరు జాబితాలపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు సమర్పించ వచ్చని జిల్లా ఎన్నికల అధారిటీ, జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సంపూర్ణ సహకారం అందజేయాలని, ఓటరు జాబితా రూపకల్పనపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కోరారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి గ్రామీణ ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా రూపకల్పనకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 464 గ్రామ పంచాయతీల పరిధిలోని 4138 వార్డుల్లో మొత్తం 6 లక్షల 45 వేల 459 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేశామన్నారు. అట్టి అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 26 లోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. తుది ఫోటో ఎలెక్టోరల్ జాబితాను ఈ నెల 28 న ఆయా గ్రామ పంచాయతీ, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాల్లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత జాబితా సాఫ్ట్ కాపీ లను రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో గల అభ్యంతరాలు, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను సెప్టెంబర్ 21 లోపు సంబంధిత మండలాల ఎంపీడీఓలకు లిఖిత పూర్వకంగా సమర్పించాలని, సెప్టెంబర్ 26 లోపు అభ్యంతరాలను పరిష్కరించి, సెప్టెంబర్ 28న తుది ఫోటో ఎలెక్టోరల్ జాబితాను విడుదల చేస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు గ్రామస్థాయిలో నూతన ఓటర్ జాబితా రూపకల్పనలో పలు సందేహాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రామ్ మోహన్ రావు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**ఖిల్లా ఘనాపురం 18 (జనం సాక్షి)**
ఖిల్లా ఘనాపురం మండల కేంద్రంలోని వనపర్తి నుంచి ఖిల్లా ఘణపురం వెళ్లే ప్రధాన రహదారి సోలిపురం నుంచి ఘణపురం మండల కేంద్రం వరకు 10 కిలోమీటర్ల మేర రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ నిధులు 6కోట్ల 60 లక్షల రూపాయలతో చేపట్టానున్న బీటి రోడ్డు నిర్మాణం పనులకు బుధవారం వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి శిలాఫలకం శకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అననంతరం శాసన సభ్యులు మేఘా రెడ్డి మాట్లుడుతూ పూర్తి శిధిలావస్థగా మారిన రోడ్డుపై ప్రయాణించేందుకు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ రోడ్డు నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో వనపర్తి మహబూబ్నగర్ వెళ్లే ప్రధాన రహదారి సమస్యలు తీరుతాయని ప్రయాణికుల ఇబ్బందులు తోలుగుతాయి అని అన్నారు. కార్యక్రమంలో రోడ్ల భవనాల శాఖ అధికారులు ఖిల్లా ఘనపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, సింగల్ విండో వైస్ చర్మన్ క్యామ రాజు, రవి నాయక్, మాజీ ఎంపిపి క్యామ వెంకటయ్య, శ్యామ్ సుందర్, నాగేశ్వర్, ఆగరం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# రవీందర్ సేవలు ఎనలేనివి

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 18(జనంసాక్షి)**
కానిస్టేబుల్ రవీందర్ మరణం తనను కలిచివేసిందని జిల్లా ఎస్పీ రూపేష్ పేర్కొన్నారు. రవీందర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అంత్యక్రియల నిమిత్తం జిల్లా పోలీసు శాఖ తరపున 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1998లో పోలీసు శాఖలో నియామకమై జిల్లా పోలీసు శాఖకు ఎనలేని సేవలను అందించారని, రవీందర్ మరణం వారి కుటుంబానికే కాకుండా జిల్లా పోలీసు శాఖకు తీరని లోటు అన్నారు. రవీందర్, పి.సి. 1861, పుల్కల్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం యశోద ఆసుపత్రి, హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరణించడం జరిగిందన్నారు. కానిస్టేబుల్ రవీందర్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోలీస్ శాఖ తరపున అతని కుటుంబానికి రావలసిన అన్ని బెనిఫిట్స్ సకాలంలో అందే విధంగా చూస్తామని, పోలీస్ శాఖ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీవెంబడి పుల్కల్ ఎస్ఐ క్రాంతి, పోలీసు సంఘం ప్రసిడెంట్ దుర్గా రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొని, తక్షణ సహాయంగా రూ.20వేలు రవీందర్ కుటుంబానికి అందచేశారు.

# బీసీ కులగణనతో స్థానిక ఎన్నికలకు బ్రేక్..!

### జాప్యం అధికమైతే నష్టమంటున్న కాంగ్రెస్ క్యాడర్




**వనపర్తి,సెప్టెంబర్18(జనంసాక్షి):**
ముల్లు మీద అరటాకు పడినా...అరటాకు మీద ముల్లు పడినా ... అరటాకుకే ప్రమాదం అన్నట్లుంది తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పరిస్థితి .మూడంచెల వ్యవస్థతో కొనసాగుతున్న పంచాయతి రాజ్ విధానంలో గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ లకు పాలకవర్గాలు లేకుంటే కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి నిధులు మంజూరీ చేయదు. ఈ ఏడాది ఫిబ్రవరి 2వ తేదీన ముగిసిన గ్రామ పంచాయతీల పాలక వర్గాలలను వచ్చే ఫిబ్రవరి నాటికైనా కొత్తగా ఎన్నుకుంటారో లేదో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి మూడు నెలల్లోగా బీసీ కులగణన చేసి రిపోర్టు ఇవ్వాలని హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది దీంతో హడావిడిగా కులగణన ప్రక్రియ చేస్తే పూర్తి స్థాయిలో వివరాలు సేకరించకపోతే తిరిగి కోర్టు కుండా ఏవైనా మళ్ళీ ఏవైనా అభ్యంతరాలు వ్యక్తం అవుతాయేమో అన్న భయంలో ప్రభుత్వం తో ఉందనే చర్చ కొనసాగుతున్నది. బాన్సువాడ(నసురుల్లాబాద్) గత కొన్ని రోజుల నుంచి పల్లెల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల వాతావరణం నెలకొంది. ఇప్పటి నుంచి నేతలు పైరవీలు పొదలుపెట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్న గ్రామ పంచాయతీలను ఏర్పాటు చెసింది. కానీ నిధులు ఇవ్వడం మరచిపోయింది. దీనితో పారిశుధ్య కార్మికులకు వేతనాలు లేక పంచాయతీల్లో పడకేసింది. దీనితో ప్రజలు ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా లో 526 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్, బాన్సువాడ, బీర్కూర్ మండలాల్లో 48 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గ్రామ పంచాయతీల వరకు నిధుల కొరత తో రోజు జరగవలసిన పనులకు ఆటంకం ఏర్పడుతుంది. కాంగ్రెస్ పార్టీకి గ్రామ స్థాయిలో పట్టు లేదని ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించడానికి ముందుకు రావడం లేదని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. ఫిబ్రవరి నెల నుండి గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. గ్రామాలలో ప్రతినెల చేయాల్సిన పనులకు 6 నెలలుగా పంచాయతీలకు నిధులు రాలేదు. నెలనెలా వడ్డీలకు అప్పులు తెచ్చి పంచాయతీ కార్యదర్శులు ఖర్చు చేస్తున్నారు. గ్రామ పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడు తున్నాయి. గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను తీర్చాలంటే జీపీల్లో రూపాయి బిళ్ళ లేదు. 5 నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు లేవు. దీనితో పంచాయతీల్లో పాలన పడకేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటుతున్నా గ్రామాలకు రూపాయి నిధులు విడుదల చేయలేదు. దీంతో పంచాయతీల్లో పాలన పడకేసింది. పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి వేతనాలు రావడం లేదు. చిన్న గ్రామపంచాయతీ మొదలుకొని పెద్ద గ్రామపంచాయతీ వరకు మాజీ సర్పంచులు చేసిన పనులకు ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు లక్షలలో ఉన్నాయి. హామీలు ఇచ్చిన నాయకుల చుట్టూ, ప్రభుత్వ కార్యాలయల చుట్టూ తిరుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. గ్రామ స్థాయి అధికారులు వార్డ్ వారీగా ఓటర్ లిస్ట్ తయారు చేస్తున్నారు. జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఓటర్ జాబితా పరిగణనలోకి తీసుకోవాలని ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు స్థానిక అధికారులు ఓటర్ లిస్ట్ తయారీలో నిమగ్నమయ్యారు. అది కూడా సెప్టెంబర్ లేక అక్టోబర్ నెలలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆలోచనలు ప్రభుత్వ ఉన్నట్లు తెలుస్తుంది.

## మహాలక్ష్మితో మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు సెప్టెంబర్18(జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 35 వేల మంది లబ్ధిదారులకు సబ్సిడీ అందించడం జరుగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, ప్రత్యేక అధికారి దేవూజ, ఎమ్మార్వో రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.



# మహిళా స్వరాజ్యం

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
19.09.2024



# స్వపరివర్తనే సమాజ పరివర్తన



**ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ప్లాస్టిక్ భూతం**

**నిర్మూలనకై నీ అడుగే ముందుండాలి**

స్వపరివర్తనే సమాజ పరివర్తన అనేది ప్రతి ఒక్కరికి తెలియాల్సిన నిజం ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకు మన కవులు ఏనాడో చెప్పారు. ఎవరో రావాలని ఏదో చేయాలని ఎదురు చూస్తూ ఆశపడుతాం ఏదో మార్పు జరగాలని కోరుకుంటాం. కానీ మార్పు ఏదైనా మన నుంచే మొదలుపెట్టుకోవాలి అనే విషయాన్ని మనం గమనించాలి.

స్వపరివర్తనే సమాజ పరివర్తన అనేది ప్రతి ఒక్కరికి తెలియాల్సిన నిజం ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకు మన కవులు ఏనాడో చెప్పారు. ఎవరో రావాలని ఏదో చేయాలని ఎదురుచూస్తూ ఆశపడుతాం ఏదో మార్పు జరగాలని కోరుకుంటాం. కానీ మార్పు ఏదైనా మన నుంచే మొదలుపెట్టుకోవాలి అనే విషయాన్ని మనం గమనించాలి. ముఖ్యంగ నేటి సమాజంలో మనము ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉంది పిల్లలు పుట్టింన దగ్గర నుంచి చనిపోయే వరకు వాడే ప్రతి వస్తువులో ప్లాస్టిక్ ఉన్నది, ఏ శు భకార్యమైన, ఏ హోటల్లో అయినా ఏ రెస్టారెంట్ లో అయినా ఎక్కడ చూసినా ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ చుట్టూ తిరుగుతుంది. అలాంటి ప్లాస్టిక్‌వల్ల మనకు కలుగుతున్న హాని ఏంటో మనం తెలుసుకోవాలి. గత 40 సంవత్సరాలుగా మన జీవితంలో భాగం అయిపోయిన ప్లాస్టిక్ గురించి కొన్ని విషయాలు చెప్పుకుందాం. కొద్దికొద్దిగా వాడకం మొదలు పెట్టిన మనం పూర్తిగా ప్లాస్టిక్ లో కూరుకు పోయాము. గత 40 సంవత్సరాలుగా ఒక గుట్ట లాగా ఒక కొండ లాగా అయిపోయింది. ఒక మన దేశంలోనే సంవత్సరంలో 93 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోతున్నాయని సర్వే బయటపడింది. ఇది ఎంతో భయంకరమైన నిజం. ఈ ప్లాస్టిక్ వాడకం వల్ల ఆరోగ్యరీత్యా ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో చూద్దాం. మనం తిన్న ఆహార పదార్థాలను మిగిలిన కూరగాయలను పండ్లను ప్లాస్టిక్ కవర్లో నుంచి బయటపడేయడం ద్వారా అవి జంతువులు తిని మరణానికి గురి అవుతున్నాయి ఈ విషయం ఇంతకుముందే తెలిసింది. పిల్లల ఆరోగ్యాలు పెద్దల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ఈ ప్లాస్టిక్ అణువులు కోడిగుడ్డులోకి కొబ్బరి నీళ్లలోకి మగవారి వీర్యంలోకి ఆడవారి సంతానోత్పత్తి వ్యవస్థలోకి జొరబడి సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి ఇవే కాక కొత్తగా



తెలిసిన విషయం ఏమిటంటే చిన్న పెద్ద తేడా లేకుండా కొన్ని రకాల క్యాన్సర్లు ఊపిరితిత్తుల సమస్యలు చర్మ సంబంధ సమస్యలు కంటి సమస్యలు చిన్న చిన్న పిల్లలకి కూడా మతిమరుపు సమస్యలు వస్తున్నాయని సర్వేలో వెల్లడైనది అని శాస్త్రవేత్తలు చెప్తున్నారు ఇప్పుడు ఈ విషయంలో ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం అని చెప్తే గవర్నమెంట్ రూల్ తేవాలి అసలు తయారీ నే ఆపేయాలి కానీ మనమేం చేయగలం అని అంటున్నారు అనుకుంటున్నాంనేను మాత్రం ఇకపై ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించుకుంటాను అని నిర్ణయించుకొని ఎవరికి వాళ్లం ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన తెచ్చుకొని ప్లాస్టిక్ అనర్థాల నివారణ మార్గంలో పయనించడానికి నిర్ణయం తీసుకోవాలి ఉదయం మనం నిద్రలేచింది మొదలు వాడుకునే టూత్ బ్రష్ ను కూడా చెక్క చేసిన బ్రష్లను వాడుకుందాం. ఒకసారి వినియోగించి పడేయడం కాకుండా మరలా వినియోగించుకునేలా చూసుకుందాం. ఇంకా కొన్ని కవర్లు మట్టి నింపుకొని మొక్కలు నాటుకోవడానికి ఇంకా కొన్ని బాక్సు అని మొక్క పెట్టుకునే కుండీలాగావాడుకుందాం. సాధ్యమైనంత వరకు బయటకు వెళ్ళినప్పుడు కూరలకు పండ్లకు కిరాణా సామాన్లకు మనతోపాటు బ్యాగు తీసుకుని దాంట్లో తెచ్చుకోవడం అలవాటు చేసుకుందాం. ఇంకా టిఫిన్ పార్సెల్సు కూరలు పాలు తెచ్చుకోవడానికి మన ఇంటి నుండే బాక్సను తీసుకుని వెళ్లి వాటిలోని తీసుకొచ్చుకునే ఆలోచన చేద్దాం. పెళ్లిళ్లకి ఫంక్షన్లకి వెనకటి తరం లాగా స్టీల్ ప్లేట్లు అనే గ్లాసులను వాడుకునే లాగా చూద్దాం. ఇకపై మన ఇంటి నుండి ఒక ప్లాస్టిక్ కవర్ కూడా బయటకి రాకుండా చూసుకుందాం. ఇలా ఆలోచిస్తే ఇంకా కొన్ని మార్గాలు మనకి గోచరిస్తాయి. ప్లాస్టిక్ రాకముందు మన పెద్దలు వాడిన వస్తువులు ఏంటో తెలుసుకొని వాటిని మనం ఉపయోగించడానికి ప్రయత్నం చేద్దాం. భవిష్యత్ తరాల వాళ్ళకి ఆరోగ్యకరమైన భవిష్యత్తుని ఇద్దాం. ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని గుర్తుంచుకొని ఆస్తు లే కాకుండా ఆరోగ్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేద్దాం . ఇలా కొన్ని మార్పులు మనలోనే మొదలుపెట్టుకొని మనం ప్రారంభిస్తే ఇంకా కొన్ని ఆలోచనలు వస్తాయి వాటిని మనం ఆచరిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని పునర్నిర్మించుకుందాం. ఒకసారి వచ్చి నా కరోనా ప్రభావం ఇంకా మన ఆరోగ్యాలపై ఎంతో ఉంది. అదే కాకుండా మొన్ననే వచ్చిన వరదలు కూడా ప్రకృతి వైపరీత్యాలే వీటన్నింటికీ ప్రకృతి సమతుల్యత కోల్పోవడమే కారణం. అందుకే ఇప్పటి నుంచి ఎవరికి వాళ్ళ గట్టి నిర్ణయం తీసుకొని ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గిద్దాం. వాటి ద్వారా వచ్చే కాలుష్యం జాగ్రత్తగా ఉందాం. నేనొక్కడినే చేస్తే ఏమవుతుందిలే అని అనుకోకుం డా, ముందడుగు వేస్తే కొంతకాలానికైనా ఇంకొకరు మన బాటలో నడుస్తారని ఆశిద్దాం.



**- ఇమ్మడి అనురాధ, కోదాడ**

**ఆర్‌అండ్ ఆర్ కాలనీల్లో**

# అక్రమార్కుల ఆక్రమణలు



- నిర్వాసితుల ఖాళీ ప్లాట్లు యధేచ్ఛగా కబ్జా..
- వాటిల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వైనం
- ఇంత జరుగుతున్నా అధికారుల చర్యలు శూన్యం



ఖాళీగా ఉన్న ప్లాట్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో అక్రమార్కుల కబ్జాల పర్వం కొనసాగుతుంది. ఖాళీ ప్లాట్లను ఆక్రమించి కట్టడాలు చేపడుతున్న సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు. ప్రాజెక్టులో రుద్రవరం, అనుపురం, కొడుముంజ, శభాష్‌పల్లి,చింతలటాన, గుర్రంవానిపల్లి, సంకేపల్లి, కొదురుపాక, వరదవెల్లి, నీలోజిపల్లి గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఆయా గ్రామాల్లో సుమారు 11వేల కుటుంబాలు నిర్వాసితులుగా మారుతున్నట్లు ఆనాడు అధికారులు గెజిట్ ప్రచురించారు. నిర్వాసితుల వృత్తి,ఆదరణ కుటుంబ పరిహారం చెల్లించడంతో పాటు ఒక్కో నిర్వాసితునికి ప్రభుత్వం 242 చదరపు గజాల ఇంటి స్థల పట్టాను అందించారు. ఇందుకోసం నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలను ఏర్పాటు చేసి అందులో సిసి రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ భవన సముదాయాలను నిర్మించారు. మిడ్ మానేరు ప్రాజెక్టులో 2017లో నీటిని నిలువ చేసినా అనంతరం నిర్వాసితులు ముంపు గ్రామాలను ఖాళీ చేసి తమకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలకు తరలివచ్చారు. వారికి కేటాయించిన స్థలాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టుకొని ఇక్కడ నివాసం ఉంటున్నారు. కొంతమంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టక పోవడంతో స్థలాలు అలాగే ఉండిపోయాయి. ఒకటి కంటే ఎక్కువ ప్లాట్లు వచ్చిన కుటుంబాలు కూడ ఉన్నాయి. అలాంటివారు ఒక ప్లాట్ లో ఇంటి నిర్మాణం చెట్టి మిగిలిన ప్లాట్లు ఖాళీగా ఉంచుకున్నారు.

**ఖాళీ ప్లాట్లపై అక్రమార్కుల కన్ను..**

ఆర్ ఆండ్ ఆర్ కాలనీల్లో నిర్వాసితులకు ప్లాట్లు కేటాయించగా అనేక ప్లాట్లు మిగిలాయి. వీటిపై అక్రమార్కుల కన్ను పడింది. ఇదే అదనుగా తమకు కేటాయించిన ప్లాట్‌ను మరో చోటకు మార్చుకున్నారు. మార్చుకున్న ప్లాట్ స్థానంలో పాత ప్లాట్ ను అధికారులు ఖాళీగా ఉన్నట్లు రికార్డ్ లో చూపుతున్నారు. ప్లాట్ మార్చుకున్న వ్యక్తి పాత ప్లాట్ను ఆక్రమించి నిర్మాణలు చేస్తున్నారు. ఖాళీగా ఉన్న అనేక ప్లాట్లల్లో పత్తి, ఇతర పంటలు సాగవుతున్నాయి. క్షేత్రస్థాయిలో సంరక్షణ మరచిన అధికారులు నిర్వాసితులకు కేటాయించగా మిగిలిన ప్లాట్ల సంరక్షణకు అధికారుల చర్యలు మరిచారు. కాగితాల్లోనే ఖాళీ ప్లాట్లు ఉన్నట్లు గుర్తించిన అధికారులు కాలనీల్లో క్షేత్ర స్థాయిలో వాటిని పట్టించు కోవడం లేదు. ప్లాట్లను దున్ని సాగు చేస్తున్న రని ఫిర్యాదులు చేసిన అధికారులు చర్యలు చేపట్టడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు.

**ఇలా చెస్తే మేలు..**

ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో మిగిలిన ప్లాట్లు గ్రామ అవసరాలకు,కుల సంఘాల భవనాలు ఇవ్వడంతో పాటు గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చు కోవడానికి పండ్ల మొక్కలు పెంచడం చేస్తే మేలు జరుగవచ్చు. వీటితో పాటు ప్లాట్ రాని నిర్వాసితులను గుర్తించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కింద స్థలం మంజూరు చేస్తే వారికీ సొంత గూడు కల్పించినట్లు అవుతుంది. కబ్జాలపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్లాట్ల సంరక్షణపై చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కల్వకుంట్ల సుజిత్ రావు




**జగిత్యాల బ్యూరో , సెప్టెంబర్ 18,(జనంసాక్షి):** కోరుట్ల నియోజకవర్గ నాయకులు , టీపీసీసీ డేలిగెట్ సభ్యులు కల్వ కుంట్ల సుజిత్ రావు బుధవారంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసం లో మర్యాదగా పూర్వకంగా కలిశారు. గల్ఫ్ లో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు రూ 5 లక్షల ఎక్స్రేషియా ప్రకటించడంపై ముఖ్య మంత్రి రేవంత్ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు. దీని ద్వారా కోరుట్ల నియోజకవర్గంలో ఎందరో బాధ్యత కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారని , నియోజకవర్గ అభివృద్ధికై నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ ఆది జన్మదిన వేడుకలు

**రక్తదాన శిబిరాలు,అన్నదానాలు..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)** ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆయన కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ, వేములవాడ అర్బన్ వేములవాడ రూరల్ మండలంలో ఆయన జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, వేములవాడరూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో రక్తదాన శిబిరాలు, వేములవాడలోని కొత్త జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. అగ్రహారం ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పారదర్శకంగా ఓటర్ల జాబితా..

**పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీగా రూపొందించాలి: కలెక్టర్ పమేలా సత్పతి.**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ లతో కలసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ...రాబోవు గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందింస్తామని అన్నారు. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 13న ముసయిదా ప్రచురించడం జరిగిందఅన్నారు. జాబితాపై సెప్టెంబర్ 13 నుంచి 21వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని అన్నారు. 19న మండల స్థాయిలో ఎంపీడీఓ ల ఆధ్వర్యంలో రాజకీయ రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలు స్వీకరిస్తారని, సెప్టెంబర్ 28న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని అన్నారు. కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన (ఓటరు మెర్జింగ్) ప్రక్రియను తో పాటు మ్యాపింగ్ ప్రక్రియ ను నూరు శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటరు జాభితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, ఓటరు జాబితా తయారులో అబ్యంతరాలు, పిర్యాదులను సత్వరమే పరిస్కారం చూపాలని అన్నారు. జిల్లాలో 15 మండలాల పరిధిలో 320 గ్రామ పంచాయతీల పరిధిలో 3వేల వార్డులున్నట్లు తెలిపారు. ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రవీందర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సిరాజ్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిది తోడుపునూరి కరుణాకర్, టిడిపి పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య, బీ.ఎస్.పి నుండి సిరిసిల్ల రాజయ్య ధర్మ సమాజ్ పార్టీ ప్రెసిడెంట్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీతో భేటీ అవుతా..

ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం పటిష్టంగా ఉందని ట్రంప్ వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో యూఎస్ పర్యటనకు రానున్న భారత్ ప్రధాని నరేంద్ర మోదీతో భేటి కానున్నట్లు రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి, ఆ దేశ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. మిచిగాన్‌లోని ఫ్లింట్ నగరంలో భారత్-అమెరికా సంబంధాలపై మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ ఒక అద్భుతమని ఆయన అభివర్ణించారు. వచ్చే వారం యూఎస్ వస్తున్న ఆయన తనను కలుస్తారని తెలిపారు. అయితే ప్రధాని మోదీతో తాను ఎక్కడ భేటీ అయ్యేది మాత్రం ట్రంప్ వివరించ లేదు. 2017 నుంచి 2021 మధ్య తాను అమెరికా అధ్యక్షుడిగా ఉన్నానని.. ఆ సమయంలో భారత్, అమెరికా సంబంధాలను డోనాల్డ్ ట్రంప్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే యూఎస్‌లోని హ్యూస్టన్‌లో భారత ప్రధాని 'హౌడీ మోడీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తే.. గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' కార్యక్రమాలను నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. మరోవైపు డెమొక్రటిక్ పార్టీ నాయకుడు, అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్‌తోపాటు అదే పార్టీకి చెందిన బరాక్ ఒబామాతో సైతం ప్రధాని మోదీ సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. గతేడాది అమెరికా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్ష భవనం ఘన స్వాగతం పలికిన సంగతి తెలిసిందే. సెప్టంబర్ 21 నుంచి 23 వరకు భారత ప్రధాని అమెరికాలో పర్యటించనున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్(జనంసాక్షి):** భవన నిర్మాణ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందనిఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పట్టణ శివారులోని న్యాక్ కేంద్రంలో శిక్షణ తీసుకున్న శిక్షకులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసి మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల పిల్లల కోసం న్యాక్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారి కుటుంబాలకు జీవనోపాధి లభించడంతో పాటు ఆర్థికంగా పరిపుష్టిగా అవుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో భవన నిర్మాణ కార్మికులతో పాటు వారి పిల్లల సంక్షేమం కోసం పెద్ద వేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అయితే శిక్షణ పూర్తి చేసిన వారు తాము తీసుకున్న శిక్షణకు అనుగుణంగా పనిచేయాలని చెడు అలవాట్లకు అలవాటు పడి నైపుణ్యాన్ని పోగొట్టుకోవద్దన్నారున్యాక్ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ ప్రభాకర్, న్యాక్ సిబ్బంది దిలీప్ గౌడ్, లింబాద్రి, సాగర్, కవిత, మురళీ, లేబర్ ఆఫీసర్ నరేందర్ రాజు, మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకు సంధ్య దాము, వైస్ చైర్మన్ చీల శంకర్, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, పులి శ్రీనివాసరావు, బిల్ల రామ్మోహన్, మహిపాల్ రెడ్డి, రాజారెడ్డి, నరేందర్ రెడ్డి, రాజు, కౌన్సిలర్ శరత్ రెడ్డి, తహశీల్దార్ విఠల్, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, ప్రిన్సిపల్ కౌసర్, శ్రీనివాస్, అధ్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



**ప్రభుత్వ విద్యాసంస్థలను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**బోధన్(జనంసాక్షి):**పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాఠశాలలను బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. వసతులపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఆయన కు బోధకుల కొరత గురించి ప్రిన్సిపల్ నికత్ కౌసర్ వివరించగా వెంటనే కమిషనర్ దేవసేనకు ఫోన్లో సమస్యను వివరించారు. మున్సిపల్ చైర్మన్ పద్మ, రాష్ట్ర ఉర్దూ అకా డమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్య దాము, వైస్ చైర్మన్ శంకర్, డిసిసి అధ్యక్షులు మోహన్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గం గాశంకర్, మండలపార్టీ అధ్యక్షులు నాగేశ్వ రరావు, శ్రీనివాసరావు, రామ్మోహన్, మహిపాల్ రెడ్డి, రాజారెడ్డి, నరేందర్ రెడ్డి, కంటే రాజు, కౌన్సిలర్ శరత్ రెడ్డి, తహశీల్దార్ విఠల్, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, ప్రిన్సిపల్ నికత్ కౌసర్, పెద్దపల్లి శ్రీనివాస్, అధ్యాపక బృందం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విమోచనానికి అద్దం పట్టేలా..

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి)** హైదరాబాద్ విమోచన ఉదంతాలకు అద్దంపట్టేలా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫోటో ఎగ్జిబిషన్ ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలో టీఎన్జీఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ ఫోటో ఎగ్జిబిషన్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ హైదరాబాద్ విమోచన కోసం పోరాటం చేసిన యోధులు, అప్పటి సంఘటనలతో కూడిన ఫోటోలను తిలకించి సిగ్నేచర్ బోర్డు పై బండి సంజయ్ కుమార్ సంతకం చేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు , ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ, హైదరాబాద్ విమోచనం దినం పురస్కరించుకొని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ తరపున ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. టీఎన్జీఓ ఫంక్షన్ హాల్లో శుక్రవారం వరకూ కొనసాగనున్న ఎగ్జిబిషన్ లో పొందుపర్చిన ఆసక్తికర ఫోటోలను వీక్షించాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, హైదరాబాద్ విమోచన దినోత్సవ సందర్భంగా చోటుచేసుకున్న వాస్తవ విషయాలను అందరికి తెలిసేలా ఈ ఎగ్జిబిషన్ పొందుపర్చారని వివరించారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర ప్రతి గ్రామానికి తెలియవలసిఉందన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా మన ప్రాంతానికి స్వతంత్రం రాలేదు. 1948 సెప్టెంబర్ 17 రోజు మనకు స్వతంత్రం వచ్చిందన్నారు. సర్దార్ పటేల్ కారణంగా హైదరాబాద్ సంస్థానం దేశంలో విలీనం అయిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం, సర్టిఫికేట్ల పంపిణీని ముఖ్య అతిథి చేతుల మీదుగా ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ అందజేశారు. అనంతరం అందరితో స్వచ్ఛభరత్ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమం లో భాగంగా ఫంక్షన్ హాల్ ముందు పరిసరాలను శుభ్రంగా చీపురు తో ఊడ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు శ్రీధర్ సూరునేని, నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి వెంకట రాంబాబు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫోటో ఎగ్జిబిషన్**

**ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**టీఎన్జీఎస్ ఫంక్షన్ హాల్లో 3 రోజుల పాటు నిర్వహణ**

# వాణిజ్య మార్కెట్లలో మందగమనం.. ఎగుమతుల్లో క్షీణత



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** ప్రపంచ ఆర్థిక అస్థిరతలు ఎగుమతుల రంగాన్ని కుంగదీశాయి. ఆగస్టు నెలలో భారత ఎగుమతులు 9.3 శాతం పడిపోయి 3,471 కోట్ల డాలర్లకే (రూ.2.92 లక్షల కోట్లు) పరిమితమయ్యాయి. ఇది 13 నెలల కనిష్ఠ స్థాయి. ఎగుమతుల భారీ క్షీణత ప్రభావం వల్ల వాణిజ్య లోటు 10 నెలల గరిష్ఠ స్థాయి 2,965 కోట్ల డాలర్లకు (రూ.2.49 లక్షల కోట్లు) దూసుకుపోయింది. ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఇదే నెలలో దిగుమతులు 3.3 శాతం పెరిగి రికార్డు గరిష్ఠ స్థాయి 6,436 కోట్ల డాలర్లకు (రూ.5.41 లక్షల కోట్లు) చేరాయి. దిగుమతుల వృద్ధికి బంగారం, వెండి ప్రధాన దోహదకారులుగా ఉన్నాయి.


పెట్రోలియం ధరలు తగ్గడం వల్ల క్రూడాయిల్ దిగుమతుల విలువ 32.38 శాతం తగ్గి 1,100 కోట్ల డాలర్లకు (రూ.92,400 కోట్లు) పరిమితమైంది. అయితే ఏప్రిల్-ఆగస్టు నెలల మధ్య కాలంలో మాత్రం ఎగుమతులు 1.14 శాతం పెరిగి 17,868 కోట్ల డాలర్లుగా (రూ.15 లక్షల కోట్లు) నమోదయ్యాయి. ఇదే కాలంలో దిగుమతులు 7 శాతం పెరిగి 29,532 కోట్ల డాలర్లకు (రూ.24.81 లక్షల కోట్లు) చేరాయి. వాణిజ్య లోటు గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే 9,916 కోట్ల డాలర్ల (రూ.7.49 లక్షల కోట్లు) నుంచి 11,664 కోట్ల డాలర్లకు (రూ.9.80 లక్షల కోట్లు) చేరింది.

### పెను సవాలే

ప్రపంచ స్థాయి అస్థిరతలు నెలకొన్న ప్రస్తుత వాతావరణంలో ఎగుమతులు పెను సవాలు విసురుతున్నాయని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు. చైనాలో మందగమనం, యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికాల్లో తిరోగమన పరిస్థితులు కొనసాగుతుండడంతో పాటు ఆయిల్ ధరల్లో క్షీణత, రెడ్ సీ (ఎర్ర సముద్రం) సంక్షోభం కారణంగా పెరిగిన రవాణా వ్యయాలు ఎగుమతులను కుంగదీస్తున్నాయని ఆయన చెప్పారు. ఇన్ని సవాళ్లున్నప్పటికీ ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల కాలంలో సానుకూల వృద్ధి నమోదు కావడం ఆనందకరమైన విషయమేనన్నారు.




# ఎగుడుదిగుడు మార్కెట్



**ముంబై, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** దేశీయ ఈక్విటీ మార్కెట్లు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్ సమావేశం నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. కీలమైన వడ్డీ రేట్లను తగ్గించనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తత పాటించడంతో ఉదయం మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల ప్రభావంతో సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ముగిశాయి. ఆ తర్వాత పెట్టబడులు పెరిగాయి. దీంతో మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఈ క్రమంలో మార్కెట్లు సరికొత్త గరిష్ఠాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారిగా 83,326.38 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. ఈ స్థాయికి సెన్సెక్స్ చేరడం ఇదే తొలిసారి. ఆ తర్వాత ఐటీ, ఎనర్జీ రంగాల్లో స్టాక్స్ అమ్మకాలతో మార్కెట్లు ఒక్కసారిగా ఒత్తిడికి గురైన నష్టాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ ఉదయం 83,037.13 పాయింట్ల వద్ద ప్రారంభమైంది.

ఇంట్రాడేలో 82,700.63 పాయింట్ల కనిష్ఠానికి చేరింది. చివరకు 131.43 పాయింట్ల నష్టంతో 82,948.23 వద్ద ముగిసింది. 41 పాయింట్ల నష్టంతో 25,377.55 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఇంట్రాడేలో 25,482.20 పాయింట్ల రికార్డు స్థాయి హైకి చేరింది. ట్రేడింగ్‌లో 1,453 షేర్లు పెరగ్గా.. మరో 2,343 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ అత్యధికంగా నష్టపోయిన వాటిలో టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, విప్రో ఉన్నాయి. బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, నెస్లే ఇండియా లాభపడ్డాయి. బ్యాంక్ మినహా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 3 శాతానికిపైగా నష్టపోవడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఆటో, ఫార్మా, మెటల్, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి ఒకశాతం వరకు తగ్గాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం తగ్గాయి.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 472 | ₹ 56 |
| వరంగల్ | ₹ 472 | ₹56 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

| | |
|---|---|
| ₹72,870 (24 క్యారెట్లు) | ₹ 66,800 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹66,800 (22 క్యారెట్లు) | ₹72,870 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 89,500

# జియో దీపావళి ధమాకా ఆఫర్

- ఏడాదిపాటు ఇంటర్‌నెట్ ఫ్రీ




**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** రిలయన్స్ జియో నుంచి మరో క్రేజీ ఆఫర్ వచ్చింది. ఈ ఆఫర్ ద్వారా వినియోగదారులు సంవత్సరం పాటు ఉచిత జియో ఎయిర్ ఫైబర్ కనెక్షన్‌ని పొందవచ్చు. దీని ద్వారా మీరు సంవత్సరం పాటు ఉచిత 5జీ ఇంటర్నెట్ సేవలను వినియోగించుకోవచ్చు. దసరా, దీపావళి పండుగలు వస్తున్న నేపథ్యంలో అనేక కంపెనీలు కస్టమర్లను ఆకర్షించేందుకు అనేక ఆఫర్లను ప్రకటిస్తుంటాయి. ఈ క్రమంలోనే రిలయన్స్ జియో 'దీపావళి ధమాకా' ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ ద్వారా వినియోగదారులు సంవత్సరం పాటు ఉచిత జియో ఎయిర్ ఫైబర్ కనెక్షన్‌ని పొందవచ్చు. దీని ద్వారా మీరు సంవత్సరం పాటు ఉచిత 5జీ ఇంటర్నెట్‌ని ఆస్వాదించవచ్చు. ఈ ఆఫర్ సెప్టెంబర్ 18 నుంచి నవంబర్ 3, 2024 వరకు మాత్రమే రిలయన్స్ జియో లేదా మై జియో లో కొనుగోళ్లు చేసే కస్టమర్‌లకు అందుబాటులో ఉంటుంది.

ఈ ఆఫర్‌ను పొందేందుకు కొత్త కస్టమర్లు రిలయన్స్ డిజిటల్ లేదా మై జియో స్టోర్‌ల నుంచి రూ. 20,000 కంటే ఎక్కువ విలువైన వస్తువులను కొనుగోలు చేయాలి లేదా కొత్త ఎయిర్‌ఫైబర్ కనెక్షన్ కోసం రూ. 2,222 మూడు నెలల అడ్వాన్స్ ప్లాన్ తీసుకోవాలి. ప్రస్తుతం ఉన్న జియో కస్టమర్లు దీపావళి ప్లాన్‌తో వన్ టైమ్ అడ్వాన్స్ రీఛార్జ్ చేయడం ద్వారా ఈ ఆఫర్‌ను పొందవచ్చు. ఈ ఆఫర్ కింద అర్హత కలిగిన కస్టమర్లు 12 నెలల పాటు ఉచిత జియో ఎయిర్ ఫైబర్ సభ్యత్వాన్ని పొందుతారు. మీరు ఈ కూపన్‌ను 30 రోజుల్లోగా రీడీమ్ చేసుకోవాలి.

కస్టమర్లకు అదే సమయంలో ఈ కూపన్‌లను రిలయన్స్ డిజిటల్, మైజియో స్టోర్‌లు, జియో స్టోర్‌లు లేదా జియోమార్ట్ డిజిటల్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో రూ. 15,000 కంటే ఎక్కువ కొనుగోలు చేసేటప్పుడు రీడీమ్ చేసుకోవచ్చు. ఈ ఆఫర్ ద్వారా తమ కస్టమర్లకు దీపావళి షాపింగ్ సమయంలో మెరుగైన అనుభూతిని అందించాలనుకుంటున్నట్లు కంపెనీ తెలిపింది. అంతేకాకుండా డిజిటల్ కనెక్టివిటీని ప్రోత్సహించడమే కంపెనీ లక్ష్యమని వెల్లడించింది.

## జాతీయం అంతర్జాతీయం

# సీఎంగా నిర్ణయాలు తీసుకునే అధికారం మృగ్యం

- రాజీనామా చేయక తప్పని స్థితిలో కేజ్రీవాల్
- కొత్త ఎత్తుగడతో ప్రజల్లో ఇమేజ్ కోసం రాజీనామా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** అన్నాహజారేను అడ్డం పెట్టుకుని అవినీతి వ్యతిరేక పోరాటంతో ఉద్భవించిన ఆప్ ఇప్పుడు అవినీత పంకంలో కూరుకు పోయింది. నేతలు జైలుకు వెళ్లారు. కేజ్రీవాల్ సైతం జైలుకు వెళ్లి ఆరు నెలల తరవాత విడుదలయ్యారు. ఇప్పుడు సిఎం పదవికి రాజీనామా చేయడంలో ఎత్తుగడ ఉంది. పరువు కాపాడుకోవడం, ప్రజల్లో సానుభూతి సంపాదించడం కోసం ఇప్పుడు కొత్త జీవితం ప్రారంభించాలి. సుప్రీం తీర్పు మేరకు ముఖ్యమంత్రిగా ఉన్నా సంతకాలు పెట్టడానికి లేదు. అధికారులతో సమీక్షించడానికి లేదు. ఓ రకంగా చెప్పాలంటే సిఎంగా అధికారం చెలయించే వీలులేదు. కండిషన్ బెయిల్ మీద ఉన్నందున ఆ మేరకే నడుచుకోవాలి. అందుకే రాజీనామా చేసి పరపతి సంపాదించాలన్న ఎత్తగతోనే రాజీనామా చయక తప్పని పరిస్థితి. ఈ క్రమంలోనే ఆప్ అధినేత కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసి, సహచర మంత్రి ఆతిషిని ఆ పీఠంపై తాత్కాలికంగా కూర్చోబెట్టడం వెనక తెలివైన ఎత్తుగడ ఉందని గుర్తించాలి. మద్యం పాలసీ వ్యవహారంలో ఈడీ, సీబీఐ కేసుల నేపథ్యంలో ఆరు మాసాలు జైల్లో ఉన్నారు. సుప్రీం కోర్టు బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు నమోదు అయినప్పుడు గానీ, జైలులో ఉన్నప్పుడుగానీ ముఖ్యమంత్రి పీఠం వదులుకొని, ప్రజాభిమానం పొందేవరకు ఇటు చూడనని అనలేదు. బెయిల్ వచ్చాక మాత్రమే ఆ అగ్నిపరీక్షకు సిద్ధమయ్యారు. ఇప్పుడు ఆయన ముందున్న ఆప్షన్లలో ఇదే మెరుగు. ఎందుకంటే ముఖ్యమంత్రిగా కొనసాగినా సుప్రీం ఆదేశాలు ఆయన అధికారాలకు కత్తెర వేశాయి. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లరాదని, ఫైళ్లు కదపరాదని సవాలక్ష ఆంక్షలు. ఒకవైపు లెఫ్టినెంట్ గవర్నర్, రెండో వైపు ఆంక్షల పరిధుల్లో ఆయన చేయగలిగేది తక్కువ. వచ్చే ఎన్నికల్లో చెప్పుకోగలిగేది తక్కువ. పోనీ అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్దామంటే అది ఆయన చేతుల్లో లేదు. రద్దు మాత్రం చెయ్యగలడు గానీ ఎన్నికలకు అనుకున్న టైమ్‌లో వెళ్లగలగడం లెఫ్టినెంట్ గవర్నర్ ఇష్టం మీద ఉంటుంది. ఆపై ఎన్నికల కమిషన్ ఇష్టంలో ఉంటుంది. కాబట్టి రాజీనామా చేసి తన భవిష్యత్తును ప్రజల చేతిలో పెట్టారు. కాబట్టి ఆయన్ని అన్యాయం గా బలిపశువు చేశారన్న ఉద్వేగం, ఆయన పదవీ త్యాగం ఎన్నికల వరకూ కొనసాగే వీలుంటుంది. ఈ లోగా ఢిల్లీ ప్రభుత్వ వైఫల్యాలు ఆయన ఖాతాలో పడవు. అదో లాభం. మళ్ళీ ఎన్నికల వేళకి ఆప్ కి మెజారిటీ వచ్చినట్లయితే మళ్లీ చక్రం తిప్పవచ్చు. ఇవన్నీ ఆలోచించేల రాజీనామా చేశారు. ఇకపోతే వారం రోజుల్లోనే తన అధికార నివాసాన్ని ఖాళీ చేయనున్నట్లు ఆప్ వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీంతోపాటు అన్ని ప్రభుత్వ సౌకర్యాలను కూడా వదులుకుంటారని తెలిపాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వదులుకోవాలని కేజీ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికార నివాసాన్ని వీడిన తర్వాత కేజీ, ఆయన కుటుంబం ఢిల్లీలోనే ఉంటారని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలతోనే ఉంటారని.. వారు ఉండేందుకు తగిన వసతి కోసం అన్వేషణ జరుగుతోందని చెప్పారు. 'అరవింద్ కేజ్రీవాల్ వారం రోజుల్లో తన అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారు. మేము కేజీ భద్రత గురించి ఆందోళన చెందుతున్నాము. ఇప్పుడు ఉన్న ఇల్లు ఆయన భద్రతకు చాలా ముఖ్యమైనది. కానీ ఆయన దాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించుకున్నారు' అని సంజయ్ సింగ్ అన్నారు. అరవింద్ కేజ్రీవాల్ అవినీతి పరుడని బీజేపీ ఆరోపిస్తోంది. ఆయన నిజాయితీని ప్రశ్నిస్తూ గత రెండేళ్లుగా కేజీ పరువు తీసేందుకు ప్రయత్నిస్తోంది. మద్యం కేసులో బెయిల్ రావడం దాదాపు అసాధ్యం అనుకున్న సమయంలో.. కేజీక్రి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది' అని సంజయ్ సింగ్ పేర్కొన్నారు.

# వైసీపీకి మరో భారీషాక్

- పార్టీకి బాలినేని రాజీనామా
- నేడు పవన్‌తో భేటీ.. జనసేనలో చేరేందుకు సిద్ధం



**ఒంగోలు, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** వైసీపీకి మరో భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్యనేత బాలినేని శ్రీనివాస రెడ్డి పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను మెయిల్ చేశారు. జగన్ విధానాలు నచ్చకే రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఒంగోలులో బాలినేని మీడియాతో మాట్లాడారు. కొన్ని రోజులుగా వైకాపా అధిష్ఠానం వద్ద అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నాను. గురువారం జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలవబోతున్నాను. ఆ పార్టీలో చేరబోతున్నానని బాలినేని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి పార్టీ తీరుపై బాలినేని అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల అధినేత జగన్ మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఆ భేటీ తర్వాత కూడా అసంతృప్తితో ఉన్నారు. వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డి గురువారం సమావేశం కానున్నారు. ఆ భేటీ తర్వాత జనసేన పార్టీలో చేరికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వైసీపీ అధినేత జగన్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డికి సాన్నిహిత్యం ఉంది. వైసీపీ ముఖ్యనేత వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు. దివంగత వైఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డికి బాలినేని బంధువు కూడా అవుతారు. ఒంగోలు అసెంబ్లీ నుంచి బాలినేని 1999, 2004, 2009, 2012లో నాలుగుసార్లు పోటీ చేసి గెలుపొందారు. 2012లో బాలినేని శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి, వైసీపీలో చేరారు. 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి దామచర్ల జనార్ధన రావు చేతిలో ఓడిపోయారు. 2019లో మాత్రం టీడీపీకి అభ్యర్థి జనార్ధన రావును ఓడించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే బాలినేని శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి దక్కింది. రెండేళ్లు అటవీ, పర్యావవరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. 2023లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ సమయంలో బాలినేని మంత్రి పదవి పోయింది. అప్పటి నుంచి పార్టీతో అంటిముట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారు. బాహాటంగానే విమర్శలు చేశారు. బాలినేనితో వైసీపీ పెద్దలు పలుమార్లు చర్చలు జరిపారు. అయినప్పటికీ నో యూజ్. చివరికి పార్టీని వీడారు. వాస్తవానికి గత ఎన్నికల సమయంలోనే బాలినేని పార్టీ వీడతారనే ప్రచారం జరిగింది.

# హర్యానా ఎన్నికల్లో బీజేపీకి భంగపాటే

- మాజీ సీఎం భూపీందర్ హుడా

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి భంగపాటు తప్పదని కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హరియాణ మాజీ సీఎం భూపీందర్ సింగ్ హుడా పేర్కొన్నారు. హర్యానా ప్రజలు కాషాయ సర్కార్‌ను సాగనంపి కాంగ్రెస్ సర్కార్‌కు పట్టం కట్టనున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. భూపీందర్ హుడా బుధవారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం ఖాయమని, ప్రజలు మార్పు కోరుతున్నారని స్పష్టం చేశారు. కాగా, హరియాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రజలపై కాంగ్రెస్ వరాల జల్లు కురిపించింది.

# అరుణాచల్ బోర్డర్ సమీపంలో చైనా కొత్త హెలీపోర్ట్ నిర్మాణం




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** అరుణాచల్ ప్రదేశ్ బోర్డర్ సమీపంలోని వాస్తవాధీన రేఖకు సుమారు 20 కిలోమీటర్ల దూరంలో కొత్త హెలిపోర్టును చైనా నిర్మిస్తున్నది. ఆ హెలిపోర్టును చాలా వేగంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండో-చైనా బోర్డర్ వద్ద తమ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు ఈ పోర్టు ఉపయుక్తం కానున్నది. చైనా చాలా దూకుడుగా తన మిలిటరీని ఈ పోర్టు ద్వారా వాడుకునే అవకాశం ఉన్నది. గోంగ్రిగాబు క్యూ నది సమీపంలో హెలిపోర్టు నిర్మాణం సాగుతున్నది. ఇది టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రాంతంలోకి వస్తున్నది. అయితే చైనా ఆధీనంలో ఉన్న ప్రాంతంపై భారత్‌తో ఎటువంటి విభేదం లేదు.

మాక్సర్ శాటిలైట్ చిత్రాల ద్వారా అక్కడ వేగంగా జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించవచ్చు. 2023 డిసెంబర్ ఒకటో తేదీ వరకు అక్కడ ఎటువంటి నిర్మాణం లేదు. కానీ డిసెంబర్ 31వ తేదీన తీసిన చిత్రాల్లో మాత్రం ల్యాండ్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఇక సెప్టెంబర్ 16వ తేదీన తీసిన మాక్సర్ హెచ్‌డీ చిత్రాల ద్వారా.. ఆ ప్రాంతంలో ఆధునిక హెలిపోర్టు నిర్మాణం జరుగుతున్నట్లు తెలిసింది. కొత్త నిర్మాణం ద్వారా చైనా తన రక్షణ, దూకుడు సామర్థ్యాన్ని పెంచుకుంటున్నట్లు మిలిటరీ అధికారులు అంచనా వేస్తున్నారు. కొత్త హెలిపోర్టులో 600 మీటర్ల రన్‌వే ఉన్నది. కొండ ప్రాంతాల్లో హెలికాప్టర్ల టేకాఫ్‌లకు ఇది ఉపయోగపడుతున్నంది. హెలిపోర్టులో మూడు హ్యాంగర్లు ఉన్నాయి. హెలికాప్టర్లను పొజిషన్‌లో పెట్టేందుకు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ఫెసిలిటీ, వాటికి అనుబంధమైన బిల్డింగ్‌లు, నిర్మాణాలు ఉన్నాయి. మరోవైపు వాస్తవాధీన రేఖ వెంట చైనా జియోకాంగ్ గ్రామాలను నిర్మిస్తున్నది. వివాదాస్పద ప్రాంతాల్లో తమ పట్టును పెంచుకునేందుకు చైనా ఈ తరహా ప్రయత్నాలు చేస్తున్నది.

# జానీమాస్టర్‌పై ఫోక్సో కేసు నమోదు

- పరారీలో ఉన్న డ్యాన్స్ మాస్టర్
- బృందాలుగా గాలిస్తున్న పోలీసులు
- జానీది లవ్ జిహాదీ కేసన్న బిజెపి మహిళామోర్చా

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** జానీ మాస్టర్ పై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదైంది. ఇప్పటికే బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకటనను పోలీసులు రికార్డ్ చేసినట్లుగా తెలుస్తోంది. మైనర్‌గా ఉన్న సమయంలోనే జానీ ముంబై హోటల్‌లో తనపై అత్యాచారం చేసినట్లుగా బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు జానీ కేసులో ఎఫ్ఐఆర్‌లో పోక్సో చట్టాన్ని నమోదు చేశారు. ప్రస్తుతం పరారీలో ఉన్న జానీని పట్టుకునేందుకు పోలీసులు కొన్ని బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ బాషాపై అత్యాచారం కేసు నమోదైంది. మహిళపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఫిర్యాదు అందడంతో రాయదుర్గం స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్షన్ 376తో పాటు క్రిమినల్ బెదిరింపు (506), గాయపరచడం(323) క్లాజ్ (2) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లైంగికంగా వేధిస్తున్నారంటూ ఓ జూనియర్ డ్యాన్సర్ ఫిర్యాదు చేసింది. అత్యాచారంతో పాటు బెదిరించి కొట్టాడంటూ బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. ఫిర్యాదు చేసిన యువతి వయసు 21 సంవత్సరాలు అని తెలిసింది. గత కొంతకాలంగా తనపై జానీ మాస్టర్ లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఘటన నార్సింగి పరిధిలో జరగడంతో కేసుని అక్కడికి బదిలీ చేశారు. ఔట్ డోర్ షూటింగులలో తనపై అత్యాచారం చేశాడని యువతి పేర్కొంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కి కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇప్పుడీ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. దీనిపై టాలీవుడ్‌లో రకరకాలుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు జానీ మాస్టర్ కేసుపై 'బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి లవ్ జిహాద్' ఆరోపణలు చేశారు. ముస్లిం యువకులు హిందూ అమ్మాయిలను ప్లాన్ ప్రకారం ట్రాప్ చేస్తున్నారు. మతం మార్చుకుని పెళ్ళి చేసుకోవాలని జానీ బాధితురాలని వేధించాడు. బాధితురాలు మైనర్‌గా ఉన్నప్పటి నుంచే జానీ వేధిస్తున్నాడని ఫిర్యాదులో తెలిపింది. బాధిత అమ్మాయికి న్యాయం జరిగేవరకు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి వెల్లడించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
19 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# బిజెపి అహింసా, అప్రజాస్వామిక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది

- కాంగ్రెస్ పెట్టిన భిక్షతో 3 సార్లు ఎంఎల్ఏ అయిన తన్వీందర్ సింగ్ వ్యాఖ్యల వెనుక బిజెపి బడా నేతల ప్రమేయం..
- నరేంద్ర మోడీ అమిత్ షాకు చిత్తశుద్ధి ఉంటే ఆ దోషులను పార్టీ నుండి తొలగించాలి..
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఎమ్మెల్యే తన్విందర్ సింగ్ చేసిన వివాదస్పద వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం..

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**

రాహుల్ గాంధీ బయటకు వస్తే చంపేస్తామని, మీ నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతి నీకు పడుతుందని బీజేపీ నేత తన్వీవిందర్ సింగ్ బహిరంగ వ్యాఖ్యలు చేసినా ఇప్పటి వరకు బీజేపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ప్రధాన మంత్రి మోడీ కానీ, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కానీ ఈ విషయంలో కనీసం స్పందించలేదన్నారు.ఈ విషయాలపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టడంతో పాటు మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాహుల్ గాంధీ పై బీజేపీ నేతలు వరసగా తీవ్రమైన వ్యాఖ్యలను చేస్తున్నారన్నారు. ఏఐసీసీ అగ్రనేత, పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై గత కొద్ది రోజులుగా బీజేపీ, శివసేనా నాయకులు చేస్తున్న ప్రకటనలు, హింస ను ప్రేరేపించే విదంగా ఉన్న ప్రసంగాలు ప్రజాస్వామిక దేశంలో ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. శివసేన ఎంపీ ఒకరు రాహుల్ గాంధీ నాలుక కొస్తే 11 లక్షల రూపాయలు బహుమానం ఇస్తానని ప్రకటించారు. బీజేపీకి చెందిన (పంజాబ్) కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు రాహుల్ గాంధీ అతిపెద్ద టెర్రరిస్ట్ అని అనుచిత వ్యాఖ్యలు చేశారని ఢిల్లీకి చెందిన మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ రాహుల్ గాంధీ కి వారి నానమ్మ ఇందిరా గాంధీకి పట్టిన గతే పడుతుందని అనుచిత వ్యాఖ్యలు చేశారాన్నారు. ఒక ప్రజాస్వామ్య వాదిగా ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న రాహుల్ గాంధి పై బీజేపీ బెదిరింపులకు, మానసిక దాడికి దిగుతుందని వాళ్లు ఎన్ని రకాలుగా బెదిరింపులకు పాల్పడిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పని చేయడానికి వెనకా డదని భయపడేది లేదని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాహుల్ గాంధీకి అండగా ఉండి బీజేపీ, అహింస విదనాలపైన అప్రజాస్వామిక విధానాలపై నిరంతర పోరాటం చేయాలని బీజేపీ ప్రధాని మోదికి, హోమ్ శాఖ మంత్రి అమిత్ షా లకు రాజ్యాంగంపైన, చట్టలపైన చిత్తశుద్ధి, నమ్మకం ఉంటే, వ్యవస్థలను సజావుగా నడపాలన్న విజ్ఞత ఉంటే ఈ ముగ్గురు దోషలను పార్టీ నుంచి బహిష్కరించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేకపోతే రాహుల్ గాంధీ కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, రహమత్ హుస్సేన్, సమద్ నవాబ్, అబ్దుల్ రహమాన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, చర్ల పద్మ, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్ ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, హైమద్ అలీ, కర్ర రాజశేఖర్, ముస్తాక్, ములకల ప్రవీణ్, సలీముద్దీన్, గంట శ్రీనివాస్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.






## 10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ సౌత్ జోన్ చాంపియన్ షిప్ - 2024 లో గెలుపొందిన తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**కొత్తపల్లి తేజస్ జూనియర్ కళాశాల చైర్మన్ సి.హెచ్.సతీష్ రావు**

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**

10వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ సౌత్ జోన్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వేదికగా ఈ నెల14 న జరిగిన పోటీలలో కొత్తపల్లి తేజస్ జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమీ నుంచి విజేతలుగా నిలిచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ సి.హెచ్.సతీష్ రావు అభినందించారు. ఎంపికైన ఇద్దరు విద్యార్థులలో మొదటి విద్యార్థి ఎమ్. ప్రేమ్ కుమార్ అండర్ 18 విభాగంలో 1000 మీటర్లు (1కి.మీ) పరుగు పందెంలో, షాట్ పుట్ రెండింటిలో ను మొదటి స్థానంలో నిలిచారు. రెండవ విద్యార్థి పి.రామ్ చరణ్ అండర్ 18 లాంగ్ జంప్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారు.పైన గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 19, 20వ తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా హైదరాబాద్ లో జరగబోయే స్టేట్ మీట్ లో పాల్గొననున్నారని, వారు జరుగబోయే స్టేట్ మీట్ లో మొదటి స్థానంలో గెలుపొందాలని కళాశాల చైర్మన్ సి.హెచ్. సతీష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.



## జిఏం కార్యాలయం ముందు నేడు ధర్నా..

**గోదావరిఖని, జనంసాక్షి:**

లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేస్తు జిఎం కార్యాలయం ముందు జరిగే ధర్నా విజయవంతం చేయటానికి ఆర్జి-1 ఏరియా ముఖ్య కార్యకర్తలు,నాయకుల సమావేశం. ఆర్ జి.2 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురన్న ,అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి ,కార్యదర్శి చెల్పూరి సతీష్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొలాడి శ్రీనివాస రావ్, ఏం.రాజేశం, ఈ.ప్రవీణ్, ఇందూరి సత్యనారాయణ ,ఉప్పులేటి తిరుపతి,మీస రాజు, భాస్కర్,దిడ్డి లక్షణ్,కళాధర్రెడ్డి,మహేష్,అడ్డగట్టు గోపి,వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి,కొండ్రా అంజన్న,మార్క వెంకట్ స్వామి,పులిపాక శంకర్, రహమాన్,గండు శ్రావణ్,పర్లపెల్లి అభిషేక్,తరుణ్,పల్లె సురేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపునకు కౌన్సిలింగ్..



**రామగిరి, జనంసాక్షి :**

సింగరేణి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం-3 అండ్ అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 207 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 71 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 30 మంది ఉద్యోగులు హాజరై 27 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజియం బండి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, డివై.పి.ఎం. గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## 29న శ్రీధర్‌కు డాక్టరేట్ ప్రదానం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతానికి చెందిన లయన్, డాక్టర్ సురభి శ్రీధర్‌కు ఈనెల 29న గౌరవ డాక్టరేట్ అందు కోనున్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 16 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలగాను స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో, ఏసియా అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో, ఏసియా వేదిక్ అంతర్జాతీయ కల్చరల్, రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు గౌరవ డాక్టరేట్‌ను ఇవన్నట్టు ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ స్ఫూర్తి అకాడమీ చైర్మన్ లయన్, డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు.డాక్టరేట్ సంబంధించిన కన్ఫర్మేషన్ లెటర్‌ను డాక్టర్ ఆకుల రమేష్ పంపించారని సురభి శ్రీధర్ తెలిపారు.గౌరవ డాక్టరేట్‌ను హైదరాబాద్ కింగ్‌కోటి, తిలక్ రోడ్ బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖుల చేతులమీదుగా తీసుకోవడం జరుగుతుందని సురభి శ్రీధర్ తెలిపారు.

## కల్యాణలక్ష్మీ, షాధీముబారక్ చెక్కులు పంపిణీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**

పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మీ, షాధీముబారక్ చెక్కులను రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ బుధవారం పంపిణీ చేశారు.మండల పరిధిలో 34 మంది లబ్దిదారులకు రూ.34,00,544 కల్యాణలక్ష్మీ, షాద్ ముబారక్ చెక్కులు పంపిణీ అందించారు.వివిధ ఎన్నికలు ఉండడంతో పాలన మొదలు కాలేదన్నారు.రామగుండం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు చేరువగా ఉంటాయని మక్కాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి.. అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు..

- అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి..
- అన్ ఫిట్ చేయిస్తామని అక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే రూ.10 వేల నజరానా..
- నాణ్యత పాటించని అధికారులు, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలు..
- విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సంస్థ సీఎండీ ఎన్ .బలరామ్ స్పష్టీకరణ..

**గోదావరిఖని, జనంసాక్షి:**



సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు.. ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో లేదా vig@scclmines.com మెయిల్ కు ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు వారికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ను నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియ ను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయి, వీటి నాణ్యతపైన కూడా విజిలెన్స్ నిఘాను పెట్టాలని సీఎండీ ఆదేశించారు. కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

**పకడ్బందీగా ఎక్స్ టర్నల్ పరీక్షల నిర్వహణ.. ఫలితాల విడుదల...**

సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇందులో 272 ఎక్స్ టర్నల్ పోస్టుల ప్రావిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.

**సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు**

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరామ్ చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం(విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 18, (జనంసాక్షి) :**



వేములవాడ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆనంతరం ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లో ఆది శ్రీనివాస్ చిత్రపటం ఎదుట కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి రాజేశం గప్తా, ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సాహేబ్, వంగ గిరిధర్‌రెడ్డి, మేడిపల్లి దేవనందం, మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, సూడిది రాజేందర్, బానోత్ రాజునాయక్, గుండాడి రామిరెడ్డి, రఫీక్, దండు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నవాబ్, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, బుచ్చిలింగ్ సంతోష్ గౌడ్, రొద్ద రామచంద్రం, మెండే శ్రీనివాస్‌యాదవ్, పందిళ్ల సుధాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు ముక్క శంకర్, కదిరే శ్రీనివాస్‌గౌడ్, కొత్తపల్లి దేవయ్య, కొత్తపెల్లి నర్సింహులు, ఇమామ్, చిర్రం నాగరాజు, మిర్యాలకర్ చందులు పాల్గొన్నారు.

## "శ్రీ మహాలక్ష్మి పట్టణ సమాఖ్య" సమావేశానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మెప్మా పీడీ



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :**

బుధవారం రోజు కొత్తపల్లి మున్సిపాలిటీ లో శ్రీమహాలక్ష్మి పట్టణ సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు దూస లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాట్లాడుతూ... మహిళలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆకుటుంబం ఆరోగ్యం గా ఉంటుందని అన్నారు. మెప్మా పీడీ స్వరూప రాణీ మాట్లాడుతూ... సమైక్య సమావేశాలు సక్రమంగా నిర్వహి%శీ%చు కోవాలని, పుస్తక నిర్వాహణ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు, లోన్ రిపేమెంట్, సంఘం, ఏరియా లెవెల్, సిటీ లెవెల్ ఫెడరేషన్ లు (సమాఖ్యలు) సక్రమంగా నడవాలంటే పంచ సూత్రాలు కచ్చితంగా పాటించాలని, ఆరోగ్యం మహా భాగ్యమని, పోషణ మాసం సందర్భంగా పోషణ అభియాన్ కార్యక్రమం, పట్టణ సమాఖ్య లో నిర్వహించడం అభినందనలని ఈ కార్యక్రమాలు ఈవిదంగా సంఘం, సమాఖ్య స్థాయి సమావేశంలో పోషణ మాసం సందర్భంగా పోషణ కార్యక్రమం నిర్వహించా లన్నారు. బుధవారం రోజు అన్న ప్రాసన చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా డి.ఎమ్.సి.శ్రీవాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, ఎడిఎంసి మానస, పట్టణ సమైక్య, ఓబీలు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్ లు తదితరులు హాజరైనారు.

## డిజిటల్ మీడియా కమిటీ సభ్యునిగా వొంటెల కృష్ణ మరో నలుగురికీ కమిటీల్లో చోటు..

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే ఐజేయూ) అనుబంధ సోషల్ అండ్ డిజిటల్ మీడియా కమిటీ సభ్యునిగా వొంటెల కృష్ణను నియమించారు. ఈ మేరకు జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కమిటీల్లో కరీంనగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్టులకు అవకాశం కల్పించారు. జర్నలిస్టు రాష్ట్ర హెల్త్ కమిటీ సభ్యులుగా బల్మూరి విజయసింహారావు, ఎన్ మహేంద్ర చారి, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యునిగా ఈద మధుకర్ రెడ్డి, జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యునిగా చిగురుమామిడి మండలాకి చెందిన మారుతి ప్రకాష్ నియామకం అయ్యారు. హైదరాబాదులోని టియుడబ్ల్యూజె రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు కె.విరహత్ అలీ ప్రతిపాదించగా, రాష్ట్ర కార్యవర్గం ఈ నియామకాలను ఏకగ్రీవంగా ఆమోదించింది. నియామకానికి సహకరించిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యర్శి కె.రామనారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్..

- టాయిలెట్ల పై అసంతృప్తి వ్యక్తం..
- రోగులకు నాణ్యమైన ఆహారం అందించండి..
- కలెక్టర్ జితేష్ వి పాటిల్..

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 18 (జనంసాక్షి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్సీ) ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆసుపత్రి ఆవరణలో ఐటీసీ సహకారంతో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశీలించి ప్లానింగ్ సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షం పడితే షెడ్ లేదని, ట్యాంకు ఒక్కటే పెట్టారని, పల్లెల్లో వెస్టన్ టాయిలెట్స్ ఏమిటని అసహనం వ్యక్తం చేస్తూ ఐటీసీ నుంచి లెటర్ పెట్టాలని వైద్యాధికారి కి సూచించారు. అనంతరం ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి శిథిలావస్థకు చేరిందని గ్రహించి వెంటనే భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ఆర్వో ప్లాంట్, ఆక్సిజన్ ప్లాంట్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగుల వద్దకు వెళ్లి అందుతున్న వైద్యం పై ఆరాతీశారు. రోగులకు తయారుచేస్తున్న వంటలను పరిశీలించి రోగులకు నాణ్యమైన వంటలు వడ్డించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించి పలు రకాల మొక్కలను విరివిగా నాటాలని, ఆసుపత్రి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం న్యాయవాది భజన సతీష్, నాయకులు భజన ప్రసాద్ లు గ్రామంలోని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ పాఠశాల పీడీ బదిలీ తదితర సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రవిబాబు, తహశీల్దార్



ముజాహిద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు, వైద్యులు అనిత, సబితారెడ్డి, మౌనిక, ఆసుపత్రి సిబ్బంది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శుభ్ మన్ గిల్‌కు గేమ్ పల్స్ తెలుసు




**ఆకాశ్ చోప్రా**

టీమిండియా ప్లేయర్ శుభ్ మన్ గిల్ పై మాజీ ప్లేయర్ ఆకాశ్ చోప్రా ప్రశంసలు కురిపించాడు. క్రికెట్ గురించి గిల్‌కు అద్భుతమైన అవగాహన ఉందని, రానున్న కాలంలో అతడు ప్రపంచ క్రికెట్‌లో పెద్ద ఆటగాడిగా మారతాడని పేర్కొన్నాడు.'శుభ్‌మన్ గిల్ కు గేమ్ పల్స్ తెలుసు. అదే అతడి బిగ్గెస్ట్ క్వాలిటీ. గేమ్ పల్స్ ను కొందరు ప్లేయర్లు తొందరగా గ్రహిస్తే.. మరికొందరు ఆలస్యంగా అర్థం చేసుకుంటారు. మీరు గొప్ప ఆటగాళ్లను చూడండి వారు తొందరగా గేమ్ పల్స్ ను పట్టేస్తారు. విరాట్ కోహ్లీ చాలా త్వరగా గేమ్ పల్స్‌ను అర్థం చేసుకున్నాడు. మహేంద్ర సింగ్ ధోనీ వన్డేల్లో బ్యాటింగ్ పల్స్‌ను తొందరంగా తెలుసుకున్నాడు. శుభ్‌మన్ గిల్ కూడా తెలివైన వాడు. ఆట ఏ దిశగా సాగుతుందో వంద శాతం అర్థం చేసుకుంటున్నాడు. పరిస్థితులకు తగ్గట్టుగా ఎలా ఆడాలో అతనికి బాగా తెలుసు' అని ఆకాశ్ చోప్రా వివరించాడు.

# పంజాబ్ కింగ్స్ హెడ్ కోచ్‌గా రికీ పాంటింగ్..!



ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఐపీఎల్ లో పంజాబ్ కింగ్స్‌కు హెడ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. కాగా.. ఐపీఎల్ 2024 తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని విడిచిపెట్టింది. ఈ క్రమంలో.. పాంటింగ్‌కు పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. పాంటింగ్ చాలా కాలం పాటు ఢిల్లీ జట్టుకు హెడ్ కోచ్‌గా కొనసాగాడు. కానీ.. ఢిల్లీ క్యాపిటల్స్ అనుకున్న స్థాయిలో రాణించలేదు. ఈ క్రమంలో.. జట్టు అతన్ని వదిలేసింది. మరోవైపు.. రికీ పాంటింగ్‌తో పంజాబ్ కింగ్స్ భారీ ఒప్పందం చేసుకుంది. పంజాబ్ కింగ్స్ రికీ పాంటింగ్‌తో భాగస్వామి కాబోతున్నట్లు సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో.. పాంటింగ్ ప్రధాన కోచ్‌గా నియమితులైనట్లు అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది. ఐపీఎల్ 2025కి ముందు పంజాబ్ కింగ్స్ కి ప్రధాన కోచ్‌గా రికీ పాంటింగ్ నియమితులైనట్లు %జుణాచీఎతీఅఎఅటశీ% ధృవీకరించింది. ఏడేళ్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో ఉన్న పాంటింగ్.. రెండు నెలల క్రితమే బయటికొచ్చారు. పాంటింగ్ పంజాబ్ కింగ్స్ జట్టుతో కొన్ని సంవత్సరాల పాటు పని చేసేలా ఒప్పందంపై సంతకం చేశాడు. కాగా.. జట్టు మిగిలిన కోచింగ్ స్టాఫ్‌పై పాంటింగ్ తుది నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. గతేడాది నుంచి కోచింగ్ యూనిట్‌లో ఎవరెవరు మిగిలారు అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. కాగా.. ఐపీఎల్ 2024లో పంజాబ్ కింగ్స్ జట్టుకు ట్రెవర్ బేలిస్ హెడ్ కోచ్‌గా ఉన్నారు. సంజయ్ బంగర్ క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్‌గా, చార్లెస్ లాంగెవెల్ట్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా.. సునీల్ జోషి స్పిన్ బౌలింగ్ కోచ్‌గా ఉన్నారు. పంజాబ్ కింగ్స్ నాలుగు సీజన్లలో ముగ్గురు హెడ్ కోచ్‌లను మార్చింది. 2024 సీజన్‌లో జట్టు తొమ్మిదో స్థానంలో నిలిచింది. 2014 నుంచి ఐపీఎల్ ప్లేఆఫ్‌కు పంజాబ్ అర్హత సాధించలేదు. అయితే.. ఇప్పుడు ఈ ఛాలెంజ్‌ని అధిగమించే బాధ్యత రికీ పాంటింగ్‌దే. పాంటింగ్‌కు మొదటి అసైన్‌మెంట్ ఏమిటంటే.. అతను ఏ ఆటగాళ్లను రిటైన్ చేస్తాడు.. ఎవరిని విడుదల చేస్తాడు. మెగా వేలంలో టార్గెట్ ఏ ఆటగాళ్లపై ఉంటుందనేది.

## నిప్పులు చెరిగిన ఫారూఖీ

### వరల్డ్ కప్ రన్నరప్ విలవిల

టీ20 వరల్డ్ కప్‌లో మాజీ చాంపియన్లకు షాకిచ్చిన అఫ్గనిస్థాన్ మరో సంచలనం నమోదు చేసింది. అదే జోరును కొనసాగిస్తూ వన్డేల్లో తొలిసారి దక్షిణాఫ్రికాను ఆలౌట్ చేసింది. షార్జా వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో పేసర్ ఫజల్ హక్ ఫారూఖీ(4/35), స్పిన్నర్ అల్లాహ్ ఘజన్‌ఫర్(3/20), విజృంభణతో వరల్డ్ కప్ రన్నరప్ అయిన సఫారీ జట్టు 106 పరుగులకే కుప్పకూలింది. టాప్ ఆటగాళ్లంతా బ్యాట్లు ఎత్తేసిన చోట వియాన్ మల్డర్(52) అర్ధ శతకంతో ఒంటరి పోరాటం చేసి జట్టు పరువు కాపాడాడు. లేదంటే ప్రొటిస్ జట్టు వంద లోపే ఆలౌటయ్యేది. తాత్కాలికంగా వన్డే కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న ఎడెన్ మర్క్‌రమ్‌కు పెద్ద షాక్. షార్జా క్రికెట్ స్టేడియంలో అఫ్గనిస్థాన్ బౌలర్లు రెచ్చిపోయారు. పవర్ ప్లేలోనే ఫారూఖీ తాను ఎంత ప్రమాదకరమో మరోసారి చాటాడు. డేంజరస్ రీజా హెండ్రిక్స్(9)తో పాటు టోనీ డి జోర్జి(11), ఎడెన్ మర్క్‌రమ్(2)లను చకాచకా పెవిలియన్ పంపాడు. యువ స్పిన్నర్ అల్లాహ్ ఘజన్‌ఫర్(3/20) సైతం వికెట్ల వేట కొనసాగించడంతో సఫారీ జట్టు పేకమేడను తలపించింది.

# ప్రపంచ నంబర్-1 ఆల్‌రౌండర్‌గా లియామ్ లివింగ్‌స్టోన్



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) బుధవారం టీ20 ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ తన అద్భుతమైన ప్రదర్శనతో ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లి నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో లియామ్ బ్యాట్, బాల్‌తో అదరగొట్టాడు. లివింగ్‌స్టోన్ రెండు మ్యాచ్‌ల్లో 124 పరుగులు చేసి ఐదు వికెట్లు తీశాడు. ఒక మ్యాచ్‌లో లియామ్ లివింగ్‌స్టోన్ 47 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్సర్లతో 87 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్ రెండో టీ20లో 194 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. రెండు మ్యాచ్‌లలో అతను అత్యుత్తమ ప్రదర్శన చూపించడంతో.. లియామ్ ఏడు స్థానాలు ఎగబాకి ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ దూసుకొచ్చాడు. అంతకుముందు.. మొదటి స్థానంలో మార్కస్ స్టెయినిస్ ఉండగా.. అతను రెండు స్థానాలు కోల్పోయాడు. భారత ఆల్‌రౌండర్లలో టాప్-10లో హార్దిక్ పాండ్యా ఏకైక ఆటగాడిగా ఉన్నాడు. హార్దిక్ 199 పాయింట్లతో ఏడో స్థానంలో, అక్షర్ పేటల్ 149 పాయింట్లతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు. మరోవైపు.. బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ జోస్ ఇంగ్లీష్ టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. 13 స్థానాలు ఎగబాకి 10వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. అలాగే.. ట్రావిస్ హెడ్ స్థానం అలానే ఉండగా.. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

# మహిళా టీ20 వరల్డ్ కప్
# ప్రైజ్ మనీ రూ.66 కోట్లు




మహిళల టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ విషయంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరల్డ్ కప్ లో మెన్స్ క్రికెటర్లతో సమానంగా మహిళా క్రికెటర్లకు ప్రైజ్‌మనీ అందిస్తామని ప్రకటించింది. వచ్చే నెల జరగనున్న మహిళల టీ20 ప్రపంచకప్ నుంచే ఈ కొత్త విధానం అమలులోకి వస్తుందని పేర్కొంది. ఈ నిర్ణయంతో టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచిన టీమ్ రూ.19 కోట్ల ప్రైజ్‌మనీ దక్కించుకోనుంది. గత టీ20 ప్రపంచకప్ ప్రైజ్‌మనీతో పోలిస్తే ఇది 134 శాతం అధికం. రన్నరప్‌గా నిలిచిన టీమ్ కు రూ.9 కోట్ల క్యాష్? ప్రైజ్ అందుకుంటుంది. సెమీ ఫైనల్‌లో ఓడిన రెండు టీమ్స్ కు గతంలో 2,10,000 అమెరికన్ డాలర్లు ఇవ్వగా.. ఇప్పుడు దానిని 6,75,000 అమెరికన్ డాలర్లకు పెంచారు. మొత్తం ప్రైజ్‌మనీ 7,958,080 అమెరికన్ డాలర్లు (రూ.66 కోట్లు). గతంతో పోలిస్తే ఇది 225 శాతం అధికం. మహిళల టీ20 వరల్డ్ కప్ అక్టోబర్ 3 నుంచి 20 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. అయితే, వరల్డ్ కప్ బంగ్లాదేశ్? లో జరగాల్సి ఉండగా.. అక్కడ కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఐసీసీ యూఏఈకి వేదికను మార్చింది. మొత్తం 10 టీమ్స్ ను రెండు గ్రూప్ లుగా డివైడ్ చేశారు. గ్రూప్ లోని ప్రతి టీమ్ ఇతర టీమ్ తో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ప్రతి గ్రూప్ నుంచి టాప్2లో నిలిచిన టీమ్స్ సెమీఫైనల్ కు చేరుతాయి. గ్రూప్ - ఏలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక.. గ్రూప్ బిలో సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్‌ఉ న్నాయి. భారత్ అక్టోబర్ 4న న్యూజిలాండ్, 9న శ్రీలంక, 13న ఆస్ట్రేలియాతో ఆడుతుంది. భారత్ - పాక్ మ్యాచ్ అక్టోబర్ 6న దుబాయ్‌లో జరగనుంది.



# టెస్టుల్లో అరుదైన ఫీట్‌కు చేరువలో జడేజా

టెస్టుల్లో ప్రపంచ నంబర్‌వన్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్న రవీంద్ర జడేజా (..టెస్ట్ ఫార్మాట్‌లో రెండు రికార్డులపై కన్నేశాడు. ఈ స్పిన్నర్ మరో ఆరు వికెట్లు పడగొడితే టెస్టుల్లో 300 వికెట్ల ఫీట్ ను అందుకుంటాడు. దీంతో భారత్ తరఫున ఈ ఘనత సాధించిన ఏడో బౌలర్‌గా రికార్డుల్లో కెక్కుతాడు. ప్రస్తుతం ఈ క్లబ్‌లో అనిల్ కుంబ్లే (619), అశ్విన్ (516), కపిల్ దేవ్ (434), హర్భజన్ సింగ్ (417), ఇషాంత్ శర్మ (311), జహీర్ ఖాన్ (311) ఉన్నారు. ఆరు వికెట్లు సాధిస్తే జడేజా మరో రికార్డునూ అందుకోనున్నాడు. టెస్టుల్లో 3 వేల కంటే ఎక్కువ రన్స్ చేయడంతో పాటు 300 వికెట్లు సాధించిన మూడో భారత క్రికెటర్‌గా నిలవనున్నాడు. కపిల్ దేవ్ (5,248 రన్స్), అశ్విన్ (3,309 రన్స్) ఇప్పటికే ఈ జాబితాలో ఉన్నారు. బంగ్లాదేశ్‌తో జరగనున్న రెండు టెస్టుల సిరీస్‌కు ఎంపికైన రవీంద్ర జడేజా ఇప్పటివరకు 72 టెస్టులు ఆడి బ్యాటర్‌గా 3,036 రన్స్, బౌలర్‌గా 294 వికెట్లు సాధించాడు. సెప్టెంబరు 19 నుంచి బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టులో జడేజాకు తుది జట్టులో చోటు దక్కడం దాదాపు ఖాయమైంది.



## సొంతగడ్డపై మెండిస్ తొలి శతకం

సుదీర్ఘ ఫార్మాట్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న కమిందు మెండిస్(114) మరో సెంచరీ బాదేశాడు. స్వదేశంలో న్యూజిలాండ్ బౌలర్లను చీల్చి చెండాడుతూ టెస్టుల్లో శతకంతో మెరిశాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో రెండు స్థానాలు ముందు వచ్చినా తన విధ్వంసంలో తేడా లేదంటూ మెండిస్ వీరకొట్టుడు కొట్టాడు. తద్వారా సొంతగడ్డపై మూడంకెల స్కోర్ కలను నిజం చేసుకున్నాడు.

# మందమర్రిలో గని ప్రమాదం..!



## కార్మికుడి మృతి

కార్మికుడి మృతిని గని ప్రమాదంగా గుర్తించాలని కార్మికులు భారీగా ధర్నా చేశారు. కార్మికులతో కలిసి కార్మిక సంఘాల నాయకులు ఆందోళనలో పాల్గొన్నారు. మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిలో మంగళవారం రెండవ షిఫ్ట్‌లో విధులు ముగించుకుని మ్యాన్ రైడింగ్ పై వస్తున్న మోకానపల్లి లక్ష్మణ్ (45) అనే కోల్ కట్టర్ కార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. వెనకాలే వస్తున్నటువంటి తోటి కార్మికులు ఆయన కింద పడ్డ విషయాన్ని గమనించి స్ట్రక్చర్ కోసం వెతికారు. అందుబాటులో స్ట్రక్చర్ లేకపోవడంతో భుజాలపైన ఎత్తుకొని పైకి తీసుకువచ్చారు. అప్పటికే ఆయన చనిపోయి ఉన్నాడని తోటి కార్మికులు తెలిపారు. 11 గంటలకు స్థానిక సింగరేణి వైద్యశాలకు ఫోన్ చేశారు. డ్రైవర్ అంబులెన్స్ తీసుకొని గని పైకి వచ్చి హాస్పిటల్‌కు తరలించారు.



అందుబాటులో డాక్టర్ లేకపోవడంతో విధుల్లో ఉన్న నర్సు ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లమని చెప్పారు. అక్కడ తీసుకువెళ్లగా అప్పటికే కార్మికుడు మరణించినట్లు చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీ లో భద్రపరిచారు. బుధవారం విషయం తెలుసుకున్న కార్మికులు లక్ష్మణ్ మృతిని గని ప్రమాదంగా గుర్తించాలని ధర్నా నిర్వహించారు. డప్పుచప్పుల్లతో ఆందోళన నిర్వహించడం జరిగింది. గని లోపలికి అధికారులు వెళ్ళకుండా బయిటాయించారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక సంఘాలు కార్మికులతో మమేకమై ధర్నాలో పాల్గొన్నారు. గని ప్రమాదంగా గుర్తించాలంటూ డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జిఎం దేవేందర్ గని వద్దకు వచ్చి పై అధికారులతో మాట్లాడతామని, కార్మికులు విధులకు హాజరు కావాలని కోరినప్పటికీ కార్మికులు శాంతించలేదు. ఒక దశలో కార్మిక సంఘాల నాయకులు అధికారులతో మాట్లాడు తుంటే కార్మికులు సంఘాల నాయకులను నిలదీశారు. గనిలో గాలి సరఫరా సక్రమంగా లేదని, ఊపిరాడక, పైకి వస్తున్న లక్ష్మణ్ కింద పడి మృతి చెందాడని, కార్మికులు పేర్కొన్నారు. గని ప్రమాదంగా గుర్తించే వరకు మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన కొనసాగిస్తామని, కార్మికులు హెచ్చరించారు. మూడు గంటలసేపు విధులు బహిష్కరించారు. దీనిని గని ప్రమాదంగా తాను గుర్తిస్తామని, పై అధికారులు చెప్పిన విధంగానే తాను నడుచుకోవాల్సి ఉంటుందని, దీనిని కార్మికులు అర్థం చేసుకోవాలని జిఎం కోరారు. లక్ష్మన్ను పైకి తీసుకువచ్చిన కార్మికులు అప్పటికి ఆయన చనిపోయి ఉన్నాడని ఒక లేఖ రాసి ఇవ్వాలని, చెప్పడంతో కార్మికులు సాక్షి సంతకాలు పెట్టి లేఖలు అందజేశారు. సమయం దాటి పోతుండడంతో లాకౌట్ ప్రకటిస్తే మృతుని కుటుంబానికి నష్టం జరుగుతుందని, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు చెప్పడంతో కార్మికులు ఆందోళన విరమించి విధులకు హాజరయ్యారు. పోలీసులు గని వద్దకు వచ్చి వివరాలు సేకరించారు. ఏరియా ఆసుపత్రి నుండి మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. లక్ష్మణ్ అంత్యక్రియలు లక్షటిపేట వద్దగల వెలగటూరు మండలం కిషన్ రావు పేటలో నిర్వహించారు. మృతునికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. మృతుని కోసం కుటుంబ సభ్యులు విలపిస్తున్న దృశ్యం అందర్నీ కంటతడి పెట్టించింది. ఆయన నివాసముంటున్నటువంటి భాగ్యనగర్ కాలనీ తో పాటు కేకే5 గని వద్ద విషాదం అలుముకుంది. (ప్రత్యేక ప్రతినిధి/జనంసాక్షి)



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## విఐపిలు, వీవీఐపీల ఓట్లు మిస్సింగ్ కాకుండా చూడాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 18(జనంసాక్షి)**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లాలోని రెవెన్యూ డివిజన్ అధికారులు పంచాయతీ అధికారులు, ఎంపీడీవోలు, రాజకీయ పార్టీల నాయకులతో కలెక్టరేట్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఓటర్ జాబితా ప్రచురణ పద్ధతి అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో మొత్తం 646 గ్రామపంచాయతీలో 5720 వార్డులు ఉన్నట్లు తెలిపారు మొత్తం ఓటర్లు 8,36, 370 మంది ఓటర్లు ఉన్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితా రూపకల్పన లో ఒక కుటుంబానికి సంబంధించిన అన్ని ఓట్లు ఒకే వార్డులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఆయా గ్రామపంచాయతీ పరిధిలోని విఐపిలు, వీవీఐపీల పేర్లు జాబితాలో మిస్ కాకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు ఇటీవల ప్రచురించిన ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈనెల 14 నుండి 21 వరకు సంబంధిత ఎంపీడీవోలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంపీడీవోల వద్ద పరిష్కారం కాకుంటే జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం లో అభ్యంతరాలు తెలపాలన్నారు ఇట్టి అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి ఈ నెల 26వ తేదీలోగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇటీవల ప్రచురించిన ఓటరు జాబితా ప్రచురణ అభ్యంతరాల స్వీకరణ పై అన్ని గ్రామాలలో దండోరా ద్వారా ప్రచారం చేయాలని తప్పులు లేని ఓటరు జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు అధికారులు కృషి చేయాలన్నారు. ఏదైనా వార్డులలో 650 మంది ఓటర్ల కంటే ఎక్కువ సంఖ్యలో ఓటర్లు ఉంటే రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 19న మండల స్థాయిలో జరిగే రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయా మండలాల కు చెందిన రాజకీయ పార్టీల నాయకులు అందరూ పాల్గొనేలా అభ్యంతరాలు స్వీకరించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా పారదర్శకంగా రూపొందించాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** ఓటర్ జాబితా ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా తయారు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను ఎలాంటి తప్పులు లేకుండా తయారు చేస్తున్నట్లు తెలిపారు. భార్యాభర్తలు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. 13.9. 24న డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టరోల్ రోల్స్ గ్రామ పంచాయతీ నిర్వహించినట్లు 19న అన్ని రాజకీయ పార్టీలతో మండల్ లెవెల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 26న డిస్పొజల్ అఫ్ ఆబ్జెక్షన్స్ 28న ఫైనల్ పబ్లికేషన్ అఫ్ ఫోటో ఎలక్టరల్ రోల్స్ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీలు ఎంపీడీవో తాసిల్దార్ కార్యాలయాలలో ఓటర్ జాబితాను అందజేశామని వాటి పరిశీలన అనంతరం చివరిగా జాబితా సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట పరిధిలోని జాజాపూర్ లో 12 వార్డులు ఉండగా ఒక కుటుంబం ఒకే దగ్గర ఆ జాబితాలో లేదని రాజకీయ పార్టీ ప్రతినిధులు అన్నారు. కొత్తగా తయారయ్యే జాబితా తమకు ఇవ్వాలని ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో ఆర్‌డిఓ మధు మోహన్, డిఆర్‌డిఎ మొఘలాప్ప, డిపిఓ. కృష్ణ, డియల్‌పిఓ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ ఎండి సలీం, ఎంఐఎం ఎండి తాహీర్, బిజెపి టౌన్ ప్రెసిడెంట్ బి. వెంకటయ్య,సిపిఐ బాలరాము, టిఆర్ఎస్ అలీ షైక్,సిపిఎంఎల్ కే నారాయణ, సిపిఎం గోపాల్, టిడిపి రాఘవరావు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారి అండతో వసూళ్ల పర్వం

- **కాంగ్రెస్ ప్రజా పాలనలో తీరని పేదల భూ సమస్యలు**
- **బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణ పేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అవినీతి అధికారిపై తక్షణమే విచారణ జరపాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణి సమస్యలు పరిష్కారం కావాలంటే కలెక్టర్ కార్యాలయంలో ఒక రెవెన్యూ ఉన్నతాధికారికి ముడుపులు ముడుతున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులే అక్రమాలకు, అవినీతికి పాల్పడితే పేద ప్రజలకు ఏట్లా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. అధికారి తీరు మారకుంటే తగిన ఆధారాలు బయట పెడతానని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో కూడా ప్రజల భూ సమస్యల పరిష్కారం కావడంలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ధరణి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే జిల్లా కలెక్టర్ పై విషయంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పేట అసెంబ్లీ అధ్యక్షులు హన్మంతు,సోషల్ మీడియా ఇంచార్జి అశోక్, బీఎస్పీ నాయకులు తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

అక్టోబర్ 1న వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చేనెల అక్టోబర్ 1, 2024 వయో వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో వయవృద్ధులకు ప్రత్యేకంగా చికిత్సలు అందించాలని, ప్రతి గురువారం ప్రత్యేకంగా వృద్ధులకు చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్యాధికారికి ఆదేశించారు. అలాగే మతిమరుపు సమస్యలు ఉన్న వృద్ధులకు ఒక గుర్తింపు కార్డును వారికి కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో మండల స్థాయి సీనియర్ సిటిజెన్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిఆర్‌డిఓపిడి నరసింహులు, ఆర్డీవో నవీన్, జిల్లా వైద్యాధికారి పద్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లాస్థాయి సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు నాగేంద్ర స్వామి, జగపతిరావు, పవన్ కుమార్, నరసింహులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈలకు ఊతమిచ్చేలా సర్కార్ పాలసీ

- **మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ను ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విధానం ఆ పరిశ్రమల ఆర్థిక పరిపుష్టికి ఊతమిచ్చేలా ఉందని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. పారిశ్రామికరంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశంలో, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరిశ్రమల శాఖ ద్వారా నూతన పాలసీని రూపొందించడం, దాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం ముదావహమని ఆయన పేర్కొన్నారు. ఈ నూతన పాలసీ ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు బలోపేతమవు తుందని, తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇంతకాలం సమస్యలను ఎదుర్కొంటున్న ఎంఎస్ఎంఈలు ఈ పాలసీతో ఆర్థికంగా నిలదొక్కుకోగలుగు తాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు పారిశ్రామికవాడల్లో ఎంఎస్ఎంఈ లకు స్థలాలను కేటాయిస్తే, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆయా స్థలాలను గవర్నమెంట్ నుంచి కొనాల్సి వచ్చేదని, ఫలితంగా పెట్టుబడి మొత్తంలో ఎక్కువ డబ్బు స్థలం కొనుగోలుకు ఖర్చు చేయాల్సి వచ్చేదని, దీంతో పరిశ్రమ ఏర్పాటుకు మరింత అప్పులు చేయాల్సి రావడం వారికి భారంగా మారేదని, అయితే ఇప్పుడు నూతన పాలసీతో చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలనుకున్న వారు స్థలాన్ని కొనాల్సిన అవసరం ఉండదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఏకంగా 33 ఏళ్ల వరకు లీజుకు తీసుకునే వెసులుబాటును ఈ పాలసీ కల్పిస్తుందని, దీంతో పారిశ్రామికవేత్తలపై ఆర్థిక భారం తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు స్థాపించ బోయే పరిశ్రమల కోసం పక్కా భవనాలు కూడా లీజు పద్ధతి లో ఇస్తారని, ఈ భవనాలను కూడా పరిశ్రమలకు అనువు గా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తారని ఆయన వివరించారు. నిర్ణీత గడువులోగా పరిశ్రమను స్థాపించకుంటే లీజుకిచ్చిన భూమిని, భవనాలను వెనక్కి తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ నూతన విధానంతో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు.

# నూతన విద్యావిధానం చాలా చారిత్రాత్మకం

- **సందేశం ఇచ్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి**




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** విద్యారంగంలో అనేక మార్పులు వస్తున్నాయని ప్రత్యేకంగా నూతన విద్యావిదానంలో చాలా చక్కటి మార్గదర్శకాలను రూపొందించడమే కాకుండా అందరికి విద్య అందేటట్లుగా ప్రణాళికను రూపొందించాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక ఒక ప్రైవేట్ వేడుకా మందిరంలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్, డిగ్రి, పి.జి కళాశాలల అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ సౌజన్యంతో నిర్వహించినటువంటి నూతన విద్యా విదానం సెమినార్కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేడు సమాజంలో అన్ని రంగాలలో చాలా మార్పులు వస్తున్నాయని ప్రత్యేకంగా విద్యా రంగంలో చారిత్రాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవడమే కాకుండా వాటిని అమలుపర్చి అత్యుత్తమంగా ఉద్యోగంలో కొనసాగి ఆదర్శంగా నిలువాలని సూచించారు. ప్రతి ఒక్కరు మార్గదర్శకాలను పాటించి విద్యార్థులకు చాలా చక్కగా భోదించి బావిపౌరులుగా తీర్చిదిద్దవల్సిన అవసరం ఎంతగానో ఉందని గుర్తు చేశారు. నిపుణుల ద్వారా రూపొందించబడిన నూతన విద్యావిదానం భారత దేశ విద్యా వ్యవస్తకు ఒక గొప్ప వరం అని చెప్పవచ్చున్నారు. రాబోయేటువంటి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేస్తున్న తనకు పట్టభద్రులందరు ఐక్యంగా ఉండి మద్దతు ఇవ్వాలని కోరారు. అద్యాపకులకు ఎదురవుతున్న పలు సమస్యలకు పరిష్కారం చేస్తానని హామి ఇస్తూ... ముఖ్యంగా ఆరోగ్య భీమా, ప్రభుత్వ నియామకాల్లో ప్రాధాన్యం కల్పించడం, అన్ని రకాలుగా అధ్యాపకులు వృత్తి అభివృద్ధికై తోడుంటానని, మీ సమస్యల పరిష్కారం కొరకు ఎల్లప్పుడు గళం విప్పుతానని తెలిపారు. అద్యాపకుల వృత్తికి వన్నె తెస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని పలు కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, ఘనంగా సత్కరించి రాబోయె యం.యల్.సి ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టి.పి.జెన్.ఎ జిల్లా ప్రతినిధులు ప్రభాకర్ గౌడ్, వెంట్, అధ్యాపకుల సంఘం ప్రతినిధులు మాసం రత్నాకర్ రెడ్డి, రాజేశ్వర్, టి.పి.డి.యం.ఎ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, పలువురు కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ఆరోగ్యమిత్రాల సమ్మె

- **హైదరాబాదులో ట్రస్ట్ బిల్డింగ్ ముట్టడి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** వేతనాల పెంపుదల కోసం ఆరోగ్యమిత్రాలు సమ్మె ప్రారంభించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 17 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్య మిత్రాలు తమ వేతనాలు పెరగాలని ఆరు మాసాలుగా పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆగస్ట్ 6న సమ్మె నోటీసు ఇచ్చారు. 45 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అనివార్య మైన పరిస్థితుల్లో ట్రస్ట్ బిల్డింగును వందలాది మంది ఆరోగ్యమిత్రాలు ముట్టడించారు. విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మధ్యాహ్నం సెక్రటేరియట్ కు యూనియన్ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించారు. మళ్ళీ సాయంత్రం 6 గంటలకు మినిస్టర్ క్వార్టర్స్‌లో చర్చిద్దామని చెప్పడంతో యిక్కడ వెయిటింగ్ చేశారు. మరోపక్క వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆరోగ్యమిత్రాలు ట్రస్ట్ బిల్డింగ్‌ను ముట్టడిస్తూ అక్కడే బైటయించారు. వందల మంది మహిళలు అక్కడే బైటాయించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్.కుమార్, వివిధ జిల్లాల నాయకులు నాగరాజు విష్ణు, కిషోర్, రాజు, వజ్ర, దేవేందర్, ప్రణిత శ్రీదేవి, జయరాం,సంపత్,సుమన్, చిరు మయ్య తదితరులు నాయకత్వం వహించారు.

# అక్కినేని నాగార్జునను 400 కోట్లు డిమాండ్

- **ఇవ్వనందుకే ఎన్ కన్వెన్షన్ కూల్చివేత**
- **ఆనంద కన్వెన్షన్ ఎందుకు కూల్చలేదు?**
- **వివేక్ ఫామ్‌హౌజ్‌ను కూల్చే దమ్ముందా?**
- **బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణ**




**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** సినీ నటుడు అక్కినేని నాగార్జున రూ.400 కోట్లు అడిగితే ఇవ్వనందుకే ఎన్ కన్వెన్షన్ కూలగొట్టారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉందని నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టారు. అయితే హిమాయత్ సాగర్‌లో ఆనంద కన్వెన్షన్ ఉంది. ఎన్ కన్వెన్షన్ కూలగొట్టిన ఈ మొగోడు, సిఫాయి, హైదరాబాద్‌లోని చెరువులను రక్షించే రక్షడు రేవంత్ రెడ్డి ఆనంద కన్వెన్షన్‌ను ఎందుకు కూలగొట్టడం లేదని ప్రశ్నించారు. ఇండస్ట్రీలో నడుస్తున్న టాక్ ఏంటంటే నాగార్జున రూ.400 కోట్లు ఇవ్వనందుకే కూల్చివేస్తున్నారనే చర్చ జరుగుతుందన్నారు. ఆనంద కన్వెన్షన్ వాళ్లు ముడుపులు ముట్ట చెప్పినందుకే కూల్చలేదని ఆరోపించారు. మాదాపూర్‌లోని సున్నం చెరువు దగ్గర దళిత బిడ్డలు ఇండ్లు కూలగొట్టావు. మహబూబ్‌నగర్‌లో కూలగొట్టావు. కానీ గండిపేట చెరువులో 18 ఎకరాల్లో కట్టిన మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ చెరువును ఆక్రమించి ఫాంహౌజ్, గోల్ఫ్ కోర్స్ నిర్మిస్తే ఎందుకు కూలగొట్టవని సూటిగా ప్రశ్నించారు. వారి కాంపౌండ్ వాల్ ముట్టుకునే దమ్ముందా అని నిలదీశారు. పేదల ఇండ్లు కూల్చేందుకు రంగనాథ్‌కు, సీఎం బుల్డోజర్లు దొరుకుతవి. కానీ, వివేక్ ఇంటిని ముట్టుకోవడానికి దొరుకవా అని ప్రశ్నించారు. పేదలకు ఒక నీతి, మీడియా అధిపతులకు, పారిశ్రామిక వేత్తలకు ఇంకో నీతా అని నిలదీశారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై ఆలోచన చెయ్యాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల నుంచి దృష్టి మరల్చేందుకే హైడ్రా కూల్చివేతలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణలో దరిద్రపు పాలన నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఈ సందర్భంగా వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలు చర్చకు రావొద్దనే రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. సునీల్ కనుగోలు స్క్రిప్ట్ ప్రకారమే తిట్ల పురాణం... హైడ్రా డ్రామాలు అంటూ విరుచుకుపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో అవినీతి కుటుంబ పాలన, దందాలు నడుస్తున్నాయన్నారు. పార్టీ ఫిరాయింపులపై రాహుల్ గాంధీది ఒక విధానం... రేవంత్ రెడ్డికి ఇంకో విధానమా అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో భయపెట్టి వసూళ్ల దందా చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్ అంటూ దుయ్యబట్టారు. ఫ్యూచర్ సిటీ పేరిట రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన నడుస్తలేదని... ప్రతిపక్ష ఎమ్మెల్యేల మీద కేసులు పెడుతున్నారన్నారు. కేసీఆర్, కేటీఆర్‌తో పాటు తమ నాయకుల వ్యక్తిత్వాల మీద సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌లు పెడుతున్నారన్నారు. రేవంత్ టీమ్లో ఉండి ఫేక్ న్యూస్‌లు పెడుతున్న వారిని కేసీఆర్, కేటీఆర్ వదిలిపెట్టినా తాను వదిలి పెట్టనని బాల్కసుమన్ హెచ్చరించారు.

# ఏ పార్టీ కార్యాలయాలకూ అనుమతుల్లేవు

- **బిఆర్ఎస్ పార్టీ కూల్చివేతపై సుప్రీంకు వెళతాం: కంచర్ల**

**నల్లగొండ, సెప్టెంబర్ 18 (జనంసాక్షి) :** నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌ను కూల్చేయాలన్న హైకోర్టు ఆదేశం పై మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి స్పందించారు. హైకోర్టు ఆదేశాలను గౌరవిస్తామని చెప్పారు. అలాగే ఇచ్చిన ఆదేశంపై అప్పీల్‌కు వెళు_న్నాం. అవసరమైతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. కూల్చేస్తుంటే చూస్తూ ఊరుకోం. రాష్ట్రంలో ఏ పార్టీ కార్యాలయానికి అనుమతి లేదన్నారు. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయకక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూల్చడమే పనిగా పెట్టుకుంది. కూల్చడం కాదు నిలబెట్టడం నేర్చుకుంటే మంచిదని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల నుంచి దృష్టి మరల్చేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎన్నిక కుట్రలు చేసిన ప్రజాస్వామ్యయుతంగా పోరాడుతామన్నారు.

# కారడవిలో 'పోదెం' పర్యటన

- **ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ధ్వంసమైన అటవీ వృక్షాల పరిశీలన**
- **అటవీ అభివృద్ధికి ప్రణాళికలు**
- **అటవీ చైర్మన్ కు అధికారులు అపూర్వ స్వాగతం**



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 18(జనంసాక్షి) :** అది కీకరారణ్యం.దట్టమైన దండకారణ్యం అయితేనేం కాలినడకన వెళ్లాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా అరణ్యంలో అడుగు పెట్టారు. ఇటీవల ప్రకృతి వ్యాపారీత్యాలకు ధ్వంసమైన అటవీ వృక్షాల పరిశీలనకు పూనుకున్నారు. కాకుల దూరని కారడవిలో కిలోమీటర్ల కొద్దీ కాలినడకన పయనించారు. ఇంతకీ ఎవరంటే, వారే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఈ ఘటన బుధవారం ఉదయం ములుగు జిల్లాలో చోటు చేసుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యంతో ములుగు జిల్లాలో భారీగా అటవీ సంపద దెబ్బతింది. దాదాపు 500 ఎకరాల్లో అటవీ వృక్షాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయం తన దృష్టికి రావడంతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య బుధవారం ములుగు జిల్లా అటవీ ప్రాంత పరిశీలన పర్యటన పెట్టుకున్నారు. ఇందులో భాగంగా ఉదయమే ములుగు హెడ్ క్వార్టర్ కు ఆయన చేరుకున్నారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ శాఖ అధికారులు ములుగు వద్ద చైర్మన్ 'పొదెం' కు ఘనస్వాగతం పలికారు. తరువాత తాడ్వాయి చేరుకున్న వారికి జిల్లా అదనపు కలెక్టర్, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జిల్లా అటవీ అధికారి, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు, పొదెం అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆహ్వానించారు. అనంతరం 'పొదెం' కాలి బాటన అటవీ మార్గాన వెళ్లారు. ముందుగా వారికి అటవీ అధికారులు ఏర్పాటు చేసిన ఈ ప్రకృతి ప్రకోపానికి సంబందించిన ఫోటో ఎగ్జిబిషన్ డిఎఫ్ఓ వివరించారు. కిలోమీటర్ల కొద్ది నడిచి ప్రకృతి వైపరీత్యంతో ధ్వంసమైన వృక్షాలను పరిశీలించారు. వృక్షాల పెంపకం తీరును పరిశీలించారు. దట్టమైన అరణ్యమైనప్పటికీ పొదెం ఉత్సాహంగా నడిచి, అందరినీ ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ అధికారులతో, స్థానిక ఫారెస్ట్ శాఖ అధికారులతో తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య సమావేశం అయ్యారు. అటవీ అభివృద్ధికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నష్టం పై అంచనా వేసి నివేదికలు పంపించాలని తెలిపారు. అటవీ సంరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, వృక్షాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా ప్రభాకర్, డీఎఫ్ఓ రాహుల్ జాదవ్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ములుగు, ఎఫ్డిసి డిఎం మాధవి, ఎఫ్ డి ఓ ఏటూరునాగారం తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా కుమారి ఆంటీ

- **సిఎం రేవంత్‌కు 50వేల సాయం అందజేత**



**హైదరాబాద్, సెప్టెంబర్18 (జనంసాక్షి) :** కుమారీ ఆంటీ.. ఈపేరు పరిచయమక్కర్లేదు. హైదరాబాద్‌లో రోడ్ సైడ్ ఫుడ్ స్టాల్ పెట్టుకుని బిజినెస్ చేసుకుంటూ సోషల్ మీడియా పుణ్యమా అని ఒక్కసారిగా ఫేమస్ అయిపోయారు. ఆమె కూడా వరదబాధితు సమస్యలు చూసి చలించారు. తనవంతుగా సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం, వరంగల్ సహా చాలా జిల్లాలు చిగురుటాకులా వణికిన విషయం తెలిసిందే. దీంతో భారీగా నష్టం వాటిల్లింది. వందల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. వారిని ఆదుకునేందుకు ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు ముందుకు వచ్చారు. అదే సమయంలో కుమారీ ఆంటీ కూడా తన వంతు సాయం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నివాసంలో ఆమె బుధవారం కలిశారు. ఆ సమయంలో ఆమె వెంట కుటుంబ సభ్యులు ఉన్నారు. అనంతరం వరద బాధితుల సహాయార్థం సీఎంఆర్ఎఫ్‌కు రూ.50 వేలను విరాళంగా అందించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమెను అభినందించారు. కుమారీ ఆంటీ సాయంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కార్మికుని మృతదేహంతో ఆందోళన

- **రూ.20 లక్షలు, ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్**
- **పాల్గొన్న ఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న అవుట్ సోర్స్ కార్మికుడు లింగంపల్లి నాగేష్ (50) గణేష్ నిమజ్జనోత్సవం కార్యక్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. కాగజ్ నగర్ మండలంలోని పెద్దవాగు లో గణేష్ నిమజ్జనోత్సవం సందర్భంగా క్రేన్ ప్రమాదంలో మంగళవారం రాత్రి తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో మున్సిపల్ కార్మికులు, బంధువులు అతన్ని మొదట మంచిర్యాల్ ప్రైవేట్ ఆసుపత్రికి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్సకు ముందే నాగేష్ మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో బుధవారం మధ్యాహ్నం నాగేష్ మృతదేహానికి పోస్టుమార్టం రిపోర్ట్ నిర్వహించారు. అనంతరం సాయంత్రం కాగజ్ నగర్ మున్సిపల్ కార్యానికి చేరుకున్న మృతదేహం వద్ద బంధువుల రోజునలు మిన్నంటాయి. నాగేష్ కుటుంబీకులకు రు. 20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్. ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్మికులతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనలో పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 18 (జనం సాక్షి) :** చారిత్రక శ్రీ భద్రకా ళి దేవాలయంలో అమ్మవారిని బుధవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దర్శించుకున్నారు అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు అమ్మవారి ఆశీర్వచనం అందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు ఎర్రబెల్లి స్వర్ణ, ఆలయ ఈవో శేషు భారతి తదితరులు పాల్గొన్నారు..అదేవిధంగా ఉదయం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు కూడా శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తదితరులు ఉన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370